18-03Pg1exHMNWJQEC.qxd:18-03Pg1exHMNWJQEC.qxd 1/1/02 7:18 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 45 పేజీలు: 16 వెల: 6.50

భారత్, అమెరికా సంబంధాలు
**మరింత పటిష్టం** 5లో
రూ. 400 కోట్ల పన్ను చెల్లించిన అయోధ్య ట్రస్టు

# స్వర్ణాంధ్రకు పది సూత్రాలు

- ప్రతి నియోజకవర్గానికి విజన్ డాక్యుమెంట్
- త్రిభాషా విధానంపై రాద్ధాంతం వద్దు
- పాలనా వ్యవస్థలో తెలుగు భాషకే ప్రాధాన్యం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్‌పై వివరించిన సిఎం చంద్రబాబు



సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పరిపాలనలో వ్యవస్థలో తెలుగు భాషను వినియోగించడానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలో చదివి రాణించిన వారే ఎక్కువ అని అన్నారు. భాష ద్వేషించడానికి కాదు ఉపాధి కోసం ఎన్నో భాషలు నేర్చుకోవాలన్నారు. మాతృభాష తెలుగు, హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళ్తున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది. త్రిభాషా విధానాన్ని ఎందుకు ద్వేషించాలన్నారు. స్వర్ణాంధ్రకు పది సూత్రాలు అనుసరిస్తామని మళ్లీ, మళ్లీ చెప్పడమే కాదు, కార్యచరణను చేపడతామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారానికి 10 సూత్రాలు, స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలుగా పేదరికం లేని సమాజం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యంమానవ వనరుల అభివృద్ధి,.. నీటి భద్రత, ఫార్మర్ అగ్రిటెక్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఇంధన వనరుల సమర్థ వినియోగం,. నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్‌గా గుర్తించాలన్నారు.
2047 విజన్ డాక్యుమెంట్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. విజన్ డాక్యుమెంట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని సీఎం వెల్లడించారు. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకువచ్చామని గుర్తు చేసారు. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందన్నారు.
2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోడీ అమలు చేస్తున్నారు. అందుకే ఎపి కూడా అభివృద్ధి దిశగా అడుగులేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. ఎమ్మెల్యేలను భాగస్వాములు చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించామన్నారు. 2047 నాటికి ఎపి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారటమే లక్ష్యమని స్పష్టం చేసారు. అలాగే 308 లక్షల కోట్ల రాష్ట్రస్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశామన్నారు. ప్రతీ ఏటా 15శాతం వృద్ధిరేటుతో 55లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. దీనిపై లేని పోని రాజకీయాలు చేయటం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గాల వారీగా విజన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చైర్మన్‌గా ఈ కమిటీ నియామకం అవుతుందన్నారు. ఒక ఎంబిఎ చదివిన నిపుణుడ్ని కూడా విజన్ అమలు కోసం నియమిస్తామని సిఎం తెలిపారు. >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్

## న్యూజిలాండ్, భారత్ మధ్య రక్షణ సహకారం

ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ 2లో

## ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు



సోమవారం మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు

- చేనేత కార్మికుల ఇళ్లకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- సిఆర్‌డిఎ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం
- వైఎస్సార్ కడప జిల్లా పేరు పునరుద్ధరణ
- పలు అంశాలను ఆమోదించిన కేబినెట్ సమావేశం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లులు అమలు చేసేందుకు మంత్రిమండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది, రాష్ట్రం యూనిట్‌గానే బిల్లు అమలు చేయాలన్న సిఎం చంద్రబాబు ప్రతిపాదనకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ సోమవారం మధ్యాహ్నం తరువాత నుంచి జరిగింది. మొత్తం 20 అంశాల అజెండాగా చర్చ చోటుచేసుకుంది. ఎస్ఐపిబిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి ఒకే చెప్పింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200ల యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సిఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలాచేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యథాతథంగా ఆమోదిద్దామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. గ్రూప్ 1 కేటగిరిలో రెల్లి ఉపకులాలకు ఒక శాతం, గ్రూప్ 2లో మాదిగ ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్ 3 మాల ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు జరపాలని నిర్ణయించారు.
రోస్టర్ పాయింట్లను 200గా ప్రభుత్వం నిర్ణయించింది. బేడ బుడగ జంగాలను రెల్లి ఉప కులాల్లో చేర్చాలని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 20వ తేదీన జాతీయ ఎస్సీ కమిషన్‌కు తీర్మానాన్ని పంపించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. 2026 సెన్సెస్ రాగానే జిల్లాల వారీగా అమలు జరిపే అంశాన్ని పరిశీలిద్దామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చించనున్నారు. అదే రోజు తీర్మానాన్ని నేషనల్ ఎస్సీ కమిషన్‌కు పంపాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు రాజధానిలో భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు ఆమోదించింది. నంబూరులో వివిఐటియు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యువబుల్ >>2

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు



ఏప్రిల్ 1దాకా కొనసాగింపు

**విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. సామాన్యశాస్త్రం పరీక్షలు మినహా మిగతావి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1 వరకు ఇవి కొనసాగనున్నాయి. సుమారు 6.50 లక్షల మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యారు. తొలిసారి ఆంగ్లమాధ్యమం, ఎన్సీఆర్‌టీ సిలబస్‌తో కలిపి విద్యార్థులు పరీక్షలు రాసారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంగ్లమాధ్యమంలో సుమారు 5,64,064 మంది విద్యార్థులు. తెలుగులో మాధ్యమంలో సుమారు51,000ల మంది పరీక్షలకు హాజరు అయ్యారు. ఎండ తీవ్రత ఎక్కుగా ఉండటంతో విద్యార్థ >>2

## విఆర్, సస్పెన్షన్ వేర్వేరు

విఆర్‌లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశం పరిశీలిస్తున్నాం: హోంమంత్రి అనిత



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరిపైనా కక్ష సాధింపుకు పాల్పడేది కాదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలత, సానుభూతితో వ్యవహరిస్తుందన్నారు. శాసనమండలిలో వైఎస్ఆర్సీ ఎంఎల్సీ ఏసురత్నం ప్రశ్నకు బదులిచ్చిన హోం మంత్రి టిడిపి సానుభూతిపరులని భావించి గతంలో పోలీసులను విఆర్‌లో ఉంచారన్నారు. మా కూటమి ప్రభుత్వ సంస్కృతి, విధానం అది కాదు 2014-19 సమయంలో వీఆర్‌లో ఉన్నా 50 శాతం జీతాలు వీఆర్‌సాకుతో గత వైఎస్సార్సీ ప్రభుత్వం పైసా ఇవ్వలేదు. జగన్ పాలనలో కొందరు పోలీసులను నాలుగేళ్లపాటు విఆర్‌లో ఉంచారు. ప్రస్తుతం 199 మంది పోలీసులు విఆర్‌లో ఉన్నారుమా ప్రభుత్వంలో ఆరోపణలు, వివాదాస్పద నిర్ణయాలప్పుడే విఆర్‌లో ఉన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. విఆం అంటే కూటమి ప్రభుత్వంలో వెయిటింగ్ పీరియడ్ మాత్రమే.
విచారణ పూర్తై అనుమతిరాగానే పెండింగ్ బిల్లులు, శాలరీలు ఒకేసారి చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఏళ్లకేళ్లు జీతాలివ్వకపోతే ఏం చేశారని ఎంఎల్సీ ఏసురత్నాన్ని ప్రశ్నించిన హోంమంత్రి ఇప్పుడు పోలీసులు గుర్తొచ్చారా? అప్పుడేం చేశారో చెప్పాలన్న హోంమంత్రి వైఎస్ఆర్సీ ఎంఎల్సీగా ఉండి కూడా నాడెందుకు మౌనంగా ఉన్నారు? విఆర్‌లో శాంక్షన్డ్ పోస్టులు 26 ఉన్నాయ్, వారికి జీతాలు ఆగవు. డిప్యుటేషన్ వేకెన్సి కింద ఎసిబి, విజిలెన్స్‌లో సేవలు వినియోగించుకుంటాం. పోలీసు అయ్యుండి సాటి పోలీసుల గురించి నాడెందుకు ప్రశ్నించలేకపోయారు? సరెండర్ లీవ్, జీతాలు ఇవ్వలేదు, ఒకటో తేదీన ఇవ్వలేదు, భద్రత కల్పించలేదు..అప్పుడేం చేశారు?మానవతా దృక్పథంతో పోలీసులసంక్షేమానికి కృషిచేస్తున్నాం. విఆర్‌లో ఉన్నవారికి పూర్తి జీతాలివ్వమన్న శాసన మండలి చైర్మన్ సూచనలను పరిశీ >>2

## సునీత, విల్మోర్ నేడు ఫ్లోరిడా తీరానికి చేరిక!

ఎట్టకేలకు రోదసి నుంచి భూమికి చేరుకొంటున్న వ్యోమగాములు

సక్రమంగా ప్రయాణిస్తున్న స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక



**వాషింగ్టన్, మార్చి 17:** అంతరిక్షంలో సుమారు 9 నెలలపాటు గడిపిన భారత సంతతికి చెందిన సునీతావిలియమ్స్ మరోవ్యోమగామి బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి చేరుకుంటున్నారు. మరికొన్ని గంటల్లోనే వారి తిరుగుపయనం ప్రారంభం అవుతుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమిమీద ల్యాండ్‌అవుతారు. వారి రాకపై నాసా తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీరిద్దరికోసం రోదసిలోకి వెళ్లిన స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూడ్రాగన్ ఆదివారం విజయవంతంగా భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంతో అనుసంధానం అయింది. క్రూ-10 మిషన్‌లో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరుగా అంతరిక్షకేంద్రంలోకి ప్రవేశించారు. దీనితో సునీత రాకకు మార్గం సులువయింది. ఈమేరకు రిటర్న్ షెడ్యూలును నాసా తాజాప్రకటనలో వెల్లడించింది. క్రూడ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్‌మూసివేత సోమవారం రాత్రి 10.45 గంటలకు మొదలయింది. అర్ధరాత్రి 12.45 గంటలకు అంతరిక్షకేంద్రం నుంచి క్రూడ్రాగన్‌వ్యోమనౌక అన్‌డాకింగ్ ప్రక్రియ >>2

## స్కాంలపై విచారణ జరుపుతాం

గత ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేస్తాం

అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం: మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ కాలంలో జరిగిన రెవెన్యూ వ్యవస్థలో జరిగిన కుంభకోణాలపై విచారణను జరిపిస్తామని శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంగా రిజిస్ట్రేషన్. స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వ కాలంలో కుంభకోణం జరగని రంగమంటూ లేదు. ల్యాండ్, శాండ్, లిక్కర్, ఎడ్యుకేషన్, గనులు ఒక్కటేమిటీ.. అన్ని రంగాల్లోనూ అవినీతే వైఎస్సార్సీ నేతలు చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో నిగ్గు తేలుస్తామని ప్రతి అన్నారు. సిఎంగా జగన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థను అస్థవ్యస్తం చేశారు.
పురాణాల్లో ఒక్క బకాసురుడే ఉండేవాడు కానీ జగన్ రెడ్డి పాలనలో ఒక్కో ఊరికి ఒకరిద్దరికి మించి బకాసురులు తయారయ్యారు. పాలకుడు అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు సంరక్షుడు కానీ జగన్ రెడ్డి పాలకుడిగా మారిన తర్వాత నిర్వచనమే మారిపోయింది. పాలకుడు అంటే ప్రజా ఆస్తులను ఇష్టానుసారం దోచుకునేవాడు అన్నట్లుగా మారింది. జగన్ రెడ్డి సర్కార్‌లో కీలక వ్యక్తిగా ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూ దోపిడీకి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 104 ఎకరాల భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నాడు. ఒక్క ప్రాంతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన భార్య స్వర్ణలత, కొడుకు ఎంపీ మిథున్ రెడ్డి, తమ్ముడు ద్వారకానాథ రెడ్డి, వారి బినామీల చెరలో దాదాపు 238 ఎకరాల భూములు ఉన్నట్లు ప్రభుత్వ తనిఖీల్లో వెలుగుచూసింది. తిరుపతి నడిబొడ్డున ఏకంగా రూ.100 కోట్లకు పైగా విలువైన మూడెకరాల బుగ్గ మఠం భూముల్ని ఆక్రమించి దాని చుట్టూ దర్జాగా ప్రహరీ గోడ కట్టేశాడు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లి గ్రామంలో 982 ఎకరాల ప్రభుత్వ భూములను వైఎస్సార్సీ ప్రభుత్వ కాలంలో పట్టాభూములుగా మార్చారు.
ఇందులో 600 ఎకరాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు రాయించుకున్నారు. తన కుంభకోణాలు బయటపడతాయని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను తగులబెట్టించిన పెద్దిరెడ్డి 55 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించిన సకలశాఖల సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రభుత్వ భూములతోపాటు దళిత భూములను ఆక్రమించుకున్న ధర్మవరంమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి 165 ఎకరాల >>2

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు తిరుమలేశుని దర్శనాలు

వారంలో నాలుగు రోజులు అనుమతి

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్త ప్రతినిధి:** విమర్శలు, వాదోపవాదాలు.. ప్రతిఘటనలతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. వారంలో నాలుగురోజులు వారినుండి వచ్చే లేఖలను స్వీకరించి ప్రాధాన్యతను బట్టి విఐపి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు జారీచేసేలా చూడనున్నారు. వారంలో నాలుగురోజులు తెలంగాణ లేఖలకు దేవుని దర్శనాల అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈనెల 24వతేదీ నుండి ఈ విధానం తిరుమలలో అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి టిటిడి అధికారులకు కీలక ఆదేశాలందాయి. రానున్న వేసవిసెలవుల సమయంలోనే తెలంగాణ ప్రజలు తీసుకువచ్చే >>2

## నేటినుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు

**విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నేటినుంచి నుంచి మూడు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఇందుకుగాను స్పీకరు అయ్యన్నపాత్రుడు ఆదేశాలను అనుసరించి క్రీడామంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు స్వయం పర్యవేక్షణలో పోటీల నిర్వహణకు వీలుగా అన్ని కోర్టులు సిద్ధం చేసారు. మంగళవారం సాయంత్రం నుంచి జరగనున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఎంఎల్ఎలు, ఎంఎల్సీలు, మంత్రులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఇప్పటికి అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి మొత్తం 173 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. కొందరు రెండు మూడు ఆటల్లోనూ పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచారు. క్రికెట్, క్యారమ్స్, కబడ్డీ, షటిల్ బ్యాట్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ టెన్నికాయిట్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం బ్యాట్మింటన్‌లో పాల్గొనే అవకాశముంది. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు షటిల్, వాలీబాల్ ఆడనున్నారు.
మంత్రి లోకేశ్ క్రికెట్, వాలీబాల్, షటిల్‌లో పాల్గొంటారు. మరోమంత్రి అచ్చెన్నాయుడు త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీల్లో పేర్లను నమోదు చేసుకున్నారు. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి షటిల్, టెన్నికాయిల్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పాల్గొననున్నారు.

### బ్యాడ్మింటన్‌లో పాల్గొననున్న సిఎం చంద్రబాబు!

అన్నింటిలోకి క్రికెట్ ముందువరుసలో ఉంది. ఇందులో 31 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పీవీజీఆర్ నాయుడు, యార్లగడ్డ వెంకట్రావు ఎంఎస్ రాజు తదితరులు ఉన్నారు. షటిల్ బ్యాట్మింటన్, వాలీబాల్‌కు 25 మంది చొప్పున పేర్లను నమోదు చేసుకున్నారు. షటిల్ బ్యాట్మింటన్‌లో ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు మంత్రులు నారా లోకేశ్ టిజి భరత్ వాసంశెట్టి సుభాష్ టిడిపి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ జనసేన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ సుందరపు విజయకుమార్ తదితరులు పాల్గొంటారు. వాలీబాల్ పోటీల్లో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మంత్రులు లోకేశ్ అచ్చెన్నాయుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అచ్చెన్నాయుడు పేర్లు నమోదు చేసుకున్నారు. మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌ఫుట్, క్యారమ్స్ షటిల్ బ్యాట్మింటన్ టెన్నిస్ టెన్నికాయిట్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్ క్రీడలను నిర్వహించనున్నారు. షాట్‌ఫుట్ షటిల్ బ్యాట్మింటన్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్‌లో >>2

## పట్టాదార్ పాస్‌బుక్స్ చట్టం.. 1971 సవరణ బిల్లులకు శాసనమండలిలోనూ ఆమోదం

**సచివాలయం,మార్చి 17,ప్రభాతవార్త :** పట్టాదారు పాస్‌బుక్‌చట్టం 1971సవరణ బిల్లుకు సోమవారం శాసనమండలి ఆమోదం తెలిపారు. శాసనమండలి చైర్మన్ కె.మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బిల్లులను ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇకభూ వివాదాలకు సంబం ధించి అప్పిలేట్ అధార్టి గా డిఆర్వో స్థానంలో ఆర్డీవో..గురువారమే శాసనసభలో సవరణ బిల్లుకు ఆమోదం.సోమవారం శాసనమండలిలో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గతంలోనూ అప్పిలేట్ అధార్టిగా ఆర్డీవోనే ఉండగా 2022లోచట్టసవరణ చేసి డిఆరో వ్‌ను నియమించారు.అయితే డిఆర్వోలకు పనిభారం అధికంగా ఉండడంతో ఆలస్యమవుతున్న అప్పీళ్ళ పరిష్కారం.ఇప్పటిరకు పెండింగ్‌లో 4వేలకు పైగా ధరఖాస్తులు,అప్పీళ్ళ పరిష్కారానికి డిఆర్వోలకు ఆరు నెలల సమయం, 3నెలల కాలంలోనే అప్పీళ్ళను పరిష్కరించనున్న ఆర్డీవోలు.బౌగోళికంగా కూడా ప్రజలకు దగ్గరగా ఉండనున్న ఆర్డీఓలు.డిఆరో ్వల కన్నా ఆర్డీవోల వద్దకు తక్కువ సంఖ్యలోరానున్న ధరఖాస్తులు.రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.

## స్మైల్‌గా ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ మాడ్యూల్ రూపకల్పన



చిన్న రాకెట్ల ప్రయోగంలో వాడే స్మైల్

**శ్రీహరికోట (తడ), మార్చి 17 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చిన్న రాకెట్ల తయారీని ఇటీవల వేగవంతం చేస్తోంది. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పేరుతో ఈ బుల్లి రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించి విజయం సాధించి ఉన్నారు. ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌లోని ఎగువ దశ విటిఎం కీలకమైనది. ఈ నాలుగవ దశను గతంలో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం తర్వాత పోయం ప్లాట్‌ఫారంలా ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా విటిఎంను ఉపయోగించుకుంటారు.

## తిరుపతి ఐఐటిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ డెమో డే

### కేంద్ర కార్యదర్శి అభయ్ కరెండేకర్ పరిశీలన



సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డియస్‌టి) ప్రారంభించిన డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, కరాండికర్

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌ను సోమవారం కేంద్ర కార్యదర్శి అభయ్ కరెండేకర్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ఏక్తా కపూర్,జాయింట్ కార్యదర్శి ధనలక్ష్మీ, చైర్మెన్ శ్రీకాంతశాస్త్రిలు పరిశీలించారు. సోమవారం ఈ బృందం తిరుపతి ఐఐటికి రాగా వారికి ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్. సత్యనారాయణ వారి బృందం స్వాగతం పలికారు.ఈ పరిశీలనల్లో వక్తలు మాట్లాడుతూ తిరుపతి ఐఐటి నిర్వహణ చక్కగా ఉందంటూ ప్రసంసించారు. టిత్ సిఇఓ మేజర్ జనరల్ ఎం.రాజేంద్రన్(ఆర్) జీఎన్ ఎస్ ఎస్ టెక్నాలజీలు,రిమోట్ సెన్సింగ్ మరియు ప్రెసిషన్ అగ్రకల్చరల్ వంటి రంగాలలో హబ్ ద్వారా నిదులు సమకూర్చబడిన ప్రాజెక్టులపై దృష్టి సారించి అనువాద పరిశోధన,సాంకేతిక అభివృద్ధిలోపురోగతిని విద్యార్థులు ప్రదర్శించటం అద్భుతం అన్నారు. టిత్ ఐఐటి తిరుపతి 29 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందన్నారు. వీటిలో ఆర్ఎఫ్ ప్రంట్-ఎండ్ జీఎన్ఎస్ఎస్, హైపర్‌స్పెక్ట్రల్ కెమెరాలు, పోర్టబుల్ అటామిక్ క్లాక్స్,కాంటం నావిగేషన్, మైక్రోవేవ్ స్పింట్రోనిక్స్ లైడర్ పోటోనిక్స్ అండర్ వాటర్ నావిగేషన్ వంటి అభివృద్ధి పనులున్నాయని వివరించారు. తిరుపతికన్ఫార్మల్ జీఎన్ఎస్ఎస్ యాంటేనాలు విజన్ పార్కు వంటి అంతర్గత ప్రాజెక్టుల ద్వారా ఆర్అండ్‌బి చొరవలను చేపడుతోందన్నారు. ఇవి ఏరోస్పేస్ నుంచి పర్యా వరణ పర్య వేక్షణ వరకు పరిశ్ర మలపై హబ్ ప్రభావాన్ని చాటుతాయని వివరించారు. విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య ఆవిష్కరణ సహకారాన్ని పెంపొందించటంలో తిరుపతి ఐఐటి నిబద్ధతను ఈ కార్యక్రమాలు నొక్కి చెప్పారు. ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాస్తవ్ అనేక కొత్త వెంచర్లను ప్రారంభించటాన్ని సమన్వయం చేసారన్నారు.వాటిలో ముఖ్యమైనవి జిడిఐ పెడరేటెడ్ నోడ్ టిత్,ఆఎన్ఆర్ఐ ద్వారా ఎసెంటర్ ఆఫ్ కాంపిటేషన్స్, సఫ్రాన్ ద్వారా టి, బెంగుళూరు లోని ఐఐఎస్‌సి మద్దతుతో టిత్‌లోని లైడర్ పోటోనిక్స్ లోబోరేటరి అని వివరించారు. నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022 కింత సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డియస్‌టి) ప్రారంభించిన అపరేషన్ ద్రోణగిరి,ఐదు రాష్ట్రాల్లో వ్యవసాయం, రవాణా మరియు మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం జీవనోపాధిని మార్చే మార్గదర్శక చొరవ అన్నారు. జిడిపిడిసి డియస్‌టి యొక్క జియో స్పేషియల్ ఇన్నోవేషన్ సెల్ నేతృత్వంలో తిరుపతి ఐఐటి టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ నోడల్ జిఐపిగా ఉన్న ప్రాజెక్టు జియోస్పేషియల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి 25 అగ్ర స్టార్టప్‌లను గుర్తించిందన్నారు.

జిడిపిడిసి చైర్మెన్ శ్రీకాంత్ శాస్త్రి మాట్లాడుతూ 800+ అప్లికేషన్ నుంచి ఎంపిక కాబడిన ఈ స్టార్టప్‌లు 24 వారాల యాక్సిలరేషన్ ప్రోగ్రాంలకు లోనవుతా యన్నారు. డెమొ డేలో ముగుస్తాయన్నారు.

అక్కడ అవి తమ పరిష్కారాలను ప్రదర్శిస్తా యన్నారు. ఆపరేషన్ ద్రోణగిరి జిస్పేషియల్ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థ సమాజానికి స్పష్టమైన ప్రయోజనాలుగా అనువదించబడతాయని వివరించారు. దేశవ్యాప్తంగా విస్తరించ గల సామర్థ్యంతో జిల్లా స్థాయి అమలు కోస బహుళ-భాగస్వామ్యం ప్రవేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో చట్రాన్ని అందిస్తుందని శాస్త్రి తెలిపారు.

## ఎమ్మెల్సీ ధ్రువీకరణ పత్రాన్ని స్వీకరించిన సోము వీర్రాజు



ఎమ్మెల్సీగా దృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న సోము వీర్రాజు

**విజయవాడ, మార్చి17,ప్రభాత వార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ గా గెలుపొందిన దృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి వనితారాణి వద్ద నుండి సోము వీర్రాజు సోమవారం స్వీకరించారు. ఇటీవల ఎంఎల్ఏ కోటా నుంచి జరిగిన ఎంఎల్‌సీల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సోము వీర్రాజు ఏకగ్రీవంగా గెలు పొందారు., ఆయన నేడు బిజెపి శాసన సభా పక్ష నేత పెన్మత్స విష్ణు కుమార్ రాజు, బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణంలో మండలి ఎన్నికలకు సంబంధించిన కార్యాలయానికి వెళ్ళారు, ఆయనకు ఎన్నికల అధికారి వనితారాణి ఎంఎల్‌సీ దృవీకరణ పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.గతంలోను సోము వీర్రాజు శాసనమండలి సభ్యునిగా పనిచేసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ఎంఎల్‌సీ అభ్యర్థిత్వానికి అవకాశం కల్పించిన బిజెపి అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహాకరమందిస్తానన్నారు.

## ఈశాన్యంలో రైలు మార్గం పనులు

### తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త** ఈశాన్య రైల్వే జోన్ గోరఖ్‌పూర్ జంక్షన్,గోరఖ్‌పూర్ కంటోన్మెంట్‌ల మధ్య జరుగుతున్న 3.5కి.మీల ట్రిప్లింగ్ రైలుమార్గం పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా నైరుతి,ఈశాన్య రాష్ట్రాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 15023 ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 22,29వ తేదీల్లోను, యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 15024ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 24,మే 1వ తేదీల్లో రద్దుచేశారు. అలాగే గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22533ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 28న యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 22534ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 30న, గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్12591 ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 26న,యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 12592ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 28న రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## ముంతాజ్‌హోటల్ నిర్మాణాలు ఆపేయండి

### - అనుమతులు రద్దుచేయాలి - అలిపిరిలో హిందూసంఘాల స్వామిజీలు,బిసివై పార్టీ నిరసన



**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం ధార్మినగరం తిరుపతిలో ఒబేరాయ్ గ్రూప్ ముంతాజ్‌హోటల్ నిర్మాణాలు ఆపేయాలని, ఆ హోటల్‌కు ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని హిందూ సంఘాల స్వామీజీలు, శ్రీనివాసానందసరస్వతిస్వామి, బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. హోటల్‌కు ఇచ్చిన భూ కేటాయింపులు రద్దుచేయాలని, ఇప్పటివరకు నిర్మించిన హోటల్ నిర్మాణాలను కూల్చివేయాలని నిరసన వ్యక్తం చేశారు. తిరుపతినగరానికి సమీపంలోని పేరూరు వద్ద 20 ఎకరాలను 60ఏళ్ళపాటు లీజుకు ఇస్తూ 2022లో ప్రభుత్వంజివో జారిచేసింది. ఆ మేరకు నిర్మాణాలు చేయరాదని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. దీన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం అలిపిరి వద్ద స్వామీజీలు,. బిసివై పార్టీ నేతలు పెద్దసంఖ్యలో దీక్ష ప్రారంభించి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా పుణ్యక్షేత్రం తిరుమలలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు, రాజకీయ వివాదాలకు తావులేదని, ఎలాంటి నిరసనలు చేయకూడదని తిరుమల పోలీసులు స్వామీజీలకు నోటీసులుఇచ్చారు. అయితే హోటల్‌ను రద్దుచేయాలని ఆలయంముందు నిరసన తెలిపితే ఏంటని స్వాములు మండిపడ్డారు. వీరిని అలిపిరిలోనే పోలీసులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారు.

## రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### - తిరుమలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను పార్టీల కతీతంగా బాగుచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం నష్టపోయిన విధానం ప్రజలకు తెలుసునని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నష్టపోయిన రాష్ట్రాన్ని, ప్రజలకు కాపాడాల్సిన బాధ్యత దేవదేవుడు వేంకటేశ్వరస్వామి పై ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 14వేల పంచాయతీలు ఉన్నాయని, గత ఐదు సంవత్సరాల్లో తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని సంతోషంగా ఎక్కడ జరుపుకోలేదన్నారు. పార్టీలకతీతంగా ఈనెల 30వతేదీ విశ్వావసునామసంవత్సరం ఉగాది పండుగతోబాటు పంచాంగశ్రవణం చేయండని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన, గడచిన ఐదేళ్ళలో రాష్ట్రప్రజలు ఏం కోల్పోయారనేది తెలుసుకున్నారన్నారు. ఇప్పుడు పార్టీలకతీతంగా రాష్ట్రాన్ని బాగుచేయాల్సి ఉందన్నారు. అమరావతిలోనేకాదు....శ్రీనివాస కల్యాణాలు ఎక్కడైనా బాగా జరుపుతారని స్పీకర్ అభినందించారు. శాసనసభ స్పీకర్ హోదాలో వచ్చిన ఆయన సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని, భక్తులకు కూడా సౌకర్యాలు, దర్శనం విధానం చక్కగా అమలుచేస్తున్నారన్నారు.

## ఆర్‌డిఓ కార్యాలయం మార్పునకు పరిశీలన

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం మార్పుకు విస్తృతస్థాయిలో ఎ ర్ రి శీ ల న ్ ల ు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి, నత్యవేడు నియోజకవర్గాలకు కేంద్రమైన శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో పలు చోట్లను పరిశీలిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటుకు పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుకు సంబంధించి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సంయుక్త పరిశీలన జరిపారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించమని సూచించారు. ఈమేరకు తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ అధికారి మదనగోపాల్‌లు పరిశీలించారు. అయితే ఏడాది లో 20 రోజుల పాటు ఈ ప్రాంతం వర్షపు నీటిలో తేలియాడుతుంటుందని నివేదికలిచ్చారు. దాంతో సందిగ్దంలో పడ్డారు.లేదంటే ఉగాదికి ఇక్కడకు ఆర్‌డిఓ కార్యాలయాన్ని మార్చే వారు.రెవెన్యూ కార్యాలయాల దుస్థితిని గురించి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి శాసనసభలో ప్రసంగించారు. రెవెన్యూ కార్యాలయాల దుస్థితిని వివరించారు.ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దాంతో ఇక్కడి రెవెన్యూ కార్యాలయాలకుమహర్దశ కల్గుతుందని భావిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే కొత్త భవనం నిర్మాణానికి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి యోచిస్తున్నట్లు తెలిసింది.ప్రస్తుతం సుమారు 3 సంవత్సరాలుగా ఆర్‌డిఓ కార్యాలయం మార్కెటింగ్ కమిటి ఆవరణలో ఆ భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇక్కడ కనీసం కూర్చొటానాకి కనీసం వసతుల్లేదు. ప్రస్తుతం ప్రభుత్వం సొమ్ములు మంజూరు చేస్తే శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఉన్న బిసి హాస్టల్ స్థలంలో లేదా అవకాశం ఉన్న స్థలాలను పరిశీలిస్తున్నారు. స్కిట్ ఆవరణలో ఏర్పాటుకు పరిశీలిస్తున్నారు. అయితే ఈ విద్యాసంవత్సరం స్కిట్ ప్రారంభించనున్న దృష్ట్యా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. అలాగే తొట్టంబేడు ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో పరిశీలిస్తున్నారు. ఇక తుడా భవనాలున్న ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఆర్‌డిఓ కార్యాలయాలను మంజూరు చేసిన వైకాపా పాలనలో భవనాలు,మౌళిక సదుపాయాల గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెవెన్యూ కార్యాలయాలకు మెరుగులు దిద్దుకోవటానికి ప్రయత్నిస్తున్నారు.శ్రీకాళహస్తిలో ఆర్‌డిఓ కార్యాలయాన్ని 2022 ఏప్రిల్ 4న భారీ ఎత్తున ప్రారంభించారు. అప్పటి నుంచి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణలో తలదాచుకుంటున్నారు.

## ఇరవయ్యేళ్ల తర్వాత.. మళ్లీ కుటుంబం చెంతకు!

### బానిస జీవితం నుంచి విముక్తి!

**పార్వతీపురం (మన్యం జిల్లా) మార్చి 17 ప్రభాతవార్త** సినిమాల్లో చూపించే సన్నివేశాలు, సంఘటనలు అప్పుడప్పుడూ నిజ జీవితంలో కూడా జరుగుతుంటాయి. అచ్చం అలాంటి సంఘటనే పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగింది. ఇరవయ్యేళ్ళు అయిన వాళ్ళందరికీ దూరంగా, బానిసగా బతికిన వ్యక్తి ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండగొర్రి చుక్కా అలియాస్ కోనేరు అప్పారావు అనే వ్యక్తి ఇరవయ్యేళ్ళ క్రితం రైల్లో ప్రయాణం చేస్తూ టీ తాగేందుకు రైల్వేస్టేషన్‌లో దిగాడు..టీ తాగే లోపు రైలు కదిలిపోవడం, అప్పారావు స్టేషన్‌లోనే ఉండిపోవడం యాధృచ్ఛికంగా జరిగిపోయాయి. అంతే... ఇక అప్పటి నుంచి అతడి ప్రస్థానం తమిళనాడులోని అన్నాదొరైలోనే సాగిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అప్పారావు అన్నాదొరైలోనే గొర్రెల కాపరిగా కట్టు బానిసగా పనిచేశాడు...అయితే ఇన్నేళ్ళ తర్వాత యాధృచ్ఛికంగా విచిత్రం జరిగింది. ఏపీకి చెందిన అప్పారావు అన్నాదొరైలో గొర్రెల కాపరిగా పనిచేస్తున్నట్లు తమిళనాడు కార్మిక శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 31న నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. ఇది పలు సమాచార మాధ్యమాల్లోనూ ప్రచురితమైంది..



తద్వారా విషయం తెలుసుకున్న చుక్క అప్పారావు కుటుంబ సభ్యులు మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను మార్చి 11న కలిశారు. విషయమంతా ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన వ్యక్తి అప్పారావు తప్పిపోయాడని, ఇరవయ్యేళ్ళుగా కుటుంబానికి దూరమయ్యాడని తమిళనాడు అధికారులకు వివరించారు.తమిళనాడులోని శివగంగై జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి అప్పారావును స్వరాష్ట్రం పంపించే ఏర్పాట్లు చెయ్యాలని కోరారు. అంతేకాదు... అధికారికంగా అన్నీ నిర్ధారణ అయ్యాక అప్పారావు కుమార్తె దొంబుదొర సాయమ్మ, అల్లుడు చందుతో పాటు పార్వతీపురం నుంచి ఉప తహశిల్దార్ కిరీటిని, కార్మిక శాఖ సహాయ అధికారి సీహెచ్ వెంకటేశ్వరరావును ప్రత్యేక వాహనంలో తమిళనాడు పంపించారు. అక్కడ అధికారిక లాంఛనాలన్నీ పూర్తయిన అనంతరం ఎట్టకేలకు అప్పారావు ఇరవయ్యేళ్ళ తర్వాత స్వరాష్ట్రంలో అడుగు పెట్టడంతో పాటు కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు.కానీ తన భర్త అప్పారావు తప్పిపోవడం, కనిపించకపోవడంతో ఆయన భార్య ఆవేదనతో మృతి చెందారు. ప్రస్తుతం ఆయన కుమార్తె, అల్లుడు పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న అప్పారావుకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత ఆహ్వానం పలికారు. తమిళనాడు ప్రభుత్వం బాండెడ్ లేబర్ చట్టం కింద వసూలు చేసిన రెండు లక్షల చెక్కును, ముప్ఫయి వేల రూపాయల నగదును కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అందరి సమక్షంలో చుక్క అప్పారావుకు అందచేశారు.

## గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అక్రమార్కులపై చర్యలు తీసుకున్నాం : డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల తెలిపారు. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్ మూడు అంశాలతో ఈ అవినీతి నియంత్రణ చేస్తున్నాం. గతంలో జరిగిన అవినీతి సొమ్ములో రూ. 71 కోట్లు రికవరీ చేశాం. ఎక్కువ ఆధారాలు దొరక్కపోవటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఉపాధి హామీ వేతనాల సవరణ అంశం కేంద్రం పరిధిలోని అంశం. కూలీలకు వేతనాల పెంపు కేంద్రం పరిధిలోనే ఉంది. రాష్ట్రంలోని 55 మండలాల్లో 150 రోజుల పాటు పనిదినాలు కల్పిస్తున్నాం.ఖ పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి ఏపీ శాసనసభలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

## సిఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత అండగా ఉండాలి : ముంబైనటి కాదంబరి జత్వాని

విజయవాడ, మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత తనకు అండగా నిలవాలని,తనను లైంగికంగా వేధించి,.అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ముంబైనటి కాదంబరి జత్వానీకి డిమాండ్ చేసారు.కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు.'నేను, నా కుటుంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం. నా కుటుంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాన్ను అని అన్నారు. ఇంత వరకు ఫారెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడికి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. గత లో నటి జత్వానీ చిత్రహింసలకు గురైనట్లు ఆరోపణులున్నాయ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 230 & 231/2024-25 తేది: 07.03.2025
(R&B) డివిజన్‌లో రూ.4.71 లక్షల యొక్క సొమ్మకు 2 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం : 15.03.2025 మ.3.30గం. నుండి 28.03.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 15547/CL/ADVT/1/1/2022-23 తేదీ: 17.03.2025

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Rc.No.11025/58/2022(e-1646522), dt.17-03-2025
సూచిక : 1. ఆమోదించబడిన రహదారి అభివృద్ధి ప్రణాళిక Rc No.11025/58/2022-PLNG-SEC-VMRDA vide RDP No.5/2023, on 17.06.2023.
2. గవర్నమెంట్ మెమో నెం.250050/M2/2023, Dt. 30.10.2023 & G.O.Ms.No.4 MA & UD Dept., Dt. 09.01.2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా GO.MS.No.136 MA & UD Dept., dt.08.11.2021 ద్వారా ఆమోదించబడిన మాస్టర్ ప్లాన్-2041 ప్రకారం S.I.T.A.M కాలేజ్ జంక్షన్ @ NH-26 నుండి J.N.T.U కాలేజ్ గేట్ వరకు ఉన్న రోడ్డు 24 Mts గా ప్రతిపాదించబడిందని తెలియచేయడమైనది.

దీని ప్రకారం, మెట్రోపాలిటన్ కమిషనర్, VMRDA, విశాఖపట్నం వారు S.I.T.A.M కాలేజ్ జంక్షన్ @ NH-26 నుండి J.N.T.U కాలేజ్ వరకు RDP నెం.5/2023, Dt.17.6.2023 న ఆమోదించి యున్నారు. ఇది ద్వారపూడి (V) లోని సర్వే నెం.77 నుండి 80, 82 నుండి 89, కొండకరకం (V) లోని సర్వే నెం.157, 159, 160, 162, K.L పురం (V) లోని సర్వే నెం.1, విజయనగరం (M), జియ్యన్నవలస (V) లోని సర్వే నెం.85, బొండపల్లి (M), విజయనగరం జిల్లా ద్వారా పోతున్నది.

ఈ కార్యాలయం పైన పేర్కొన్న రహదారి అభివృద్ధిని ఆమోదించబడిన RDP ప్రకారం 24M (80'0") ప్రతిపాదిత వెడల్పుకు చేపడుతుంది మరియు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం 1 : 4 నిష్పత్తిలో TDRలను ఇవ్వడం ద్వారా కోల్పోతున్న భాగాలను సేకరించాలని ప్రతిపాదించింది.

G.O Ms.No.4 MA & UD Department, Dt.09.01.2025 ప్రకారం, TDR జారీ చేసే ముందు పేపర్ ప్రచురణను ఇవ్వడం మరియు స్క్రూటిని కమిటీ ఆమోదం పొందడం మైయున్నది.

కావున రోడ్డు అభివృద్ధి ప్రయోజనం కోసం అవసరమైన 24 మీటర్లమాస్టర్ ప్లాన్ రోడ్డు యొక్క అలైన్‌మెంట్‌లో ఎడమ వైపున (దక్షిణం వైపు) ఈ క్రింది ఆస్తులు వున్నట్లు గుర్తించడమైనది.

| ఆర్‌డిపి నందు గుర్తులసంఖ్య | యజమాని పేరు | సర్వే నెం. & గ్రామం పేరు | కోల్పోయిన స్థల విస్తీర్ణత |
|---|---|---|---|
| L1 | టి. శివ ప్రకాష్, S/o బి. శివ సూర్య వేంకటేశ్వర రావు | 1/4p కె.ఎల్.పురం | 88.79 చ॥మీ॥ లేక 106.19 చ॥గ॥లు |
| L2 | బి. శివ సూర్య వేంకటేశ్వర రావు, S/o లేటు అప్పలనరసయ్య | 1/4p కె.ఎల్.పురం | 98.95 చ॥మీ॥ లేక 118.34 చ॥గ॥లు |
| L3 | కె. ప్రవలిక, ఎ. వసంత, ఎ. కల్పన కుమార, పి. సమీర వర్మ | 1/4p కె.ఎల్.పురం | 87.63 చ॥మీ॥ లేక 104.81 చ॥గ॥లు |
| L4 | బి. సాగర్ & శ్రీకాంత్ | 1/4p కె.ఎల్.పురం | 66.47 చ॥మీ॥ లేక 79.5 చ॥గ॥లు |
| L5 | వేగి సూర్యనారాయణ, S/o లేటు రామునాయుడు | 1/4p కె.ఎల్.పురం | 30.35 చ॥మీ॥ లేక 36.3 చ॥గ॥లు |
| L7 | కె. కృష్ణ, ఎం. సుందర రాజేంద్ర రెడ్డి, ఎన్. గణపతి, వి. శివారెడ్డి | 1/4p కె.ఎల్.పురం & 89p ద్వారపూడి | 13.22 చ॥మీ॥ లేక 15.81 చ॥గ॥లు |
| L8 | ప్రకాష్మల్ జైన్, దిలీప్ కుమార్, తిలోక్‌చంద్ జైన్ | 89p ద్వారపూడి | 17.02 చ॥మీ॥ లేక 20.36 చ॥గ॥లు |
| L9 | కె. శ్రీనివాస్ చైతన్య, S/o కమలాకర్ రావు | 89p ద్వారపూడి | 54.21 చ॥మీ॥ లేక 64.84 చ॥గ॥లు |
| L10 | వై. శోభాదేవి, W/o. రమణ మూర్తి | 87p ద్వారపూడి | 118.23 చ॥మీ॥ లేక 141.4 చ॥గ॥లు |
| L11 | పి. సత్యనారాయణ S/o పి. అప్పన్న | 87p ద్వారపూడి | 109.95 చ॥మీ॥ లేక 131.5 చ॥గ॥లు |
| L12 | పి. మహేష్ S/o నరసింహులు | 84/1,2,3 ద్వారపూడి | 803.40 చ॥మీ॥ లేక 960.85 చ॥గ॥లు |

పైన పేర్కొన్న ఆస్తుల యాజమాన్యానికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు/సూచనలు ఉంటే, ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీనుండి 15 రోజులలోపు VMRDA కి అంటే ఇ-మెయిల్ (cupvmrda@gmail.com) ద్వారా లేదా VMRDA కార్యాలయంలో, ఉద్యోగ్ భవన్, 7వ అంతస్తు, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-3 కి వ్యక్తిగతంగా గాని లేదా పై చిరునామాకు పోస్ట్ ద్వారా గాని సమర్పించాలి ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది.

నిర్దేశిత సమయంలోపు ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు అందకపోతే, ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం TDR ల జారీ ప్రక్రియ చేపట్టబడుతుంది అని తెలియచేయడమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, VMRDA

# పోలీసులపై కక్షకట్టి వీఆర్‌కు పంపిదే వైఎస్సార్సీ ప్రభుత్వం : హోంమంత్రి అనిత

## - వీఆర్‌పై వైఎస్సార్సీ ఎమ్మెల్సీ ఏసురత్నంకు మంత్రి అనిత కౌంటర్



**సచివాలయం,మార్చి 17,ప్రభాత వార్త :** కక్షకట్టి పగబట్టి వైసీపీ ప్రభుత్వం పోలీసులను వీఆర్‌కు పంపిందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.ఆ విధానం, సంస్కృతి కూటమి ప్రభుత్వానిది కాదని ఆమె స్పష్టంచేశారు.కొందరు పోలీసులకు ఏళ్ళకేళ్లు గత ప్రభుత్వ జీతాలివ్వలేదని పేర్కొన్నారు.2014-19 కాలంలో వీఆర్‌లో ఉన్న పోలీసులకు సగం జీతం అందించామన్నారు.వీఆర్ సాకుతో గత వైసీపీప్రభుత్వం మూడు నాలుగేళ్ళపాటు ఏ పోలీసుకు పైసా జీతం ఇవ్వలేదన్నారు.టిడిపి సానుభూతిపరులని భావించి జగన్ ప్రభుత్వంలో పోలీసులను వీఆర్‌లో ఉంచారన్నారు.ప్రస్తుతం 199మంది పోలీసులు వీఆర్‌లో ఉన్నారని శాసనమండలికి హోంమంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో ఏళ్ళ కేళ్ళు జీతాలివ్వకపోయినా ఎందుకు మౌనం వహించారని వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నాన్ని హోంమంత్రి అనిత సూటిగా ప్రశ్నించారు.పోలీసు అయ్యుండి సాటి పోలీసుల గురించి ఎమ్మెల్సీ ఏసురత్నం నాడెందుకు ప్రశ్నించలేకపోయారో చెప్పాలన్నారు. మానవతా దృక్పథంతో పోలీసుల సంక్షేమానికి కృషిచేస్తున్నామని హోంమంత్రి వెల్లడించారు. వీఆర్‌లో ఉన్నవారికి పూర్తి జీతాలివ్వాలన్న ఛైర్మన్ మోషేన్ రాజు సూచనను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. అనకాపల్లి జిల్లా చినగుమ్మలూరు వద్ద జరిగిన రొయ్యల పరిశ్రమ బస్సు ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు.రోడ్డు ప్రమాదంపై ఆమె ఆరా తీశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. పాయకరావుపేట ఎస్.రాయవరానికి చెందిన బాధితులతో ఫోన్‌లో మాట్లాడి హోంమంత్రి ధైర్యం చెప్పారు.నక్కపల్లి హాస్పటలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను తక్షణమే పరామర్శించి వారి యోగక్షేమాలు చూడాలని స్థానిక నేతలను హోంమంత్రి ఆదేశించారు.

# డిసిసిబిల్లో భారీస్థాయిలో అవినీతి:మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి:** డీసీసీబీల్లో 2019 నుంచి 24 వరకు భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకెట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో ఎంక్వైరీ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ టైం బౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.సహకార బ్యాంకుల్లో అవకతవకలపై శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్‌డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు దోచేశారన్నారు. డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీలపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు.

# అనంతలో 22 నుంచి 24 వరకు మిల్లెట్ మేళా

## ఎ.ఎఫ్.ఎకాలజీ డెరెక్టర్ వై.వి.మల్లారెడ్డి



మిల్లెట్ మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 17, ప్రభాత వార్త బ్యూరో** మన పంటలు, మన వంటలు, మన ఆరోగ్యం అన్న మూడు ప్రధానమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈనెల 22 నుంచి 24వ తేది వరకు అనంతపురం నగరంలో మిల్లెట్ మేళాను నిర్వహించాలని తలపెట్టినట్టు ఎఎఫ్ ఎకాలజీ డెరెక్టరు వైవి.మల్లారెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలోని ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని సోమవారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూడు రోజుల కార్యక్రమ వివరాల పోస్టరును విడుదల చేశారు. అనంతరం వైవి.మలారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిరుధాన్యల సాగులో రైతులతో కలసి పనిచేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం కలిపి ఈనెల 22వ తేది నుంచి ఈనెల 24వ తేది వరకు అనంతపురం నగరంలోని పోలిసు కన్వెన్షన్ హాలులో మూడు రోజుల పాటు మిల్లెట్ మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో అనేక స్వచ్ఛంద సంస్థలు కలసి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతోందన్నారు. ప్రధానంగా వ్యవసాయంలో రసాయనిక వాడకం పెరగడంతోపాటు, వాణిజ్య పంటలు సాగు పెరగాక ప్రజల ఆహారపు ఆలవాట్లలోనూ మార్పులొచ్చాయని చెప్పారు. ఈ మార్పులు అనారోగ్యంపై వెలుతున్నాయన్న ఇప్పుడు అ ం ద ˇ రి నీ కలవరపరుస్తోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ˇమన వ్యవసాయం, మన పంటలు, మన వంటలు, ఆరోగ్యం వీటన్నింటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ఇందులో చిరుధాన్యలే కాకుండా వాటితో తయారియన వస్తువులు, వంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా ఈ సందర్భంగా ప్రత్యేకంగా వీటిపై సదస్సులు నిర్వహించడం జరుగుతందన్నారు. మొదటి రోజు అంటే ఈనెల 22వ తేదిన ఈ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బుడిత రాజశేఖర్, జిల్లా కలెక్టరు వినోద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అనంతరం జరిగే ప్రకృతి వ్యవసాయ సదస్సులో ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులు విజయరాం పాల్గొంటారని చెప్పారు. ఇక రెండవ రోజు అంటే 23వ తేదిన చిరుధాన్యలతో ఆరోగ్యం అన్న అంశంపై జరిగే సదస్సుకు స్వతంత్ర శాస్త్రవేత్త ఖాదర్‌వలి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. మూడవ రోజు వాతావరణ మార్పులు సుస్థిర వ్యవసాయం అన్న అంశంపై జరిగే సదస్సుకు విశ్రాంత వైస్ ఛాన్సలరు బండి వెంకటేశ్వర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదంచ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ ప్రతినిధి భానజ,టింబక్టు ప్రతినిధి రమేష్‌కుమార్, పాస్ నుండి కిష్టప్ప, ఎఎఫ్ఎకాలజీ మురళీకృష్ణ, రమేష్ సుసర్ల, తిరుమల ఆర్గానిక్ నుండి తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## -ఎపి ఎన్జీజిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి



మీడియా సమావేశంలో ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.వి. శివారెడ్డి

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఏపీ ఎన్జీజీవో సంఘం ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.వి. శివారెడ్డి అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలు తదితర అంశాలు మీద చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఏపీ జేఏసీ సెక్రటేరియట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపి ఎన్జీజివో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ ను రాష్ట్ర జెఏసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. అనంతరం గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయినప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల అంశాల మీద దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వంతో ఇప్పటివరకు సామరస్య పూర్వకంగా వివరించిన తమ ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం తమ సమస్యలపై ఏదైనా కార్యాచరణ ప్రకటిస్తుందేమోనని ఎదురు చూసామన్నారు. ప్రభుత్వం వ్యవహార శైలి ఇలాగే ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లలో అసంతృప్తికి దారితీస్తుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవలసిన ముఖ్యమైన అంశాలు వంటి వాటిపై జేఏసీ సెక్రటేరియట్ సమావేశంలో చర్చించామన్నారు. ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని, ఉద్యోగులను కూడా ప్రజలలో భాగంగా గుర్తించాలన్నారు. వారి సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట ఒకటవ తారీఖున జీతాలు, పెన్షన్లు చెల్లించడం తప్పితే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు కలగలేదని తెలిపారు. ఇంతకుమించి ఇంకొక అడుగు కూడా పడలేదన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ వేతన సవరణ గడువు జులై 2023 నుంచి మొదలు కావాల్సి ఉండగా గత ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించారని, కానీ వేతన సవరణ కమిటీ ఛైర్మన్ గత సంవత్సరం రాజీనామా చేసినప్పటికీ, గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నాయని, ఇంతవరకు పిఆర్సి కమిటీ ఛైర్మని నియమించకపోవడం శోచనీయం అని, వెంటనే పిఆర్సి కమిటీ ఛైర్మన్ నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు తీరని నష్టం జరిగిందని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల కోట్ల రూపాయలు బకాయిలను మిగిల్చి వెళ్లిందని, ఏపీ జిఎల్ఐ సంబంధించి ఉద్యోగుల డబ్బులను కూడా ప్రభుత్వం వాడుకొని ఉద్యోగులకు చెల్లింపు చేయకపోవడం వలన ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

# ఎఐ సాయంతో గుండె జబ్బులు నిర్ధారించే సిర్కాడియావీ యాప్‌ను రూపొందించిన సిద్ధార్థ్



సిర్కాడియావీ యాప్‌ను రూపొందించిన సిద్దార్‌ను అభినందిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,మార్చి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడు సెకెన్లలోనే గుండె జబ్బులు నిర్ధారించేందుకు ఏఐ సాయంతో సిర్కాడియావీ యాప్‌ను ఎన్ఆర్ఐ విద్యార్ధి సిద్ధార్థ్ ఇటీవల రూపొందించారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా గుంటూరు జీజీహెచ్‌లో రోగులకు పరీక్షలు కూడా నిర్వహించారు. విషయం తెలుసుకున్న సీఎం సిద్ధార్థ్‌ను కలిసేందుకు సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును ఎన్ఆర్ఐ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల అనే బాలుడు కలిశాడు. సిద్ధార్థ్ ప్రొఫైల్ తెలుసుకుని సీఎం అతన్నిఅభినందించారు. దాదాపు అరగంట పాటు అతనితో సీఎం ముచ్చటించారు. వైద్యం రంగంలో సేవలందించేలా ఆవిష్కరణలు చేయాలని ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి ఎక్కడున్నా అద్భుతాలు సృష్టించాలని తాను ఎప్పుడూ కలలు కంటుంటానని, వాటిని సిద్ధార్థ్‌లాంటి విద్యార్థులు సాధించిన విజయాలు తనకు ఎంతో సంతృప్తినిస్తాయని అన్నారు. ఏఐలో మరిన్ని ఆవిష్కరణలు చేయాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

అదే సమయానికి అక్కడకి వచ్చిన సిద్ధార్థ్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. అనంతపురానికి చెందిన వీరి కుటుంబం 2010లో అమెరికాలో స్థిరపడింది. సీఎంను కలిసిన వారిలో సిద్ధార్థ్ తండ్రి మహేష్, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నారు.

# ప్రజాప్రతినిధులకు ఉపశమనం కలిగించేలా క్రీడా పోటీలు :శాప్ ఛైర్మన్ రవినాయుడు



సమావేశంలో క్రీడా పోటీల గురించి వివరిస్తున్న రవినాయుడు

**విజయవాడ, మార్చి17,ప్రభాత వార్తప్రతినిధి:**ప్రజాప్రతినిధులకు ఉపశమనం కలిగించేదిశగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు.ఈ పోటీలకు శాప్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఎలు,ఎంఎల్సీల క్రీడలకు సంబంధించి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అన్ని ఏర్పాటు చేసామన్నారు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రోబాల్, థగ్ ఆఫ్ వార్, తదితర కోర్టులను పరిశీలించి ట్రయల్ గేమ్స్ నిర్వహించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, క్రీడా శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు క్రీడలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. దానిలో భాగంగానే కమిటీ సభ్యులంతా గత పదిరోజులుగా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధుల క్రీడా సంబరాల్లో 13 క్రీడలను నిర్వహించనున్నామని, మంగళవారం మధ్యాహ్నం క్రీడా శాఖా మంత్రి, స్పీకర్ కలిసి క్రీడలను సాయంత్రి ప్రారంభిస్తారన్నారు. 20వ తేదీన క్రీడలు ముగిసిన తర్వాత గెలుపొందిన బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ ప్రజాప్రతినిధులను సైతం క్రీడల్లో భాగస్వాములను చేస్తుందన్నారు. తద్వారా వారి నియోజకవర్గాల్లోనూ క్రీడలను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా శాసనసభ్యుల క్రీడలతో ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధికి నోచుకోవడం సంతోషకరమన్నారు. క్రీడల నిర్వహణపై సమీక్ష..మూడురోజులపాటు జరిగే ప్రజాప్రతినిధుల క్రీడలను ఆయా స్టేడియాల్లో ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించనున్నట్లు క్రీడల కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివరించారు. క్రీడల నిర్వహణకు సంబంధించి శాప్ కోచ్‌లు, డీఎస్డీఓలతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఒక్కో డీఎస్డీఓకు ఒక్కో క్రీడను కేటాయించారు. వారికి కేటాయించిన క్రీడలకు సంబంధించి జట్టులను, మ్యాచులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తొలుత థగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, టెన్నిస్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రన్నింగ్, టెన్నికాయిట్ క్రీడలను నిర్వహిస్తామని వెల్లడించారు.

# వృద్ధురాలిపై యువకుడు అత్యాచారయత్నం

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**వరికుంటపాడు (నెల్లూరు), మార్చి 17, ప్రభాతవార్త :** మండలంలోని ఓ గ్రామంలో ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో 84 ఏళ్ల వృద్ధురాలి పై అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై రఘునాథ్ తెలిపిన వివరాల మేరకు వృద్ధురాలు ఒకటే ఇంట్లో ఉండటం గమనించి ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నిస్తుండగా ఆమె బిగ్గరగా కేకలువేయడంతో చుట్టు పక్కల వాళ్ళు రావడంతో యువకుడు పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

# అలిపిరి పాదాల మండపం ఆలయంలో అష్టబంధన మహా సంప్రోక్షణ



**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి పాదాలమండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ,శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అనుబంధంగా ఉన్న గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ శాస్త్రోక్తంగా జరిపించారు. సోమవారం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు యాగ శాలలో వైదిక కార్యక్రమాలు, మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం కుంభప్రదక్షణ, వృషభలగ్నంలో కళావాహనం, అక్షతారోహణ, మహాసంప్రోక్షణ నిర్వహించారు. బాలాలయ సంప్రోక్షణలో ఆలయంలోని ముఖమండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటచేశారు. ఉదయం నుండి రాత్రివరకు ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా మహాసంప్రోక్షణ పూర్తిచేశారు.

# ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డు పాలు

## పోలీసు స్టేషన్ నుంచి సెంటర్‌కు తీసుకెళ్తుండగా ఘటన - విచారణకు ఆదేశించిన కలెక్టర్

**అనంతపురం న్యూటౌన్, మార్చి 17 ప్రభాతవార్త** ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డుపాలు అయిన ఘటన అనంతపురం జిల్లా రాయదుర్గంలో చోటు చేసుకుంది. ప్రశ్నపత్రాలను పోలీసు స్టేషన్ నుంచి పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు జరుగునున్నాయి.అందులో భాగంగా ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్ష జరిగింది. ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది మాత్రమే హాజరై మిగిలిన ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఓపెన్‌స్కూల్ పరీక్షలకు సంబంధించి రాయదుర్గంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ రెండు సెంటర్లకు ఒకే చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరప్ప (గుమ్మగట్ట మండలం నేత్రపల్లి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్)ను నియమించారు. ఆయన ఉదయం దాదాపు 8:30 గంటలకు స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి హిందీ ప్రశ్నపత్రాలను ఒక కవర్‌లో తీసుకొని బైకు బ్యాగులో పెట్టుకొని సెంటర్‌కు బయలుదేరారు. సెంటర్‌కు చేరుకున్న తర్వాత బ్యాగులోని ప్రశ్నపత్రాలు లేకపోవడంతో అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులకు చెప్పడం జరిగింది. అప్పుడు సీఎస్‌తో పాటు పోలీసులు చుట్టు ప్రక్కల వెతికారు. అయితే అప్పుడు పరీక్ష సమయం ప్రారంభం కావడంతో విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లితే పక్కన సెంటర్ల నుంచి ఒక ప్రశ్నపత్రం తెచ్చుకొని హాజరైన ఒక విద్యార్థికి పరీక్ష పెట్టినారు. పరీక్ష ముగిసిన తర్వాత పడిపోయిన ప్రశ్నపత్రాన్ని వెతుకుంటూ ఎటు నుంచి వచ్చారో అటుగానే వెళ్తుండగా...మధ్యాహ్నం 3 గంటలకు పోలీసు స్టేషన్‌కు కొంత దూరంలోనే రోడ్డు పక్కన ప్రశ్నపత్రాల కవర్ దొరికింది. అయితే జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఈవోను విచారణకు ఆదేశించారు. అప్పుడు డీఈవో, డీవైఈవో, స్థానిక ఎంఈవో కలిసి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు విచారణ చేశారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నారు. అయితే ఈ ఘటనలో పూర్తిగా సీఎస్‌దే నిర్లక్ష్యం అని అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# వేద పరిరక్షణకు కృషి చేయాలి

## కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి



**తిరుపతి విద్య మార్చి 17 ప్రభాత వార్త** గ్రామ స్థాయి నుంచి దేశంలోని అన్ని ప్రాంతాలలో వేద పరిరక్షణకు కృషి జరగాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పిలుపునిచ్చారు.ఎస్వీ వేదిక్ వర్సిటీ,మహర్షి సాందీపని వేద విద్యా ప్రతిష్ఠాన్ సంయుక్తం ఆధ్వర్యంలో వేదిక్ వర్సిటీ వేదికగా మూడు రోజుల పాటు జరగనున్న వేద సమ్మేళనం కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ సంద ర్భంగా వర్సిటీలో వేదపండితులు, అతిథులు, విద్యార్థులు పెద్ద ఎత్తున శోభాయాత్రను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఆయన వర్చువల్ విధానంలో ముఖ్యఅతిగా పాల్గొని ప్రసం గించారు. భారతీయుల జీవనశైలి వేదాల ఆధారంగానే ఉందని, వేద రక్షణే లోకరక్షణగా భావించాలన్నారు.వేద ప్రచారంతో మనుషుల్లోని విరక్తి భావాలను తొలగించవచ్చన్నారు. వేదాలతో జ్యోతిషం, పురాణాలు,ఇతిహాసాలు, నీతి శాస్త్రం,యోగ శాస్త్రం అనుసంధానం చేసి వాటి సారాన్ని సమాజానికి అందించాలి సూచించారు. విశిష్ట అతిథులు ఎన్ఎస్యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి,వేదిక్ వర్సిటీ వీసీ రాణిసదాశివమూర్తి, సాందీపని రాష్ట్రీయ వేద విద్యా ప్రతిష్టానం సచివులు ఆచార్య విరూపాక్ష జడ్డీపాల్ మాట్లాడుతూ వేదాలు మానవ జీవన విధానాన్ని తెలియజేస్తాయన్నారు. వేద పరిరక్షణతోనే దేశపరిరక్షణ సాధ్యమన్నారు. ధార్మిక చైతన్యం పెరగాలని, వేదం అభ్యసించిన వారు సైనికుల్లా దేశ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భాస్కరుడు,గణేష్ భట్, పీఆర్ఓ టి బ్రహ్మాచారులు,పలు రాష్ట్రాలనుంచి విచ్చేసిన వేద పండితులు పాల్గొన్నారు.

18-3Pg5.qxd:18-3Pg5.qxd 1/1/02 6:07 AM Page 1





# రక్షణ, భద్రతా విభాగాల్లో భారత్ అమెరికా సంబంధాలు మరింత పటిష్టం

## అమెరికా నిఘా అధిపతి తులసి గబ్బర్డ్

**న్యూఢిల్లీ, మార్చి 17:**రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ అధికారులు సమావేశం అయ్యారు. సౌత్‌బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశంలో ఇరుదేశాలమధ్య రక్షణ,భద్రతాపరమైన సంబంధాల బలోపేతం, ఇంటెలిజెన్స్ షేరింగ్ వంటి అంశాలుప్రస్తావనకు వచ్చాయి. సీమాంతర ఉగ్రవాదం కూడా వీరి చర్చల అజెండాలో ఉంది. ఓ రక్షణ ఒప్పందంపైనా చర్చలు జరిగినట్లు సమాచారం. భారత్‌లో రెండున్నర రోజుల పర్యటనకు తులసి న్యూఢిల్లీకి చేరారు. ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లో కూడా పాల్గొన్నారు. ట్రంప్ రెండోవిడత కార్యవర్గంలోని సీనియర్‌స్థాయి అధికారి భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలోభాగంగా ఆమె ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ధోబల్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాలమధ్య నిఘా సమాచార పంపిణీ సాంకేతిక పరిజ్ఞాన సహకారాన్ని పెంపొందించుకోవడం భారత్ అమెరికాల ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుగుణంగా భద్రత రంగంలో బంధాన్ని బలోపేతం చేసుకోవడంపై వారిద్దరి మధ్య ప్రధానంగా చర్చజరిగిందని సమాచారం. ఇండోపసిఫిక్ ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలుకూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధనయక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంచిమిత్రులని తులసి అన్నారు. సమిష్టి లక్ష్యాలపై వారిద్దరి అభిమతం ఒక్కటేనని, భారత్ అమెరికా సంబంధాలు ఎంతో పురాతనమైనవని వాటిని బలోపేతంచేయడానికే ప్రయత్నిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇరుదేశాలుపరస్పర ప్రయోజనాలను గుర్తిస్తున్నాయని శాంతి సుసంపన్నత స్వేచ్ఛ భద్రత వంటి అంశాలు కేంద్రంగా ఇవి ఉన్నాయన్నారు. మన రెండు గొప్పదేశాలకు ఉత్తమ నాయకులు ఉన్నారని, వారు మంచి మిత్రులని సమిష్టి లక్ష్యాలు, పరస్పర ప్రయోజనాలపై దృష్టిపెట్టారు.ఇక ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని అధ్యక్షుడు ట్రంప్ చాలా స్పష్టమైన వైఖరితోఉన్నారని ఆయన దృష్టిమొత్తం శాంతిస్థాపనపైనే ఉందనియుద్ధాన్ని ముగించడానికే ప్రాధాన్యం ఇస్తు చర్చలు ప్రారంభించారన్నారు. ఆదివారం అజిత్‌దోవల్ అధ్యక్షతన జరిగిన ప్రపంచ దేశాల నిఘా అధిపతుల సదస్సులో పాల్గొనడానికి తులసీ భారత్‌కు వచ్చారు. ఈ సదస్సులో కెనడా నిఘా అధిపతి డేనియల్ రోజర్స్, యుకె జాతీయ భద్రత సలహాదారు జొనాథన్ పావెల్ తదితర నిఘా ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



# ఉక్కు అల్యూమినియం సుంకాలపై వెనకడుగు లేదు

## యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 17:** తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి సుంకాలతో విరుచుకుపడుతున్నారు. తమ వ్యాపార భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25 శాతమున్న సుంకాలను 50 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. తమ వ్యాపార భాగస్వాములపై ఏప్రిల్ 2 నుంచి సుంకాలు విధిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గేదే లేదని అన్నారు.

సుంకాలపై ఏదేశానికీ మినహాయింపులు కల్పించే ఉద్దేశం తమకు లేదని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. 'ఏప్రిల్ 2 మన దేశా నికి విముక్తి కలిగించే రోజు. ఇదివరకు అధి.కారంలో ఉన్న తక్కువ అధ్యక్షులు తాము ఏమి చేస్తున్నామో కూడా తెలియకుండా మన సంపదను ఇతరులకు ఇస్తూ పోయారు. ప్రస్తుతం విధిస్తున్న సుంకాల ద్వారా అందులో కొంత భాగాన్ని తిరిగి పొందబోతున్నాము. ఇన్నాళ్లు వారు మన నుంచి వసూలు చేశారు. వాటన్నింటినీ తిరిగి వసూలు చేసుకోవడానికి ఆయాదేశాలపై అదనపు సుంకాలు విధి స్తున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం సుంకాలను విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. కెనడా, మెక్సికో సహా ప్రపంచ దేశాలన్నింటికీ ఇది వర్తిస్తుందని తెలిపారు. దీనిపై తమ వాణిజ్య మంత్రికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరిన్ని రంగాల్లోనూ సుంకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. 'వారు మన ఉత్పత్తులపై 130 శాతం సుంకాలు విధిస్తుంటే మనం ఏమీ విధించకపోవడం సరికాదు' అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రసుత సుంకాల అమలు ప్రకటనతో అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్య సంస్థల్లో ఆందోళన నెలకొంది.

# పునర్విభజనపై చర్చకు డిమాండ్ చేస్తూ రాజ్యసభలో విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, మార్చి 17:** ఎన్నికలకమిషన్‌పై వస్తున్న డూప్లికేట్ ఓటర్ ఐడికార్డులు జారీచేయడం, ఎన్నికల నిర్వహణ ఫలితాల వెల్లడిలో వివక్ష చూపించారన్న ఆరోపణలతోపాటు నియోజక వర్గాల పునర్విభజనపై చర్చలు జరపాలని పట్టుబట్టిన విపక్షాల డిమాండ్‌ను సభా ఛైర్మన్ అంగీకరించకపోవడంతో కాంగ్రెస్, టిఎంసితో సహా విపక్షాలన్నీ రాజ్యసభనుంచి వాకౌట్ చేసాయి. టిఎంసి, కాంగ్రెస్, వామపక్షాలకు చెందిన ఎంపిలు 267 నిబంధన కింద నోటీసులు ఇచ్చి ఈరోజు కార్యకలాపాలను నిలిపివేసి తాము లేవనెత్తిన అంశాలపై చర్చించాలని డిమాండ్‌చేసారు. డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ వారు ఇచ్చిన నోటీసులకు ధృవీకరణ తీసుకోవాల్సి ఉంటుందని, వారికి సభా ఛైర్మన్‌కు ఉన్న అధికారాలు, నిబంధనలు తెలియనివి కావని చెపుతూ వాటినిఅనుమతించలేదు. దీనితో విపక్ష సభులంతా ఈ సమస్యపై చర్చ జరగాలని పట్టుబట్టారు. టిఎంసి, కాంగ్రెస్ ఎంపిలు డూప్లికేట్ ఓటర్ ఐడి కార్డు సమస్యలను లేవనెత్తారు. తమిళపార్టీలు దక్షిణాది రాష్ట్రాల్లో తలెత్తుతున్న పునర్విభజన ప్రభావాన్ని చర్చించాలనికోరారు. సభాస్థానం లోని ఛైర్మన్ వారి నోటీసులను అనుమతించ చకపోవడంతో వారంతా వాకౌట్‌చేసారు. సుమారు పది మంది ఎంపిలు రూల్267 కింద ఈ నోటీసులు ఇచ్చారు. టిఎంసినుంచి సుఖేందు శేఖర్‌రాయ్, మౌసమ్‌బినూ, సుస్మితా దేవ్ ప్రమోద్ తివారిలు ఎన్నికల కమిషన్ అవకతవకలపై చర్చించాలని పట్టుబట్టారు. ఓటరుగుర్తింపుకార్డులు డూప్లికేట్ కార్డులు జారీ పైనా చర్చించాలని పట్టుబడితే ఫోటో గుర్తిం పుకార్డుల అంశం రాష్ట్రాలు చూస్తాయని డిప్యూటిఛైర్మణ్ స్పష్టంచేసారు. బిజెపి సభ్యులు శామిక్ భట్టాచార్య ఎస్సీ ఎస్టీలు ఒబిసిలపై బెంగాల్‌లో జరుగుతున్న అరాచకంపై చర్చించాలని కోరారు. సిపిఐకి చెందిన సంతోష్ కుమార్ భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోలు ఎలాన్‌మస్క్ స్టార్‌లింక్‌తో ఒప్పందం చేసుకోవడంవల్ల భారత ఇంటర్నెట్ వ్యవస్థపై వచ్చే ప్రభావంపై చర్చించాలనికోరారు. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ ఢిల్లీలో శాంతి భద్రతలు అధ్వాన్నంగా మారాయని, ఈ సమ స్యను అత్యవసరంగా చర్చించాలన్నారు. ఐయూఎంఎల్‌కు చెందిన హ్యారిష్ బీరన్ మాట్లా డుతూ కేరళ యువతలో పెరుగుతున్న మత్తుముందుల ప్రభావంపై చర్చించాలని పట్టుబట్టారు.

# ద్వైపాక్షిక సంబంధాలపై మోడీ 'సానుకూల' వ్యాఖ్యలు అభినందనీయం: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



**బీజింగ్, మార్చి 17:** భారత్-చైనా మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రధాని మోడీ చెప్పడంపై చైనా స్పందించింది. మోడీ సానుకూల వ్యాఖ్యలు అభినందనీయమని, పరస్పర సహకారం ఇరు దేశాల విజయానికి దోహదపడుతుందని పేర్కొంది. అమెరికాకు చెందిన లెక్స్‌ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో భారత్-చైనా సంబంధాలపై మోడీ సానుకూలంగా మాట్లాడిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది. 'గతేడాది అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటంతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకత్వానికి దోహదం చేసింది. శతాబ్దాల చర్చల చరిత్రలో రెండు దేశాలు స్నేహపూర్వక సంప్రదింపులు కొనసాగించాయి. ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుంటూ మానవ నాగరికత, పురోగతికి కృషి చేశాయి. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా ఉన్న చైనా, భారత్.. పరస్పరం సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి' అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతల ఉమ్మడి లక్ష్యాలకు అనుగుణంగా భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఆమె మరోసారి గుర్తు చేశారు. ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ భారత్-చైనా మధ్య వైరుధ్యాల పరిష్కారానికి చర్చలకే మొగ్గు చూపుతానని పేర్కొన్న విషయం విదితమే. వాస్తవాధీన రేఖ వెంట 2020 ముందునాటి పరిస్థితులను నెల కొల్పేందుకు రెండు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నామని, అది ఘర్షణకు దారి తీయరాదని వ్యాఖ్యానించారు.



# రూ.400 కోట్ల పన్నులు చెల్లించిన అయోధ్య ట్రస్టు!

**అయోధ్య, మార్చి 17:**అయోధ్యలోని రామ మందిరం నిర్వహిస్తున్న శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు గత ఐదేళ్లకాలంలోప్రభుత్వానికి రూ.400 కోట్లు పన్ను రూపంలో చెల్లించినట్లు ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. ఆలయ పర్యాటకం అభివృద్ధి చెందడంవల్లనే పన్నులు చెల్లించగలిగామని ఆయన అన్నారు. 2020 ఫిబ్రవరి ఐదునుంచి 2025ఫిబ్రవరి ఐదు వరకూ సుమారు రూ.400కోట్లు పన్నులు చెల్లించామ న్నారు. ఈమొత్తంలో జిఎస్టీగా రూ.270కోట్లు, మిగిలిన 130కోట్లు రూపాయలు ఇతర పన్నుల రూపంలో చెల్లించామన్నారు.గత ఏడాది కూడా ఐదు కోట్లమంది ఆలయాన్ని సందర్శించారని చంపత్ రాయ్ తెలిపారు.

# పూరీ జగన్నాథ మందిరంపై 'సున్యగంతి'!



**భువనేశ్వర్, మార్చి 17:** పూరి జగన్నాథ ఆలయంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. జగన్నాథుడి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలు ముడిపడ్డాయి. తీవ్రమైన గాలులకు శిఖరంపై ఉన్న జెండాలు ముడిపడ్డాయి. ఈ సంఘటననే సున్యగంతిగా పేర్కొంటారు. ఇది మంగళకరమైన సంకేతమని స్థానికులు పూజారులు చెపుతున్నారు. సున్యగంతి ప్రక్రియ ఒక విశిష్టమైన సంప్రదాయం. బలమైన గాలులు వీస్తున్నపుడు శిఖరంపై ఉన్న జెండాలు ఆ గాలులకు అటూ ఇటూ కొట్టుకుంటాయి. ఆ జెండాలు ముడి పడటం అత్యంత అరుదు. అయితే ఆదివారం ఆ ఘటన చోటుచేసుకుంది. జెండాలు గట్టిగా పెనవేసుకున్నాయి. ఇది ఆధ్యాత్మిక విశ్వాసాలను మరింత బలపరుస్తోందని స్థానికులు చెపుతున్నారు. పూరి శ్రీమందిరంపై ఉన్న బానాలు అంటే జెండాలు. ఒకదానికొకటి అల్లుకుపోయాయి. అతివేగంగా వీస్తున్న గాలుల వల్ల ఈప్రక్రియ ఏర్పడింది. ఈ అద్భుతం జరగడం అత్యంత అసాధారణ ఘటనగా ఆలయ పూజారులు భావిస్తున్నారు. ఇది మంగళకరమైన సంకేతమని శిఖరంపై ఉన్న జెండాలు బలంగా అల్లుకుపోవడం అంటే మనకు రక్షణాత్మక సూచన ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నిరకాల రుగ్మతలను పారద్రోలే సందర్భం ఇది అని చెపుతున్నారు. భోగభాగ్యాలకు సంకేతం అని కూడా అంటున్నారు. ఈనెల 16వ తేదీ ఆలయ పరిసరాల్లో చాలా బలమైన గాలులు వీచాయి. ఆ సమయంలో పతితపావన జెండాలు తీవ్రంగా అల్లుకుపోయాయి.

జెండాలు ముడిపడటం అంటే అదిశక్తివంతమైన ఆధ్యాత్మికశోభకు సంకేతమని భక్తులు చెపుతున్నారు. దైవ దీవన ఉన్నట్లు భావిస్తున్నారు. సున్యగంతి ఏర్పడటం వల్ల ప్రతికూలశక్తులు పారిపోతాయని స్థానిక పురాణాలు వెల్లడిస్తున్నాయి. జెండాలు ఓ బంధంగా ఏర్పడటం అంటే అమితమైన భాగ్యానికి సంకేతంగా కూడా భావిస్తారు. పూరి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలకు సున్యగంతి ఏర్పడటంతో ఆధ్యాత్మికవేత్తల్లో ఆసక్తిని పెంచింది. భక్తులు భగవంతునిమధ్య గాఢమైన బంధాన్ని పెంచే సందర్భం ఇదే అని భావిస్తున్నారు. ఈ ఘటన విశ్వాసానికి రక్షణకు దైవదీవనకు ప్రతీకగా నిలుస్తుందని చెపుతున్నారు.

# 'గుర్తుతెలియని గన్‌మెన్ల' భయంతో లష్కరే చీఫ్‌కు పెరిగిన భద్రత

## పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ రక్షణ ఏర్పాట్లు



**ఇస్లామాబాద్, మార్చి 17:** పాకిస్థాన్‌లో గుర్తుతెలియని గన్‌మెన్ల భయంతో లష్కరే తోయిబా చీఫ్, 26/11 దాడుల మాస్టర్‌మైండ్ హాఫీజ్ సయీద్‌కు భద్రత గణనీయంగా పెంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతడు ఉగ్రకార్యకలాపాల ఆరోపణలపై లాహోర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అక్కడ అతడికి కల్పించిన భద్రతను పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ సమీక్షించింది. మరోవైపు హాఫీజ్ కుటుంబీకులకు కూడా రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేసింది. అతడి కుమారుడు తల్హా సయీద్‌కు సెక్యూరిటీని పెంచారు. హాఫీజ్ ఇటీవల తరచూ దాడులకు లక్ష్యంగా మారుతున్నాడు. 2021లో అతడి ఇంటి వద్ద భారీ పేలుడు చోటుచేసుకుంది. దాని నుంచి త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. 2023లో ఇద్దరు టాప్ లష్కరే ఉగ్రవాదులు, హంజ్లా అదన్నాన్, రియాజ్ అహ్మద్‌లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపారు. వరుసగా హాఫీజ్ సన్నిహితులపై దాడులు జరగడం లష్కరేలో భయం పుట్టిస్తోంది. డిసెంబరు 2024లో జరిగిన దాడిలో హాఫీజ్ తర్వాత స్థానంలోని అబ్దుల్ రెహ్మాన్ మక్కీ మృతి చెందాడు. దీంతో భయపడిన హాఫీజ్ అతడి అంతిమయాత్రలో కూడా పాల్గొనలేదు. అతడి కుమారుడు మాత్ర మే వెళ్లాడు. ఈ యాత్రలో పాక్‌లోని పలువురు కరుడుగట్టిన ఉగ్రవాదులు పాల్గొన్నారు. లష్కరేలోని మరోమోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది అబూ ఖతార్‌ను శనివారం గుర్తుతెలియని గన్‌మెన్లు హత్య చేశారు. దాదాపు 10 నుంచి 20 రౌండ్లు అతడిపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో అతడితోపాటు ఓ సెక్యూరిటీ గార్డ్ కూడా ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. గతేడాది రియాసీలో యాత్రికుల బస్సుపై దాడి చేసిన కేసులో ఇతడు ప్రధాన సూత్రధారి. ఖతాల్ మరణంతో లష్కరేకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని రక్షణ రంగనిపుణులు చెబుతు న్నారు. అతడి స్థానాన్ని భర్తీ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఇంకెన్నాళ్లు ప్రజలను దోపిడి చేస్తారు?

## ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు: మల్లికార్జునఖర్గే



**న్యూఢిల్లీ, మార్చి 17:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే కేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ట స్థాయికి చేరుకున్నాయని పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికలను ఉటంకించారు. బిజెపి ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ, వారిని దోచుకుంటుందని ప్రశ్నించారు. ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడంలేదు. మే 2014 నుంచి సుమారు 34 శాతం తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది అని ఖర్గే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తేనున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని అన్నారు. దేశ వనరులు, పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని పేర్కొన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం వల్ల దక్షిణాదిలో ఎమ్మెల్యే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. కానీ ఉత్తరాదిలో వాటి సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల దేశంలో సమన్యాయం లేకుండా పోతుంది. కాబట్టి అటువంటివి జరగకుండా సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలి అని ఖర్గే పిలుపునిచ్చారు.



# ఔరంగజేబు సమాధి కూల్చివేయాలన్న డిమాండ్ల నేపథ్యంలో పోలీస్ భద్రత కట్టుదిట్టం

**ముంబయి, మార్చి 17:** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలన్న డిమాండ్లు వస్తున్న వేళ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ ప్రాంతంలో పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేసింది. మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ఆంక్షలు విధించింది. ఇకపై ఎవరైనా వెళితే భద్రతా సిబ్బంది వద్ద ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు గుర్తింపు పత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు, ఔరంగజేబు సమాధిని కూల్చాల్సిందేనంటూ విశ్వహిందూ పరిషత్ పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టడంతో పాటు మెమోరాండాలను సమర్పించింది. అంతేకాకుండా, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఇచ్చిన మెమోరాండంలో పలు అంశాలను ప్రస్తావించింది. మత మార్పిడికి నిరాకరించారన్న నెపంతో సిక్కు గురువు గురు గోవింద్ సింత్ ఇద్దరు తనయులను ఔరంగజేబు హత్య చేశారని, మరాఠా యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను హింసించి చంపడం, పలు ఆలయాలను ధ్వంసం చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల ఔరంగజేబు స్మారక చిహ్నం ఏదైనా బాధ, బానిసత్వానికి చిహ్నమని, అందుకే ఆ సమాధిని పూర్తిగా కూల్చివేయాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే తామే సమాధి వరకు నిర్వహించి కూల్చివేస్తామని హెచ్చరించిన తరుణంలో స్థానికఅధికార యంత్రాంగం భద్రతను కట్టుదిట్టం చేయడం గమనార్హం. ప్రవేశ ద్వారం నుంచి సమాధి స్థలం వరకు పలు సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేశారు. మొత్తం 50 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 20 మంది స్థానిక పోలీసులు కాగా మరో 20 మంది రిజర్వు పోలీసులను మోహరించినట్లు పేర్కొన్నారు.

# గుజరాత్‌లో ఆలయ పూజారి ఆత్మహత్య



**అహ్మదాబాద్, మార్చి 17:** అహ్మదాబాద్‌లోని కుబేర్‌నగర్‌ప్రాంతంలోని ఒక ఆలయ ప్రాంగణంలో ఒక పూజారి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తును చేపట్టారు. ఆలయం కూల్చివేతవిషయంలో తనను చిత్రహింసలకు గురిచేస్తున్నారని కుమారుడు ఆరోపించాడు. పూజారి రాసిన సూసైడ్‌నోట్‌కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంతోషి మాతాజా ఆలయం అహ్మదాబాద్‌లోని కుబేర్‌నగర్‌ప్రాంతం లో ఉంది. ఆలయ పూజారి మహేంద్రభాయ్ మినేకర్ ఆలయ ప్రాంగణంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. పూజారి రాసిన సూసైడ్ నోట్ లభించింది. ఆలయాన్ని కూల్చివేసేందుకు బిల్డర్లను వేధిస్తున్నారని అందులోపేర్కొన్నట్లు ప్రాథమిక వివరాలున్నాయి. ఆలయాన్ని కూల్చివేస్తామని బెదిరింపులు వస్తున్నాయని మరణించిన పూజారి కుమారుడు ఆరోపించారు. నాలుగేళ్లుగా బెదిరింపులు వస్తూనే ఉన్నాయని, బిల్డర్లు కార్పొరేషన్ అధికారులు మీ ఆలయాన్ని కూల్చివేస్తామని చెపుతున్నారని మీరు ఇక్కడ ఉండాలనుకుంటే ఉండండి మీరు ఆలయా ప్రాంగణాన్ని ఖాళీచేయండి అని బెదిరిస్తున్నారని కుమారుడు పోలీసులకు సాక్ష్యం ఇచ్చాడు. అంతేకాకుండా మేం మీకు ఆలయం ఇస్తాం. ఆలయంలోనే ఉండి మీరు విధులు నిర్వర్తించుకోండి అని చెపుతున్నారని, అయితే మానాన్న గారు మీరు ఆలయాన్ని కూల్చివేసేందుకు అంగీకిరంచమని చెప్పారని ఇది ఎంతో పురాతన ఆలయం అయినందున కూల్చివేయకూడదని చెప్పారన్నారు. ఆలయం కూల్చి ఇక్కడ గృహనిర్మాణప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు పూజారి కుమారుడు చెప్పాడు. పేదలకోసం మంచిపనే చేస్తున్నా కానీ ఆలయం కూడా ఆలోచించాలని, ఆలయానికి కూడా మంచి చేయాలని, మానాన్నను నిరంతరం హింసిస్తున్నారని అన్నారు. నిన్న కూడా అందరికీ ఫోన్‌చేసి మీకు ఒక వారం సమయం ఉందనిచెప్పారు. దయచేసి ఈ స్థలం ఇపుడు ఖాళీచేయండి మా ఏకైక డిమాండ్ ఆలయాన్ని పరిరక్షించేందుకు నాన్న చేపట్టిన కార్యాచరణ కొనసాగించాలని, ఆలయాన్ని యధాతథంగా ఉంచాలని పోలీసులకు విజ్ఞప్తిచేసారు. మరణించిన వ్యక్తి దేవాలయంలో మహంత్ అని ఆయన తండ్రికూడా ఇక్కడే ఉండేవారని ఆయన సమాధికూడా ఇక్కడే ఉందని, ఈ ఆలయం చెక్కుచెదరకుండా చూడాలని అక్కడి స్థానికులు చెపుతున్నారు.

# ఆర్మీ అధికారి, కొడుకుపై పోలీసుల దాడి

## 12 మందిని సస్పెండ్ చేసిన పంజాబ్ పోలీసులు



**చండీఘర్, మార్చి 17:** ఆర్మీలో కల్నల్‌స్థాయి అధికారి, ఆతడి కుమారుడిని పంజాబ్‌పోలీసులు దారుణంగా కొట్టారు. పాటియాలలో ఈనెల 14వ తేదీ పార్కింగ్ వివాదానికి సంబంధించి ఆర్మీ అధికారి, ఆతని కుమారుడిపై పోలీసులు విరుచుకుపడి తీవ్రంగా కొట్టారు. ఆర్మీ అధికారి మోచేయికి గాయం కావడంతో ఆపరేషన్ జరిగింది. ఆయన కుమారుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన ఆప్రాంత సిసిటివి ఫుటేజిలో రికార్డయింది. ఈసంఘటనకు సంబంధించి పంజాబ్ పోలీసులు 12 మంది అధికారులను సస్పెండ్ చేసారు. వీరిలోముగ్గురు ఇన్‌స్పెక్టర్లు కూడా ఉన్నారు. శాఖాపరమైన దర్యా ప్తునకు కూడా ఆదేశించారు. ఆర్మీకల్నల్ పుష్పిందర్‌భట్ ప్రస్తుతం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లో విధుల్లో ఉన్నారు. ఆతని కుమారుడిని తనను పాటియాలా పోలీసులు విపరీతంగా దాడిచేసి కొట్టారన్నారు. ప్రస్తుతం రాజేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డుపక్కన ఉన్న ఒక ఈటరీవద్ద బాత్ ఆతని కుమారుడు కొన్ని తినుబండారాల కొనుగోలుకోసం కారు ఆపి వెళ్లారు. అక్కడే ముగ్గురు పోలీసులు సివిల్ దుస్తుల్లో ఉన్నవారు కల్నల్‌ను కారును వెంటనే అక్కడినుంచి తీసేయాలని కోరారు. కారుతీస్తే మేం మా వాహనం పార్కుచేసుకుంటామని గదమాయించారు. అందుకు తీవ్ర అభ్యంతరం చెప్పడంతో ఆర్మీ అధికారి, ఆతని కుమారుడిపై దాడి చేసారు. పోలీసులు ముందు గుర్తుతెలీని వ్యక్తులుగా కేసు నమోదుచేసారు. ధాబా యజమాని సమాచారంతో కేసునమోదుచేసారు. అయితే కల్నల్ కుటుంబం మాత్రం పోలీసు అధికారులే ఈ దాడికి బాధ్యత వహించాలని డిమాండ చేసారు. ముందు వారే మాతో గొడవపడ్డారని, ఆసమయంలో వారు తాగినమత్తులో ఉన్నారని మాపై దాడికి దిగారని ఆరోపించారు. కల్నల్ భార్య జస్వీందర్‌భట్ తనభర్త, కుమారుడు తినడంకోసం వారు కారుబయటకు వచ్చాని, పోలీస్ సిబ్బంది అక్కడకు వచ్చి కారుతీసేయాలని గదమాయించారని, నాభర్త అడ్డుచెప్పడంతో వారిలో ఒకరు నాభర్తపై చేయిచేసుకున్నారని ఆ తర్వాత ఇద్దరిపైనా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని అన్నారు. బేస్‌బాల్ బ్యాట్లతో భర్త, కుమారుడిపై దాడిచేసారని, పదునైన ఆయుధాలుకూడా వారివద్ద ఉన్నాయని వారిదాడిలో తన భర్త మోచేయి ఎముక విరిగిందని కొడుకు తలపై బలమైన గాయం అయి దని ఆరోపించారు. సిసిటివి ఫుటేజి ఉన్నప్పటికీ పోలీసులు వివక్షతో వ్యవహరిస్తున్నారన్నారు. పాటియాలా ఎస్ఎస్‌పి నానక్‌సింగ్ 12 మంది పోలీసు సిబ్బంది, ఇన్‌స్పెక్టర్లు హారి బోపరాయ్, రోనీ సింగ్, హర్జిందర్‌ధిల్లాన్‌లు సస్పెండ్‌చేసినట్లు చెప్పారు. సమగ్ర దర్యాప్తుజరిపి బాధితులకు న్యాయంచేస్తామన్నరు. అలాగే సీనియర్ ఆర్మీ అధికారులు కూడా ఢిల్లీలో బాధితులున్న ఆసుపత్రికి వచ్చి పరిస్థితిని వాకబుచేసి వెళ్లారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకముందే పోలీసులు సస్పెండ్ చేస్తూ చర్యలు చేపట్టారు.

# కేంద్ర మాజీ మంత్రి దేవేంద్రప్రధాన్ కన్నుమూత



దేవేంద్రప్రధాన్ భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 17:** కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి కేంద్ర మాజీ మంత్రి దేవేంద్ర ప్రధాన్ కన్నుమూసారు. ప్రస్తుతం ఆయన వయసు 84. అనారోగ్యం కారణంగా సోమవారం కన్నుమూసారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలుపు తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం దేవేంద్రప్రధాన్ భౌతిక కాయానికి నివాళులర్పిం చారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఆయన కుటుంబ సభ్యులను ప్రధాని పరామర్శించారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో దేవేంద్ర ప్రధాన్ మంత్రిగా పనిచేసారు. ఒడిశా బిజెపి మాజీ అధ్యక్షుడుగా కూడా సేవలందించారు. ఆయన మృతిపట్ల ఒడిశా సీఎం మోహన్ చరణ్‌మాఝీ కూడా స్పందించారు. ఆ ప్రజానాయకుడని సమర్థుడైన పార్లమెంటేరియన్ అని కొనియాడారు. 1999 నుంచి 2001 వరకూ కేంద్ర రవాణా, వ్యవసాయ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిం చారని గుర్తుచేసారు. ప్రజాప్రతినిధిగా ఎంపిగా ఎన్నో సంక్షేమకార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.

## ఉపమాక వెంకన్న హుండీ ఆదాయం రూ. 29 లక్షల 57,600లు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా 29 లక్షల 57,600 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం సమకూరినట్లు టిటిడి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. జగన్ మోహన్ ఆచార్యులు సోమవారం సాయంత్రం తెలియజేశారు. 28 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరినట్లు ఆయన తెలియజేశారు. సోమవారం ఉదయం ఆలయంలో శ్రీవారి సేవకుల ద్వారా టిటిడి విజిలెన్స్ సిబ్బంది సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించడం జరిగిందని ఆయన చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదములు అమ్మకం ద్వారా ఐదు లక్షల రూపాయలు సమకూరినట్లు ఆయిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ, టెంపుల్ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో స్టీల్ ప్లాంట్ సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**స్టీల్ ప్లాంట్ సంక్షోభానికి గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాలే ముఖ్య కారణం**

**స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుంది**

**స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది**

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాత వార్త :

స్టీల్ ప్లాంట్ సమస్యలను అసెంబ్లీలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించారు. దేశంలో అత్యున్నత మైన స్టీల్ ప్లాంట్ ఈరోజు ఆర్థిక సంక్షోభంలో వుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అసెంబ్లీ లో ప్రస్తావించారు. ఈ ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలు వున్నప్పటికి, ముఖ్య కారణం గత ప్రభుత్వం అవలంబించిన విధానాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ , ఎంపీ లు, ఎమ్మెల్యేలు కృషి మరవలేనిదని అన్నారు. స్టీల్ ప్లాంట్ కు రూ .11440 కోట్లు నిధులు మంజూరు కావడానికి కృషి చేశారని, వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని , రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టీల్ ప్లాంట్ 2002 నుంచి 2014 ఎటువంటి ఇబ్బంది లేకుండా నడిచినటువంటి స్టీల్ ప్లాంట్ 2014 తర్వాత తీవ్ర సంక్షోభానికి గురైందినని , దీనికి కారణం ముడిసరుకు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు, మాంగనీస్ వంటి పలు విషయాల్లో సహకరిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సొంత గనులు కేటాయించక పోవడం, ఐరన్ ఓర్, కుకింగ్ కొల్ మేజర్ సమస్యగా వున్నప్పటికి స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు లేక పోవడం ఈ సంక్షోభానికి కారణం అని తెలిపారు . దేశంలో ఉన్న ప్రైవేటు ప్లాంట్లకు ప్రభుత్వం ఐరన్ ఓర్ గనులు కేటాయిస్తుందని , దురదృష్టవశాత్తు ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న స్టీల్ ప్లాంట్ కు కేటాయించకపోవడం ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ పై ఎన్నో పరిశ్రమలు ఆధారపడి ఉన్నాయని, స్టీల్ ప్లాంట్ పై విశాఖ ప్రజలుతో పాటు అనేకమంది ఆధారపడి ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి స్టీల్ ప్లాంట్ మనుగడ పై ప్రజలకు నమ్మకం కలిగిందని , రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా మరింత సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ సమాధానం ఇస్తూ ఈ నెల చివరలో స్టీల్ మినిస్ట్రీ సెక్రటరీ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కలిసి చర్చిస్తారని, కేంద్ర నిధులు తో మంజూరు సమయంలో విషయాలు కూలంకుషంగా ప్రస్తావించారు అని తెలిపారు. స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించుటకు ప్రయత్నం చేస్తున్నామని , స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాటు స్టీల్ ప్లాంట్ మరింత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి వివరించారు.

## చిన్న గుమ్ములూరు వద్ద..బస్సు బోల్తా



(7వ పేజీ నుంచి తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లిలో చికిత్స పొందుతున్న మహిళలను అదనపు ఎస్పీ దేవి ప్రసాద్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. లద్దు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించి వారు సూచించిన మేరకు సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వివంఆర్డీఏ హెల్త్ ఏరినాలో రూ.28.50లక్షలు, వివంఆర్డీఏ సెంట్రల్ పార్కులో రూ.8లక్షలు, వివంఆర్డీఏ పార్కులో రూ.40 లక్షల వ్యయంతో మౌళిక సదుపాయలు మెరుగుపరచటం, అదనపు సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. విశాఖ పరిసరాల్లోని తీర ప్రాంతం కోతకు గురి కాకుండా రూ.200 కోట్ల నిధుల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం, వివంఆర్డీఏ 90:10 నిష్పత్తితో చేపట్టే తీర ప్రాంత కోత నివారణ పథకం సంబంధించి డీపీఆర్ ని కేంద్ర ప్రభుయిత్వానికి సమర్పించామన్నారు ప్రభుత్వ ఆదేశానుసారం పనులుచేపడతామన్నారు. విశాఖలోని ఆర్కేబీచ్, పెదజాలారిపేట, సబ్ మెరైన్, మంగమారిపేట, భీమిలి ఇలా విజయనగరం వరకు గుర్తించిన 22 ప్రాంతాల్లో కోతకు గురి కాకుండా చర్యలు చేపడతామన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాదిలో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో విశాఖ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి పెరగకుండా ఉండేలా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ మాస్టర్ ప్లాన్ లో భాగంగా 15 అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించటం జరిగిందన్నారు. ఇప్పటికి వీటిలో మారికవలస రహదారి నిర్మాణం పూర్తైందని, మిగిలినవి జూన్-2026 వాటికి పూర్తి చేస్తామన్నారు. గతంలో రూపొందించిన వివంఆర్డీఏ బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) -2042పై అనేక ఫిర్యాదులు, అభ్యంతరాలు వస్తున్నాయని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ ని పారదర్శకంగా సవరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈ నెలాఖరిలోగా టెండర్లు ఖరారు చేసి, ప్రజాప్రతినిధులు, ప్రజల మంచి వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి, పూర్తి పారదర్శకంగా మాస్టర్ ప్లాన్ ని సవరించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇటీవల గ్రామీణ ప్రాంతంలోని 14 మండలాలు వివంఆర్డీఏ పరిధిలోకి వీలీనమయ్యాయని, వీటిని కూడా మాస్టర్ ప్లాన్ పరిధిలోకి తీసుకువస్తామన్నారు. వివంఆర్డీఏ పరిధిలో కొత్తగా ఏడు లేఅవుటులను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని, ఇవి గిడిజాల, తుంపాల, కాపులుప్పాడ, నిడిగట్టు తదితర ప్రాంతాల్లో ఈ లేఅవుట్లు తయారు చేసి, అమ్మకానికి పెడతామన్నారు.

## మండల స్థాయి సమన్వయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

(7వ పేజీ నుంచి తరువాయి)

ఈ బ్రిడ్జి కిందుగా వెడుతూ ఇనుప గడ్డర్ ను ఢీ కొనడం ఇది మొదటిసారి కాదు. గతంలో అడపా దడపా జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కువగా ఇక్కడ ప్రమాదాలు జరుగుతుండడం విశేషం. గతంలో క్వారీ లారీలు ఈ గడ్డర్ ను ఢీ కొనడం ప్రమాదాలు జరగడం తెలిసిందే. అయినప్పటికీ మైనింగ్, పోలీసు, రవాణాశాఖ అధికారులు ఈ ఓవర్ లోడ్ వాహనాలను నియంత్రించలేకపోయారు. క్వారీ యజమానుల నుంచి నెలవారీ నజరానాలు అందుతున్న కారణంగా హెవీ వెయిట్ లారీలను అధికారులు నియంత్రించడం లేదనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. సంఘటన జరిగిన రైల్వే అండర్ బ్రిడ్జి ని పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి కూటమి నాయకుల ఆగడాలకు ఇంతకంటే నిదర్శనం ఏమిటంటూ విమర్శలు చేశారు. తెల్లవారుజాము సమయంలోనే గోదావరి, గరీబ్ రథ్, విశాఖ వంటి తదితర రైళ్లు రాకపోకలు సాగించే సమయం. అదృష్టవశాత్తూ గూడ్స్ లోకో పైలట్ ముందుగానే గుర్తించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## మారుజాతి కలపతో వ్యాన్ స్వాధీనం




రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాత వార్త

రాజవొమ్మంగి అటవీశాఖ పరిధి మీదుగా ఏవిధమైన అనుమతి పత్రాలు లేకుండా ఐసర్ వ్యాన్ పై రవాణా చేస్తున్న మారుజాతి కలప ను తమ సిబ్బంది పట్టుకున్నట్లు రాజవొమ్మంగిఅటవీ క్షేత్రాధికారి ఉషారాణి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేశ్వరం మండలం పరిమితడక పట్టా భూముల్లో నరికిన మారుజాతి కలప సమీప జె. అన్నవరం గ్రామంలో గల ఇటుక బట్టీలకు వ్యాన్ లో తరలిస్తుండగా తనకు రాబడి సమాచారంతో సెక్షన్ ఆఫీసర్ బాలాజీ, బీట్ ఆఫీసర్ కలిపి తమ రేంజ్ పరిధిలో 15 తేదీ తెల్లవారుజామున పట్టుకుని రేంజ్ కార్యాలయంకు వ్యాన్ లో కలప తరలించామన్నారు. కలప రవాణా సమయంలో మర్రివీడు గ్రామానికి చెందిన రామకృష్ణ, పరిమితడక కు చెందిన అంజిబాబు పట్టుబడగా వారిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన కలప విలువ రూ. 45 వేలు అని ఉషారాణి అన్నారు. ఈకార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారి ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్ బాలాజీ, బీట్ ఆఫీసర్ ఈశ్వరికుమారి పాల్గొన్నారు.

## పరిశ్రమగా పెట్టితేన నిర్వహణ.

### ఆర్థిక స్వాలంబనకు మంచి మార్గం.

### ఏడిఆర్ డాక్టర్. ఆళ్ల అప్పలస్వామి.

చింతపల్లి మార్చి 17 ప్రభాతవార్త.



అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన రైతులు దానిక అనుబంధంగా వ్యవసాయా అనుబంధ పరిశ్రమగా పెట్టితేనే నిర్వహణ పెట్టుకోవచ్చు అని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానంలో సోమవారం నుంచి ఏడు రోజులపాటు పెట్టితేనే సాగుపై శాస్త్రీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులకు అడవులలో సహజసిద్ధంగా లభించే అడవి తేనెతోపాటు పెట్టితేనెను శాస్త్రీయ విధానాల ద్వారా ఉత్పత్తి చేయగలిగితే రైతులకు మంచి ఆదాయం లభిస్తుందన్నారు. తేనె పాడవని ఆహారమని, చాలా సంవత్సరాల పాటు దానిని నిలువ చేసుకునే అవకాశం ఉందన్నారు. తేనెకు మార్కెట్లో ఎప్పుడు గిరాకీ ఉంటుందన్నారు. రైతులు శాస్త్రీయ విధానాల ద్వారా పెట్టి తేనెను ఏ విధంగా తయారు చేసుకోవాలన్న దానిపై ఇస్తున్న శిక్షణను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కేడిఆర్ కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారిని పి.రోహిని, శాస్త్రవేత్తలు సందీప్ నాయక్ ,జోగారావు, చింతపల్లి జికే వీధి మండలాల రైతులు పాల్గొన్నారు.

## పి. హెచ్. సి. కి ఒక్కరే వైద్యులు




రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాత వార్త

జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు అందించడానికి ఇప్పటి వరకూ ఇద్దరు వైద్యులు కొనసాగారు. మహిళా వైద్యాధికారి డా. యామినిప్రియ పి. జి. చదువులు నిమిత్తం వెళ్లడంతో ఒకే వైద్యాధికారి ఉన్నారు. ప్రతీ రోజు 140 మంది రోగులు వైద్యసేవలకు వస్తుంటారు. .ఈప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 37 గ్రామాలకు చెందిన 15, 898 మంది జనాబా కు వైద్యసేవలు అందిం చ్చాల్సి ఉంది. ఆశ్రమపాఠశాలలు, ఎంపిపి, జిపిఎస్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలులో చిన్నారులకు వైద్య అందించాలి. రోజు వారీ రోగులు సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. రాజవొమ్మంగి, అడ్డతీగల, లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో రోగులు కూడా ఇక్కడ వైద్యసేవలకు వస్తుంటారు. రెండో వైద్యాధికారిని నియమించాలని గిరిజనులు కోరుతున్నారు.

## వంట చేయలేదని అన్నందుకు.. పురుగులు మందుతాగిన కుమార్తె మృతి

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాత వార్త

ఉపాధి పనులకు వెళ్లి వచ్చాం కనీసం వంట కూడా చేయకపోతే ఎలా అని కుమార్తెను అన్నందుకు గడ్డి మందు త్రాగగా వైద్యసేవలు పొందుతూ 17 తేదీ తెల్లవారు జామున కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు జడ్డంగి పోలీస్ స్టేషన్ అడిసినల్ ఎస్ఐ విజయకుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అమినాబాద్ పంచాయితీ ఏ. బి. కాలనీ గ్రామానికి చెందిన రావుల దాౖరాజు భార్యతో కలిసి 15 తేదీన ఉపాధి హామీ పనికి వెళ్లి వచ్చి కుమార్తె సంధ్యాన ప్రియ (19)సం. ను కనీసం వంట కూడా చేయకపోతే ఎలా అని అన్నందుకు అదే రోజు రాత్రి గడ్డి మందు త్రాగింది. మరుసటి రోజు ఆదివారం చర్చికి ప్రార్థనకు వెళ్లి అక్కడ వాంతులు చేసుకోగా, అందరూ అడగడంతో గడ్డిమందు త్రాగానని చెప్పడంతో కుటుంబీకులుతో బాటు అందరూ సంధ్యనప్రియను జడ్డంగి పి. హెచ్. సికి తీసుకొని వచ్చారు. డా. నాగార్జున పర్యవేక్షణ లో సిబ్బంది శిరీష, నాగలక్ష్మి లు ప్రాధమిక చికిత్స చేసి రిఫర్ చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ సంధ్యనప్రియ మరణించడంతో తండ్రి ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ బి. ఎన్. ఎస్. ఎస్. 194 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సిపిఎం వినతి



అరకులోయ, మార్చి 17, ప్రభాత వార్త :-

అరకులోయ మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్ర ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆ పార్టీ నాయకులు ఆరా తీస్తున్నారు . దీనిలో భాగంగా సోమవారం మండలంలోని పెదలబుడు, చినలబుడు పంచాయితీల్లో గుర్తించిన సమస్యల పై జిల్లా నాయకులు పొద్దు బాలదేవ్, మండల నాయకులు కిల్లో జగన్నాథ్, కొర్రా మగ్గన్న, కిల్లో ముకుంద్ లు అరకులోయ ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లోనూ, చినలబుడు సచివాలయం లోనూ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు అందజేశారు . పెదలబుడు, చినలబుడు పంచాయతీ పరిధిలో మంచినీరు, చెక్ డ్యామ్ లు , పిఎం జన్ మన్ హౌసింగ్, అంగన్వాడీభవనం, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, డ్రైనేజి, కల్వర్టు సమస్యల మీద అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు బాలదేవ్ విలేకరులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అరకులోయ మండల నాయకులు తాంగుల హరి, కిల్లో సహదేవ్ , ప్రకాష్ శరభగుడ, తాంగులగుడ గ్రామస్తులు కె.కేశవ, కె.చిట్టిబాబు, పి.కళ్యాణ్, బి.దయితరి, బి.ముకుందు, జె అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలను వ్రాసిన 458 మంది విద్యార్థులు



రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాత వార్త



సోమవారం ప్రారంబమైన పదో తరగతి తెలుగు పరీక్షకు నాలుగు కేంద్రాల్లో 461 మంది విద్యార్థులకు 458 మంది మాత్రమే పరీక్షలను వ్రాసినట్లు రాజవొమ్మంగి మండల విద్యాధికారి.. 2 టి. సూరయ్య రెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 156 మందికి 155 మంది, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 128 మంది 128 మంది, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 83 మందికి 83 మంది. విద్యార్థినులు హాజరై పరీక్షలను వ్రాసారన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 94 మందికి 92 మంది హాజరు అయ్యి, ఇద్దరు పరీక్షలను వ్రాయలేదన్నారు. రాజవొమ్మంగి జడ్పీ పరీక్ష కేంద్రం లో సిట్టింగ్ స్కాడ్ అధికారిగా ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రం లో తహసీల్దారు ఏ. సత్యనారాయణ, సింగంపల్లి లో యం. ఇ. ఓ టి. సూరయ్య రెడ్డి, జడ్డంగి పరీక్ష కేంద్రంలో సి. డి. పి. ఓ ఎల్ దేవమణి సిట్టింగ్ స్కాడ్ అధికారులు విధులు నిర్వహించినట్లు టి. సూరయ్యరెడ్డి వెల్లడించారు. నాలుగు కేంద్రాలు వద్ద త్రాగునీరు, వైద్య శిభిరాలు ఏర్పాటు జరిగిందన్నారు. రాజవొమ్మంగి సి. ఐ సన్యాసినాయుడు పరీక్ష కేంద్రాలు వద్ద బందోబస్తు విధులను పరిశీలించారు. విద్యార్థులు విలువైన పరీక్ష సమయంలో కేంద్రాలు వద్ద అలజడి ఎవరు చేసినా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి. ఐ. సన్యాసినాయుడు హెచ్చరించారు. రాజవొమ్మంగి బాలికొన్నత ఆశ్రమ పాఠశాల నుండి పదోతరగతి పరీక్షలు వ్రాయనున్న దివ్యాంగురాలు దేవికి సహకారంగా తొమ్మిదో తరగతి విద్యార్థికి పరీక్షలను వ్రాసినట్లు హెచ్. యం. నాగసుశీల తెలిపారు.

## మొదటిరోజు 10 పరీక్షలు ప్రశాంతం.

### 685 మంది విద్యార్థులకు 666మంది హాజరు.

### 19 మంది గైర్హాజరు.



చింతపల్లి మార్చి 17 ప్రభాతవార్త.

చింతపల్లి మండలంలోని మొదటిరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం మొదటి రోజు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మందికి శత శాతం హాజరయ్యారు. ఆశ్రమ బాలుర పాఠశాలలో 180 మంది విద్యార్థులకు 175 మంది, బాలికల ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థిని విద్యార్థులకు 161 మంది, బాలురు ఆశ్రమ పాఠశాల 2లో 155 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 150 మంది హాజరైనట్టు చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి పి. బి. వివి ప్రసాద్ తెలిపారు. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 685 మంది విద్యార్థిని విద్యార్థులకు 19 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాలేదని 666 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్టు ఆయన తెలిపారు. అలాగే దూరవిద్య ద్వారా 10పరీక్షలు రాస్తున్న వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు, బాలుర ఆశ్రమ పాఠశాల 1-10 మంది విద్యార్థులకు ఒకరు, బాలికల ఉన్నత పాఠశాల లో 26 మందికి ఇద్దరు, బాలుర ఉన్నత పాఠశాల 2 లో 12 మందికి ఒకరు చొప్పున పరీక్షలకు హాజరు కాలేదన్నారు. పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి పూర్తి పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్

అరకులోయ, మార్చి 17, ప్రభాతవార్త :-



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు సమక్షంలో విశాఖపట్నం కృష్ణ డిగ్రీ మరియు పీజీ అటానమస్ కళాశాలకు చెందిన డాక్టర్ జి విజయ్ ప్రతాప్, డాక్టర్ ఏం.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అకాడమిక్ ఆడిట్ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అకాడమిక్ అడ్వైసర్ లు ఇచ్చిన సలహాలు , సూచనలు కళాశాల అభివృద్ధికి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. సిబ్బంది యొక్క శ్రమ, నిబద్ధత వలన కళాశాలను ముందుకు వెళ్ళవచ్చునని తెలియజేశారు.



## అసెంబ్లీలో స్టీల్ ప్లాంట్ సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

స్టీల్ ప్లాంట్ సంక్షోభానికి గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాలే ముఖ్య కారణం

స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుంది

స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది

వివరాలు 6లో..

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

### వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాత వార్త :



ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాధన్ తో కలిసి సోమవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విఎంఆర్డిఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ , ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ ల ఆలోచనలకు అనుగుణంగా ఆర్థిక రాజధాని విశాఖ నగరాన్ని ఇటు పర్యాటకంగా, అటు వాణిజ్యపరంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలతో పని చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు, ప్రజల సహకారంతో వారందరి సలహాలు, సూచనలతో ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. మొదటిసారిగా విఎంఆర్డీఏలో ప్రజాదర్బార్ ని ప్రారంభించి, విఎంఆర్డీఏకు చెందిన సమస్యలను పరిష్కారదిశగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 122 వినతులు రాగా, వాటిలో 59ని పూర్తిస్థాయిలో పరిష్కరించామని, న్యాయపరధిలోకి వచ్చిన వాటిని తప్ప మిగిలినవి సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. న్యాయపరమైన అంశాలను మినహా శాఖాపరంగా తీసుకునే వాటిలో ఎలాంటి అలసత్వం లేకుండా చర్యలు తీసుకుంటూ, ప్రతీ 15 రోజులకు ఒకసారి ప్రజాదర్బారు కి వచ్చిన వినతులపై సమీక్షించటం జరుగుతోందన్నారు. ఏళ్ల తరబడి ఖాళీగా సిరిపురం విఎంఆర్డిఏ కార్యాలయానికి అభిముఖంగా ఉన్న స్థలంలో 'ది డెక్' పేరిట మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణం వేగవంతం చేశామని పేర్కొన్నారు. రూ.80కోట్ల వ్యయంతో నౌక నమూనాలో నిర్మించామని, ఇది ఉత్తరాంధ్రకు తలమానికంగా నిలుస్తుందని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఇందులో 1.90 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం, సుమారు 1.60లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్ స్థల సదుపాయం ఉందని, ఈ భవనం త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. విఎంఆర్డీఏ పరిధిలోని తీర ప్రాంత కోత నియంత్రించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతగా సుమారు 1.50 ఎకరాల విస్తీర్ణంలో 6 రకాలైన గంగరావి, రావి, కొబ్బరి, బాదం, పరుగుడు వంటి జాతులకు చెందిన 1200 మొక్కలను ధాన్ ఫౌండేషన్ సహకారంతో విఎంఆర్డీఏ పార్కు దరి తీరంలో నాటామని వివరించారు. వి ఎం ఆర్ డి ఏ కు చెందిన పార్కులకు వచ్చే సందర్శకులకు కనీస సదుపాయాల కల్పనలో భాగంగా రక్షిత తాగునీటిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దివిస్ యాజమాన్యం సహకారం తో కైలాసగిరి, సెంట్రల్ పార్కు, తెన్నేటి పార్కుల్లో ఒక్కొక్కటి రూ.16.50లక్షల వ్యయంతో రక్షిత తాగునీరు సదుపాయం కల్పించామని, త్వరలో సబ్ మెరైన్ మ్యూజియం, టియు-142 వద్ద కూడా రక్షిత తాగునీటి సదుపాయం అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. పర్యాటక కేంద్రమైన కైలాసగిరికి వచ్చే సందర్శలను మరింతగా ఆకర్షించేందుకు అడ్వంచర్ గేమ్ జోన్ అందుబాటులోకి తీసుకువచ్చి, రూ.2కోట్ల వ్యయంతో పిపిపి విధానంలో ఏర్పాటు చేసిన స్కై సైక్లింగ్, జిప్ లైనర్లు సందర్శకులను ఆకర్షిస్తున్నాయని వివరించారు. అలానే దేశంలోనే అతి పొడవైన గ్లాస్ వంతెన కూడా కైలాసగిరిపై త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. బీచ్ రోడ్డులో రూ.5 కోట్ల వ్యయంతో పర్యాటకులను మరింత ఆకర్షించేలా నేవీ సహకారంతో యుహెచ్ హెచ్ హెలికాప్టర్ మ్యూజియం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పరవాడ దరి ఫార్మా సిటిలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా అనకాపల్లి ప్రాంతంలోనే సుమారు 7 ఎకరాల స్థలంలో హెల్త్ సిటీ ఏర్పాటుకు ప్రతిపాదించామని, త్వరలోనే వీటికి సంబంధించిన వివరాలు అందిస్తామన్నారు. ఇటు గ్రామీణ, అటు ఏజెన్సీల నుంచి వచ్చే బాధితులకు అనకాపల్లి సమీపంలోనే నాణ్యమైన వైద్యం లభించాలన్నది ఈ హెల్త్ సిటి లక్ష్యమన్నారు. విఎంఆర్డీఏ పరిధిలోని ప్రాంతాల్లో సదుపాయాలు కల్పనలో భాగంగా అనకాపల్లి కొత్తూరు గ్రామం చెరువును మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో ఇక్కడ ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు ఉద్యానవనం, ఇతరత్రా సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. పారిశ్రామిక, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న విశాఖనగరం, పరిసరాల్లో మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో విశాఖ నగర పరిసరాల్లో పలు లేఅవుట్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పాలవలస, రఘుమండ, జియ్యన్నవలస, అడ్డూరు, గరివిడి వంటి ప్రాంతాల్లో మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఎన్టీఆర్ టౌన్ షిప్ పేరిట ఎం.ఐ.జి. ఇళ్ల స్థలాలను విక్రయిస్తున్నామన్నారు. విఎంఆర్డీఏకు చెందిన పార్కులను ఆయా నియోజకవర్గాల

తరువాయి 6లో..

### చిన్న గుమ్ములూరు వద్ద..

# బస్సు బోల్తా

### 28 మంది గాయాలు.! స్పందించిన హోంమంత్రి..

### మెరుగైన వైద్యం అందించండి: హోంమంత్రి "అనిత"



( నక్కపల్లి ,ప్రభాతవార్త)



ఎస్ రాయవరం మండలం చిన్న గుమ్ములూరు వద్ద ఒక ప్రైవేట్ కంపెనీకి కార్మికులను తీసుకెళ్తున్న బస్సు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది వివరాలు ఇలా ఉన్నాయి ఎస్. రాయవరం మండలం ధర్మవరం వద్ద ఉన్న రొయ్యల పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికులు సోమవారం తెల్లవారుజామున విధులకు హాజరయ్యేందుకు కోటఉరట్ల మండలం లింగాపురం గ్రామం నుంచి మొదలై వివిధ గ్రామాల నుంచి తీసుకు వెళ్లేందుకు కార్మికులను బస్ డ్రైవర్ ఎక్కించుకున్నాడు.! రొయ్యల పరిశ్రమకు మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉంటుండగా చిన్న గుమ్ములూరు వద్ద అదుపుతప్పి బస్సు బోల్తా పడింది బస్సులో ప్రయాణం చేస్తున్న 35 మంది మహిళా కార్మికులు ఒక్కసారిగా భయాందోళన గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సిఐ లద్దు రామకృష్ణ, ఎస్సై విభీషణరావులు సంఘటన స్థలానికి చేరుకొని బస్సులో ఉన్న వారిని బయటికి తీసి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళ కార్మికులు మారిసెట్టి భారతి, కోసూరి తులసి, చింతకాయల నూక రత్నం ,మారిసెట్టి హేమ , హనుమంత లక్ష్మి , ఎర్రంశెట్టి మంగ, చింతల సాయిలక్ష్మి, సంతోషి, చిన్నంశెట్టి వరలక్ష్మి, సమ్మరి మహాలక్ష్మి, చిన్నంశెట్టి మణి, స్వాతి, కొర్ర వరలక్ష్మి, భీమరాజు కుమారి, షేక్ , కంటే వరలక్ష్మి, పేర్ల లక్ష్మి, దారాల జయమ్మ, కొమరు వీరలక్ష్మి, పంపోజో పావని, సిర్యాంపల్లి దుర్గా భవాని, అయ్యంకి నానాజీ, కాంద్రకోట నాగమణి, కంద్రకూట దేవి, కంటే పార్వతి, చంటమ్మ, బోడెపు. సంధ్యా, రాజపతి,. హిమబిందు, కుమారి, కొన్న బత్తుల స్వాతి, షేక్ ఆయేష్, మోటూరి నారాయణమ్మ, మానేపల్లి సత్యవతి లు గాయపడ్డారు. వీరిలో తీవ్రంగా గాయపడిన వారిని అనకాపల్లి ఉషా ప్రేమ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సమాచారం అందజేసి నక్కపల్లి ఆసుపత్రిలో వైద్యం అందించాలని, అవసరమైన వారికి ఇతర ఆసుపత్రికి పంపించాలని సూచించారు. ఆ మేరకు స్పందించిన నాయకులు హుటాహుటిన అనకాపల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకొని గాయపడినవారిని పరామర్శించి ప్రమాద పరిస్థితులను

తరువాయి 6లో..

### మండల స్థాయి సమన్వయ కమిటీలు

# పనితీరును వేగవంతం చేయాలి

### ప్రత్యేక అధికారులు ప్రతి ఒక్కరూ ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, మార్చి 17, ప్రభాత వార్త :

ప్రత్యేక అధికారులు స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుకు ఒక గ్రామం చొప్పున దత్తతీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టం విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి సమన్వయ కమిటీలు, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా అమలుపై నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మండల స్థాయి సమన్వయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలని తెలిపారు. కమిటీ సమావేశాలపై ప్రతి వారం సమీక్ష చేయాలని, నివేదికను అందజేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, గ్రామాలలో పరిశుభ్రతపై రానున్న మూడు వారాలలో ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పర్యవేక్షణ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా మార్చాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలుకు కృషిచేయాలని తెలిపారు. అచ్చుతాపురం మండలం ఎం.జగన్నాధపురం గ్రామాన్ని జిల్లా కలెక్టరు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా పై ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమం అమలుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేదం పూర్తిగా అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నిషేదం ఇంటి నుండే ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో కాలువలు పూడిక తీయాలని, మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా కాలువల అనుసంధానం చేయాలని, మురుగునీరు మంచినీటి వనరులలో కలువకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి చెత్తను వేరుచేసేలా తడిచెత్త, పొడిచెత్తలకు డస్ట్ బిన్ పద్ధతి అమలు చేయాలని, తడిచెత్తను గ్రామంలోనే వినియోగించుకోవడానికి, పొడిచెత్తను వేరుచేయడానికి గ్రామాలలో గల సంపద సృష్టి కేంద్రాలను వినియోగించాలని తెలిపారు. మునిసిపాలిటీల పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రత్యేక అధికారులు గ్రామ సందర్శన చేయునపుడు సచివాలయాలను తనిఖీచేయాలని, గ్రామంలో అమలవుచున్న ప్రభుత్వ పథకాలు, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలును పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి,

తరువాయి 6లో..

### అనకాపల్లిలో త్రుటిలో తప్పిన

# భారీ ప్రమాదం

### రైల్వే ట్రాక్ గడ్డర్ ను ఢీ కొట్టిన లారీ

### కదిలిపోయిన రైలు పట్టాలు

### గూడ్స్ డ్రైవర్ అప్రమత్తతో తొలగిన ముప్పు

అనకాపల్లి, మార్చి 17, ప్రభాత వార్త :



అనకాపల్లిలో క్వారీ లారీల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. సోమవారం తెల్లవారుజామున గూడ్స్ రైలు డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకుంటే వందలాది రైలు ప్రయాణీకుల ప్రాణాలకు



ముప్పు ఏర్పడి ఉండేది. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పెద్ద పెద్ద బండల లోడ్ తో హెవీ వెహికల్ ఒకటి చోడవరం రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాల వంతెన రక్షణకు ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్ ను ఢీ కొంది. క్వారీ లారీ లో అతి పెద్ద బండరాళ్లు ఉన్నాయి. దీంతో ఈ తాకిడికి వంతెన పైనున్న రైలు పట్టాలు జరిగిపోయాయి. అదే సమయంలో అతి నెమ్మదిగా వెడుతున్న గూడ్స్ డ్రైవర్ పట్టాలు అస్తవ్యస్తంగా ఉన్న విషయం గ్రహించి ట్రైన్ ను నిలిపి వేసాడు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. తెల్లవారుజామున జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నిత్యం ఈ అండర్ బ్రిడ్జి కింద నుంచి వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. క్వారీ లారీలు

తరువాయి 6లో..

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పందలపాక పంచాయితి బాకురుపాలెం గ్రామానికి చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పల్లికల రమేష్ (26) అనే యువకుడికి గాజువాక సింధియా ప్రాంతానికి చెందిన భారతి అనే మహిళతో వివాహమైంది. వారికి రెండేళ్ల వయసు గల బాబు ఉన్నాడు. కాగా మద్యానికి బానిసైన రమేష్ తరచూ ఇంట్లో వారితో గొడవ పడేవాడు. ఇదిలా ఉండగా తన తండ్రి తో గొడవ పడిన రమేష్ ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న కల్లాలు వద్దకు వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సంఘటన చూసిన అతని చిన్నాన్న ఉరికి వేలాడుతున్న రమేష్ ను కిందకి దింపేసరికి అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడు భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ వాసు నాయుడు కేసు నమోదు చేసి మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదంలో సరుగుడు తోట దగ్ధం

ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త



ఆనందపురం మండలం గిడిజాల పంచాయితి వేమగొట్టిపాలెంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సరుగుడు తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన కొత్తలెంక భూలోక, కొత్తలెంక దేముడు ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగు చేసుకొని సరుగుడు తోటలు పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు తోటకు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలి పోయింది. అగ్ని మాపక శకటం వచ్చి ప్రమాదం మరింత పెద్దది కాకుండా నివారించింది. ఈ సంఘటనలో సుమారు రూ.2 లక్షలు విలువైన తోట దగ్ధం కావడంతో తమకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## తల్లితండ్రులు చిన్నారులను సన్మార్గంలో నడిపించాలి

జగదాంబ, మార్చి 17, ప్రభాతవార్త



తల్లితండ్రులు చిన్నారులను సన్మార్గంలో నడిపించాలని, చిన్నారులను సమాజ సేవకు అంకితం చేయాలని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పేర్కొన్నారు. సర్వశక్తుని ప్రార్ధన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే దైవ భక్తిని అలవాటు చేయాలన్నారు. సర్వశక్తుని ప్రార్ధనా మందిరంకు అహుజా కంపెనీ ఆడియో సౌండ్ సిస్టం అందించారు. బొల్లవరపు ఇవాన్ శామ్యూల్ జన్మదిన వేడుకను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రూతమ్మ, బొల్లవరపు ప్రభు, ఆశలత, అహరోనిక, బొల్లవరపు లక్ష్మి సంఘ సభ్యులు,పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ -ఏపిఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

జగదాంబ, మార్చి 17, ప్రభాతవార్త



నగరంలోని కె.ఆర్.ఎం. కోలనీలో గల అంగన్వాడీ కేంద్రంను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసి ఆర్) సభ్యులు గొండు సీతారాం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ వర్కర్ సుబ్బలక్ష్మి నుండి పిల్లల సమాచారాన్ని రాబట్టారు. తక్కువ ఎత్తు, బరువు ఉన్న పిల్లలకు ఎటువంటి పౌష్టికాహార చర్యలు చేపడుతున్నారు. గత ఏడాదిలో ఉన్న మొత్తం పిల్లల్లో ఆడ, మగ పిల్లల సంఖ్య ఎంత, గర్భిణీలు, బాలింతలు ఎంతమంది, వారికి పౌష్టికాహార రూపంలో ప్రభుత్వం అందిస్తున్న పదార్థాలు ఏ ప్రాతిపదికన అందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంతమంది పిల్లలు పాఠశాలల్లో చేర్పేందుకు చర్యలు చేపడుతున్నారు. అలాగే స్టాక్, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు, బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ ఎలా జరుగుతుందో నిశితంగా పరిశీలించారు. సూపర్ వైజర్,చైల్డ్ డెవలప్మెంట్ ప్రొజెక్ట్ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులు ఎన్ని రోజులకోసారి కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో తనిఖీ చేస్తున్నారని ప్రశ్నించారు. సీతారాం మాట్లాడుతూ ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేసినట్టు సీతారాం తెలిపారు.

## జీవీఎంసిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిపాలన విధానము, ప్రాజెక్టులు, చాలా అద్భుతంగా ఉన్నాయని జీవీఎంసీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌ల గ్రూప్ లీడర్ రక్షన్ పాంట్ మారక్ పేర్కొన్నారు. సోమవారం మధ్యప్రదేశ్, సిక్కిం, గుజరాత్, మేఘాలయ మొదలైన రాష్ట్రాల నుండి 126వ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ గ్రూప్ – 05 సివిల్ సర్వీసెస్ నుండి ఐఏఎస్ లోనికి పదోన్నతి పై వచ్చిన 19 మంది ట్రైనీ ఐఏఎస్‌లకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ యంత్రాంగం చేపడుతున్న పరిపాలన, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై ఆయా శాఖ అధికారులు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ యంత్రాంగం పరిపాలన, విధివిధానాలు , అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పలు ప్రాజెక్టులపై ఆయా విభాగాధిపతులు శిక్షణ కొరకు వచ్చిన ఐఏఎస్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా జీవీఎంసీ చేపడుతున్న పలు ప్రాజెక్టులు, ప్రజలకు అందించే తాగునీరు, మురుగు నీటి శుద్ధి కర్మాగారం, పార్కులు, వ్యర్థాలు నుండి విద్యుత్తు, ఎరువు, బ్రిక్స్ తయారీ విధానం, బస్ బె, వీధి దీపాల నిర్వహణ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, ఫ్లోటింగ్ సోలార్ సిస్టం, ఇండోర్ – ఔట్డోర్ స్టేడియంలు, పారిశుద్ధ్యం నిర్వహణ ,క్లాప్ వాహనాల ద్వారా చెత్త సేకరణ, రాత్రి పారిశుధ్యం, మొక్కల నిర్వహణ, పార్కులు, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ, యు సి డి మొదలైనవి ఆయా శాఖ ఆధిపతులు క్లుప్తంగా వివరించారు. అనంతరం ట్రైనీ ఐఏఎస్ గ్రూప్ లీడర్ జీవీఎంసీ చేపడుతున్న పరిపాలన సంక్షేమం ప్రాజెక్టులు చాలా బాగున్నాయి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉన్నాయని ప్రశంసిస్తూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, డిపిఓ ఫణి రామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, రాజేంద్ర కృష్ణ, వ్యయ పరిశీలకులు సి.వాసుదేవరెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు ఏడుకొండలు, డిసిపి హరిదాసు, చార్టెడ్ అకౌంటెంట్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో "కోర్ట్" స్టేట్ - ఎ నోబడీ' చిత్ర యూనిట్ సందడి..

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



విశాఖలో కోర్ట్ చిత్ర యూనిట్ సందడి చేశారు. ఈ సందర్భంగా మంగపతిగా మెయిన్ రోల్ చేసిన శివాజీ, లాయర్ పాత్రలో నటించిన ప్రియదర్శి పులికొండ, హీరో హీరోయిన్లు హర్ష రోషన్, శ్రీదేవి, విశిక నగరంలో హోటల్ దశపల్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ సీతమ్మ పేట, గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థిగా చదివిన రామ్ జగదీష్ రాసి,దర్శకత్వం వహించిన ఈ కథ తెలుగు చలనచిత్ర ప్రేక్షకులు ఎంతగానో ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాని సహా ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ సినిమాను ఎంతో అద్భుతంగా తెరకెక్కిందన్నారు,చట్టంపై అవగాహన కల్పిస్తూ, నేటి యువత తప్పుడు దారిలో నడిచే ముందు వారు ఏం తప్పు చేస్తున్నారో వారికి అర్థమయ్యే విధంగా చిత్రం లోపల అంశాలు తెరకెక్కించడం జరిగిందన్నారు. ఈ చిత్రం సమాజానికి ఓ మంచి సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ చిత్రం నిజజీవితనికి దగ్గరగా ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. ప్రభుత్వం పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తున్నప్పటికి, చిత్రం ద్వారా ప్రజల్లో తీసుకెళ్లడం అనేది తమ చిత్రం ద్వారా జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విడుదలైన మూడు రోజుల్లోనే రికార్డ్ స్థాయిలో కలెక్షన్స్ రావడం చిత్ర విజయానికి నిదర్శనమన్నారు. సోమవారం విశాఖలో పలు థియేటర్లో ప్రేక్షకులని స్వయంగా కలవనున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రంలో సాయికుమార్ హర్షవర్ధన్, రోహిణి మొల్లేటి రాజశేఖర్, సురభి ప్రభావతి,విశాఖ కీర్తి ప్రముఖ పాత్రలు పోషించారని వెల్లడించారు. నాని సహా ప్రొడ్యూసర్‌గా ముందుకు వచ్చి నడిపించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్ అధినేత విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

కసింకోట, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని సోమవారం జరిగిన పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని కసింకోట డిపి ఎన్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 191 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 190 మంది సోమవారం పరీక్షలకు హాజరయ్యారు. సెయింట్ జాన్ స్కూల్లో 153 మందికి గాను 152 మంది విద్యార్థులు, కసింకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 229 మంది విద్యార్థులకు గాను 229 మంది విద్యార్థులు, కన్నూరు పాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 118 మందికి గాను 117 మంది, తాళ్లపాలెం గురుకుల పాఠశాలలో 146 మందికి గాను 145 మంది విద్యార్థులు, తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 109 మందికి గాను, 19 మంది విద్యార్థులు, నర్సంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మందికి గాను 125 మంది పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారులు కెవి సురేష్, కేఎస్ఎన్ మూర్తి తెలిపారు

## ఘనంగా ముగిసిన ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠామహోత్సవాలు

పద్మనాభం, మార్చి 17,ప్రభాతవార్త



మండలంలో లింగన్నపేట గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలు సోమవారం గ్రామ నాయకుడు పైల శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పి.నారాయణరావు దంపతులు, అర్చకులు సూర్య నారాయణలు వేదమంత్రాలతో ఎక్కడా లేని విధంగా రాతి విగ్రవాన్ని ఉదయం పది గంటలకు ప్రతిష్టించారు.ఈ ఆలయాన్ని భక్తుల విరాళాలు సుమారు నలబై లక్షలతో ఉత్సవ కమిటీ నిర్మించింది. అయితే ఎమ్మెల్యే గంటా కుమారుడు రవితేజ, జనసేన ఇనచార్జి పి.సందీప్ సందర్శించి స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. అలాగే సుమారు ఆరువేల మందికి బారీ అన్నసమారాధన చేసారు. రామనామంతో గ్రామం హోరెత్తింది.ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు రమణ,నాయకులు దాము,లీలావతి, ప్రసాదు, నాగు, జనసేన అధ్యక్షుడు రామస్వామినాయుడు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

పద్మనాభం, మార్చి 17, ప్రభాతవార్త



మండలంలో రెడ్డపల్లి, మద్దిగామం, పద్మనాభం ఆర్.వి. పురం గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరిక్షా కేంద్రాలలో పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఎనిమిది గంటలకే విద్యార్థులు పరిక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను విదించారు. అలాగే కేంద్రాలు వద్ద మంచినీరు, వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు. అయితే 711 మంది విద్యార్థులకు ఒకరు హాజరు కాకపోగా 710 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ పి.రమణ చెప్పారు.

## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలి

### హెూటల్స్, బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి -ద్వారక ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి

ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మెలగాలని, మీ నిర్వహణలో నడుస్తున్న బార్లు అండ్ రెస్టారెంట్లు, హెూటల్స్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ద్వారక ఏసీపీ అన్నెపు నరసింహ మూర్తి అన్నారు. ఈ మేరకు సోమవారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు మేరకు పెద గదిలి ప్రాంతంలో ఉన్న ఎర్ని దుర్గామాంబ ఫంక్షన్ హాల్లో శాంతిభద్రతల సిఐ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో హెూటల్స్ బార్ అండ్ రెస్టారెంట్లు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మీ హెూటల్స్‌లో రూములు ఇచ్చేటప్పుడు వారి వద్ద నుండి తప్పనిసరిగా వివరాలు సేకరించాలని, అదేవిధంగా మీ హెూటల్స్‌కి వచ్చిన వారు పై అనుమానం ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఎవరు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని నేరాలు నియంత్రించడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ద్వారకా స్టేషన్ సీ.ఐ డి.వెంకటరమణ ఆరిలోవ ఎస్సై పి.డీ. బి.శంకర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 22వ తేదీలోపు బి.సి.కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

పద్మనాభం, మార్చి 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న బి.సి.కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 22వ తేదీలోపు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఎండిఒ.ఎం. విజయ కుమార్ చెప్పారు. బి.సి.కార్పొ రేషన్‌కి ఎనభై, ఈబిసికి నాలుగు, పేద బ్రాహ్మణులకు నాలుగు, కమ్మ కార్పొరేషనకి రెండు, రెడ్డి కార్పొరేషనకి మూడు, వైశ్యలకు ఒకటి, కాపు కార్పొరేషనకి 15, జనరిక్ మందులషాపుకి మూడు విధంగా కేటాయించిన లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణం నకు అడ్డు తగిలితే ప్రజలు క్షమించరు



గాజువాక, మార్చి 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణమండపంకి జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ శివప్రసాద్ మోకాలు అడ్డు వేస్తున్నారని వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఆరోపణలు వ్యక్తం చేశారు. తుంగ్లాం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి మాట్లాడుతూ 1985 నుండి టిడిపి పార్టీలో కొనసాగుతున్నాని, రెండుసార్లు కౌన్సిలర్‌గా, రెండు సార్లు కార్పొరేటర్‌గా టిడిపి నుండి గెలిచి తెలుగుదేశం పార్టీకి అనేక సేవలు చేశానని కాకి గోవింద రెడ్డి అన్నారు. ఈ మధ్య కాలంలో టిడిపిలో చేరిన కొందరు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి తనకి మధ్య చిచ్చు రేపుతున్నారని ఆయన ఆరోపించారు. ఆంధ్ర యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్ ప్రొఫెసర్ ఇచ్చినటు వంటి నివేదిక ఆధారంగా తుంగ్లాం గ్రామంలో కళ్యాణ మండపం నిర్మిస్తే కొందరు వైసీపీ నేతలు టిడిపి కండువా ముసుగు వేసుకొని చలామణి అవుతున్న వ్యక్తులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి తప్పుడు సమాచారం అందిస్తున్నారని కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఆరోపించారు. వార్డులో అనేక అభివృద్ధి పనులు చేసిన నాపై అవాస్తవ ఆరోపణలు చేయడం అన్యాయమని ఈ విషయంపై నేను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వద్ద ప్రస్తావన తీసుకువస్తానని, పసుపు కండువా ముసుగు వేసుకొని టిడిపికి మచ్చ తెచ్చే విధంగా వార్డులో ప్రయత్నిస్తున్న కొందరిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంలో చీఫ్ ఇంజనీర్ శివప్రసాద్‌పై అనేక ఆరోపణలు చేస్తూ, ఆయన అనేక అవినీతి పనులకు అడ్డాగా మారారని ఆయనపై సమగ్ర విచారణ జరిపించాలని 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తుంగ్లాం ప్రజలకు ఎంతో అవసరమైన కళ్యాణ మండపం నిర్మాణానికి పల్లా సహాయ సహకారాలు అందించి నిర్మాణం పూర్తి అయి నట్లు తుంగ్లాం ప్రజల తరపున కోరుతున్నానని, అలాగే అడ్డు కట్ట వేస్తున్న చీఫ్ ఇంజనీర్ శివప్రసాద్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మీడియా సమావేశంలో వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు,పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు..ముగ్గురు గైర్హాజరు

ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలు తొలిరోజు కావడంతో తల్లిదండ్రులు, సన్నిహితులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మండలం లోని ఆనం దపురం హైస్కూల్‌లో ఎ,బి కేంద్రాల తో పాటు బోయిపాలెం, సొంథ్యాం, పెద్ది పాలెం నారాయణ హైస్కూల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. అయిదు కేంద్రాలలో 1109 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా బోయిపాలెం కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలు వద్ద సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించారు.

## రైల్వే ట్రాక్‌ను ఢీకొన్న క్వారీ లారీకు లక్ష రూపాయలు జరిమానా

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

సోమవారం తెల్లవారుజామున పట్టణంలోని విజయరామరాజు పేట అండర్ బ్రిడ్జి వద్ద మార్టూరు నుండి అనకాపల్లి పట్నం వైపుగా రాళ్లతో వస్తున్న క్వారీ లారీ నిర్లక్ష్యంగా వెళ్ళి రైల్వే ట్రాక్‌ను ఢీకొనడంతో ట్రాక్ దెబ్బతిన్న ఘటనపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్రంగా స్పందించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ సంబంధిత లారీని అదుపులోకి తీసుకుని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా రూ.1,01,730 జరిమానా విధించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అధిక లోడుతో ప్రయాణించే లారీ యజమానులను పిలిపించి, ప్రమాదాలకు కారణమైన, నిర్లక్ష్యంగా లారీలు నడిపిన డ్రైవర్లకు హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీ లారీలు, గూడ్స్ లారీలు పై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా, లారీ యజమానులు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి రవాణా నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు గురించి అవగాహన కల్పించనున్నారు. అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, రవాణా నిబంధనలు పాటించాలని సూచిస్తోంది. నిబంధనలను ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జీవో నంబర్ 30 పేదల పాలిట వరం

గాజువాక, మార్చి 17, ప్రభాతవార్త



గాజువాక మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తోట శ్రీవల్లికి సోమవారం జీవో నెంబరు 30 ద్వారా పేదల ఇల్ల స్థలాలకు పట్టాలు మం జూరు చేయాలని కోరుతూ బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో ఎన్నో యేళ్ళ నుండి నివసిస్తున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వడం కోసం జీవో నంబర్ 30 జనవరి నెలలో ప్రభుత్వం జారీ చేసిందని అన్నారు. దీని ప్రకారం 150 చ.గ వరకు పేదలకు ఉచితంగా సంబందిత అధికారులు పట్టాలు ఇస్తారని అన్నారు. అందులో భాగంగా పాతకర్నవానిపాలెం గ్రామంలో గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కరణం రామకృష్ణ అతని భార్య భారతి పేరు మీద వారి ఇంటి స్థలానికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. జీవో నం బరు 30 పేదల పాలిట వరమని అన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సియం చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## తునివలస గ్రామ దేవత బంగారమ్మతల్లి అనుపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



పద్మనాభం, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలో తునివలస గ్రామంలో విజయనగరం, పద్మనాభం రోడ్డు సమీపంలో కొలువు దీరిన బంగారమ్మతల్లి గ్రామ దేవత అనుపోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సర్పంచ్ సుంర పైడిరాజు చెప్పారు. ఈ నెల 18న అమ్మవారి అనుపోత్సవం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా అమ్మవారిని సందర్శించుకోవడానికి రానున్న భక్తులు సౌకర్యార్థం ఆలయం వద్ద బారికేడ్లును ఏర్పాటు చేశారు. అలాగే ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారన్నారు.

## చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతల డిమాండ్ -విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడుగా నరసింగరావు

విశాఖపట్నం,మార్చి 17, ప్రభాతవార్త



చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరలరావు అన్నారు. ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడిగా నక్కెళ్ళ నరసింగరావు పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వర రావు, మాట్లాడుతూ, దేశ జనాభాలో 60 శాతం బీసీ ప్రజలు వున్నారని గుర్తు చేశారు. చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ బిల్లు, మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు. బీసీ ఉద్యోగుల కోటాలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో మంత్రిత్వ శాఖ ద్వారా నిధులు ఇవ్వాలనీ కోరారు. ఈ మేరకు గ్రామ స్థాయి నుంచి డిల్లి వరకు ఉద్యమాలు చేపట్టాం అని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికలు నిమిత్తం హామీ ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తున్నారు అని తెలిపారు. బీసీలకు ప్రభుత్వ పక్కా ఇళ్లు కూడా కేటాయించాలని కోరాం అన్నారు. అలాగే, అన్ని జిల్లాల్లో బీసీ భవన్‌లు నిర్మిస్తామని మంత్రులు హామీ ఇచ్చారని చెప్పారు. విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడు నక్కెళ్ళ నరసింగరావు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి, ఈ పదవి అప్పగించిన జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర రావు యాదవ్, మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మలకు ధన్య వాదాలు తెలిపారు. నామినేటెడ్ పదవులలో బీసీలకు 35 శాతం నుంచి 50 శాతానికి పెంచడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ మాట్లాడుతూ 400 మంది సంఘంలో చేరడానికి ముందుకు రావడం సంతోషకరం అన్నారు. సంఘం ద్వారా గ్రామ స్థాయి నుంచి డిల్లి వరకు ఎందరో ప్రజా ప్రతినిధులు తయారు అయ్యారని చెప్పారు. ఉద్యమాల వల్లనే ప్రభుత్వాలు బీసీలకు మేలు చేస్తున్నాయి అన్నారు. బీసీల సమస్యలు ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి తీసుకు వెళ్ళాం అన్నారు. అన్ని నియోజక వర్గంలలో బీసీ సంఘం కమిటీలు వేస్తాం అన్నారు. రాష్ట్ర యువజన అధ్యక్షుడు డబ్బీరు కుమార స్వామి మాట్లాడుతూ, త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా యువజన విభాగం బలోపేతం చేస్తూ, బీసీల సమైక్యత కోసం యువత ముందుకు రావాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తాను అన్నారు. కార్యక్రమంలో పల్లా మహేష్, గుండిబోయన రవి, బొమ్మడి ఎల్లజి, విశాఖ అష్టలక్ష్మీ, వారణాసి అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో తొలిసారి తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ సర్కార్ ఐదేళ్ల పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారుల నడ్డీ విరిస్తే అధికారం చేపట్టిన 9 నెలల్లోనే కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాల నుంచి ప్రజలకు ఊరట కల్పించింది. పలు డిస్కంల పరిధిలో 1059 కోట్ల రూపాయల వరకు ట్రూడౌన్‌ను ఏపీ ట్రాన్స్‌కో ప్రకటించిందని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు. గత ఐదేళ్ళ విద్యుత్ ఛార్జీలను ఎలా పెంచాలనే వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆలోచించిందని, ఏటా ఏదో ఒక పేరుతో ఛార్జీల భారాన్ని వినియోగదారులపై మోపిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఛార్జీలను ఎలా తగ్గించాలన్న ఆలోచన తొలిసారి చేసిందని, 2019-24 మధ్య నాలుగో నియంత్రిత వ్యవధిలో 1,059.75 కోట్ల రూపాయల ట్రూడౌన్‌ను ఏపీ ట్రాన్స్‌కో ప్రకటించడం హర్షణీయమని నాగ జగదీష్ అన్నారు. ఐదేళ్ల తర్వాత ట్రూడౌన్ పేరు ప్రజలకు వినపడిందని, గత వైసీపీ ప్రభుత్వం ట్రూఅప్, ఎఫ్‌పీపీ సీఏ పేర్లనే పరిచయం చేసిందని, విద్యుత్ కేటాయింపుల ఆధారంగా ట్రూడౌన్ మొత్తాన్ని ఈపీడీసీఎల్ రూ.383.84 కోట్లు, ఎస్పీడీసీఎల్ రూ.428.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ.247.35 కోట్ల చొప్పున సర్దుబాటు చేయాలని కమిషన్ నిర్ణయించిందని నాగ జగదీష్ అన్నారు. ఆ మొత్తాన్ని వినియోగ దారుల బిల్లులో సర్దుబాటు చేస్తారా అనే దానిపై కమిషన్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, నాలుగో నియంత్రిత వ్యవధిలో పెట్టుబడి వ్యయం కింద వివిధ అభివృద్ధి పనులకు ఏపీఈఆర్సీ అనుమతించిన ఖర్చు వాస్తవ ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని ట్రూడౌన్ కింద సర్దుబాటు చేసేందుకు ట్రాన్స్‌కో ప్రతిపాదించిందని, కొవిడ్ కారణంగా 2020 మార్చి నుంచి రెండేళ్ల పాటు లాక్‌డౌన్, కూలీలు సరిగా దొరక్క అభివృద్ధి పనులు చేయలేదని దీంతో ఇచ్చిన నిధులు మిగిలాయని, ఖాతాల సర్దుబాటు కింద ఆ మొత్తాన్ని డిస్కంలకు బదిలీ చేసేందుకు కమిషన్ అనుమతి కోరుతూ ట్రాన్స్‌కో పిటిషన్ దాఖలు చేసిందని, ఇదే కాలానికి డిస్కంల ప్రతిపాదనలపైనా కసరత్తు చేస్తున్నారని, ఈపీడీసీఎల్ 240 కోట్ల రూపాయల ట్రూడౌన్ ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఉందని, సీపీడీసీఎల్ నుంచి కూడా రూ.400 కోట్ల వరకు ట్రూడౌన్ వచ్చే అవకాశం ఉందని అంచన వేస్తున్నారని, ఎస్పీడీసీఎల్ లెక్కలు ఇంకా తేలాల్సి ఉందని, డిస్కంల ప్రతిపాదనలపై అధికారులు పరిశీలిస్తున్నారని త్వరలో ప్రకటన వస్తుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ట్రూఅప్ అంటే: ఏపీఈఆర్సీ అనుమతించిన మొత్తం కంటే వాస్తవ ఖర్చు అదనంగా చేస్తే దాన్ని లెక్కించి ట్రూఅప్ కింద విద్యుత్ సంస్థలు వసూలు చేస్తాయని, ట్రూడౌన్ అంటే: కమిషన్ అనుమతించిన మొత్తం కంటే వాస్తవ ఖర్చు తక్కువగా ఉంటే ఆ మిగులు మొత్తాన్ని వినియోగ దారులకు సర్దుబాటు చేస్తాయి. ఆ మేరకు వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తం ఏదోల తగ్గించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నాగ జగదీష్ అన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

పాయకరావుపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త



శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండంగి మండలంలో ఉన్న 12 గవర్నమెంట్ హైస్కూల్స్ అద్దరిపేట, పైడికొండ, దానవాయిపేట, గడ్డిపేట, కెజిబివి స్కూల్ వాకదారిపేట, ఎవి విగరం, రావికంపాడు, కోమ్మనా పల్లి, చిన్నయ్యపాలెం, బెండపూడి, కొత్తపల్లి, తొండంగి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 1000 మంది పిల్లలకు కొయ్యా శ్రీనుబాబు చేతులు మీదగా ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్సులో పెన్, ప్లాంక్, స్కేల్, పెన్సిల్, ఎరేజర్, షార్పునర్, హాల్ టికెట్ కవర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈదటం మహెూజ్వల ఆశ్రమం బాబా మహదేవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ఎస్ఆర్), వైస్ ప్రెసిడెంట్ యాదాల శ్రీను, జనరల్ సెక్రటరీ పోలవరపు రాజేష్, ట్రెజరర్ నేమాల గంగాధర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎన్ ఎస్ ఆర్ మాట్లాడుతూ తమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆర్థిక సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు నేమాల (నాగు) తాసు, రాజన రామకృష్ణ, కొయ్య అజయ్, కొయ్య వీరబాబు, అనసూరి ప్రకాష్, లోవు స్వరూప్, అంబుజలపు సత్యదేవ, యనమల లోవకృష్ణ, నేమాల ప్రసాద్, యనమల నాగదుర్గ ప్రసాద్, తాటిపర్తి శ్రీరామ్, పేకేటి రస్సుల్, నేమాల శ్రీను, నేమాల అంజి ధన్యవాదాలు తెలిపారు.

## ఇవిఎం గొడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇవిఎం గొడౌనును జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను త్రైమాసిక తనిఖీలలో భాగంగా గొడౌనులో భద్రపరచిన ఇవిఎం మెషీన్లను, సి.సి. కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, ఎలక్షన్ సెక్టను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాథబాబు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి టి.షణ్ముఖ్, ఐఎన్సి ప్రతినిధి మీసాల సుబ్బన్న, సి.పి.ఎం.ప్రతినిధి జి.శ్రీరామ్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

## అక్కడ.. ఆయనే ట్రాఫిక్ కానిస్టేబుల్..? సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..!

నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



నిత్యం ఆ ప్రదేశం రద్దీతో ఉంటుంది.. అక్కడ రహదారి దాటాలంటే కొంత సమయం ఆగాల్సిందే.! అటువంటిది ఆ వ్యక్తి తన వ్యాపారం చేసుకుంటూ ఎంతోకొంత సేవ చేయాలని ఉద్దేశంతో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు యూనిఫామ్ లేకపోయినా ట్రాఫిక్ కానిస్టేబుల్ లాగా రహదారి మీదికి విజిల్ పట్టుకొని వస్తాడు.! అంతే అటు ఇటు వాహనాలు రద్దీని గమనించి ఒక్కొక్క నిమిషం వాహనాలు ఆపమని ప్రాధేయపడి ప్రయాణికులు గ్రామస్తులు ఇరువైపులు రోడ్డు దాటడానికి అవకాశం కల్పిస్తాడు. అక్కడ ఆ ట్రాఫిక్ నియంత్రించే ఆ.. ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎవరూ కాదు నక్కపల్లి దళిత కాలనీకి చెందిన బద్ద వెంకటరావు (పీటర్) అని పిలుస్తారు. ఈ వెంకట్రావు నక్కపల్లి పట్టణంలోని ఉపమాక జంక్షన్ వద్ద టైర్ కొట్టు నడుపుకుంటాడు. ఆ కొట్టు నడుపుకుంటూ అటు ఉప్మా క నుంచి వచ్చే వాహనాలు ఇటు జాతీయ రహదారి మీదుగా వచ్చే వాహనాలు మూడు వైపుల ఉన్న పరిస్థితులను గమనిస్తాడు. ఎంత పనిలో ఉన్నప్పటికీ వెంటనే విజిల్ పట్టుకొని రోడ్డుపైకి వస్తాడు.! వాహనాలు ఇరువైపులా ఆపేందుకు వాహనదారులకు నమస్కరించి ఆపుతాడు. అంతే కొద్ది సెకండ్లు వాహన ఆగి ఇరువైపులా ఉన్న వాహనాల రద్దీని నియంత్రిస్తాడు. అలా తన పనిలో ఉంటూ ఒక కన్ను జాతీయ రహదారి మీద పడేస్తాడు. ఆయన చేస్తున్న ఈ పనిని చూసిన గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా ఎదుగుతున్న నక్కపల్లి ప్రాంతంలో అధికంగా వాహనాలు తాకిడి పెరుగుతూ వస్తుంది పలు గ్రామాల ప్రధాన జంక్షన్లో కలుపుకొని ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద.. అటు ఉపమాక ప్రధానమైన జంక్షన్ వద్ద నిత్యము వాహనాలు తాకిడి ఎక్కువగా ఉంటుంది. దీనిని గమనించిన సీఐ కే.కుమార్ స్వామి ఇప్పటికే పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇది ఒక భాగం అయితే ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు సందర్భంగా జరుగుతున్న తీర్థం ఆ జంక్షన్ వద్ద మరింత వాహనాల రద్దీ పెరుగుతూ వస్తుంది. ఆ పెరుగుతున్న రద్దీని గమనిస్తున్న బద్ద వెంకటరావు అవకాశం ఉన్న మేరకు రహదారి ప్రయాణికులకు తోడుగా నిలుస్తున్నాడు. వెంకట్రావు సాహసాన్ని చూసి పలువురు అభినందిస్తున్నారు.

## మినీ వంతెన నిర్మించండి.. కాలనీవాసులు వినతి..!

నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి రాజీవ్ నగర్ కాలనీకి స్మశాన వాటిక రహదారి మీదుగా కాలనీకి వెళ్లేందుకు నా నా అవస్థలు పడుతున్నామని, తక్షణమే మినీ వంతెన నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు. కాలనీకి ఊహించిన విధంగా డ్రైనేజీ నిర్మించి అవకాశం కల్పించినప్పటికీ కాలనీలో ఎక్కడ మురికినీరు నిల్వ ఉండకుండా కిందికి వచ్చేటట్లు చేశారు. అటువంటి గొప్ప అవకాశం కల్పించారని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మరోపక్క నిత్యము రాకపోకలు సాగించే ఆ రహదారి మార్గంలో మురుగు నీరు కిందికి పోయే పెద్దకాలంలోకి వెళ్లిపోవడం వలన ఆ రహదారి మీదుగా కాలనీలోకి రావాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆ కాలువ పైన మినీ వంతెన నిర్మించి కాలనీ వాసులకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరి అధికారులు దృష్టి పెడతారో లేదో చూడాల్సిందే.!

## ఆకట్టుకున్న కళాజాత.. సారా నియంత్రణపై అవగాహన...



నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

పచ్చదనానికి మారుపేరు పల్లె గ్రామాలు అటువంటి ఆ గ్రామాల్లో సారా మహమ్మారిని తరిమి కొడదామని, దాని బారినపడి ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని, సారా తయారుచేసిన అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రదర్శిస్తున్న కళాజాత విశేషంగా ఆకట్టుకుంటుంది. మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు గ్రామంలో సిఐ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం కళాజాత నిర్వహించారు. ఈ కళాజాతాలో పలు ప్రదర్శనలు ద్వారా అవగాహన కల్పించారు. నాటు సారా తయారు చేస్తే అమ్మితే 14405 నెంబర్‌కి ఫోన్ చేయాలంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమయ్య, హెడ్ కానిస్టేబుల్ కే.నాయుడు బాబు, బి. రమణ, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## చోడవరంలో ఘనంగా పునీత్ రాజ్ కుమార్ జయంతి వేడుకలు

చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త:



సేవాతపస్వి కన్నడ పవర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ జయంతి వేడుకలు చోడవరంలో సోమవారం నూకాంబికా కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యూకే గౌరీ ప్రసాద్ చేతుల మీదుగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు పునీత్ రాజ్ కుమార్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోల్కొండ గణేష్ అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరంలో 76 మంది హాజరయ్యారు 62 యూనిట్ల రక్తనిధిని సేకరించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు లింగంపల్లి రవికుమార్, తప్పెట్ల గణేష్, సాయి, బీల సతీష్, యుగంధర్, దాసు, అనిల్, ముని తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



గొలుగొండ మార్చి 17, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని కూటమి నాయకులు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర అన్నారు. ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో రూ.9లక్షలతో చేపట్టబోయే మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎనిమిది నెలల కాలంలో రూ.78 కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ కూడా మెరుగుపరిచే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఎల్ పురం పంచాయతీకే రూ.కోటి 27 లక్షలు కేటాయించామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లుకు స్వస్తి పలికారు అన్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత, ఎంపిటిసి రుత్తల రామకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, జనసేన బిసి సెల్ అధ్యక్షులు దొంగలరమేష్ , పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, బొడ్డు జమీలు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఎంపీటీసీ నిధులు ద్వారా పలు అభివృద్ధి పనులకు సిద్ధమయ్యారు. ఈ మేరకు మెరుగు నూకరాజు ఇంటి వద్ద నుంచి స్మశాన వాటిక వరకు ఐదు లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ పనులను ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు బొందు దేవుడు, మెరుగు జగ్గా, వాసుపల్లి రమణ, చిట్టిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి పెంచుకోవాలి...

గొలుగొండ మార్చి 17, ప్రభాతవార్త



మారుతున్న కాలంతో పాటు సేద్యంలో కూడా వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఎంపీడీవో మేరీ రోజ్ అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసి పండించిన కూరగాయలను స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఆర్గానిక్ ప్రకృతి సేద్యం మనిషి మనుగడకు సాగుకు అనుసంధానంగా నిలుస్తుందని అన్నారు. రసాయన ఎరువుల పంటలకు, ప్రకృతి సేద్యానికి నూరు శాతం వ్యత్యాసం ఉందని తెలిపారు. ప్రకృతి సేద్యంలో ఆరోగ్యకరమైన, పంట దిగుబడి వస్తుందని దీంతో నిత్యజీవితంలో ఆరోగ్య సమస్యలకు దూరం చేస్తుందన్నారు. అనంతరం ఏపీఎం కరుణానిధి, మండల వ్యవసాయ అధికారిని సుధారాణి మాట్లా డుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం కూడా రాయితీలు అందించి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రకమైన పంటలను వినియోగదారులు కూడా కొనేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. అనంతరం స్టాల్స్ లో ఏర్పాటుచేసిన కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి రామారావు, ప్రకృతి వ్యవసాయ సాగు ఆర్గనైజర్లు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ విచారణ జరిపి, చట్టపరంగా సత్వర పరిష్కారం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. 'ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం" అని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

## పనిచేస్తున్న ప్రతీ కార్మికునికి తగిన జీతం ఇవ్వాలి

### పనిచేస్తున్న కార్మికునికి యజమాని ఉద్యోగ నియామక పత్రం ఇవ్వాలి

చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త



పనిచేస్తున్న ప్రతి కార్మికునికి తగ్గ జీతం ఇవ్వాలని అలానే యజమాని ఉద్యోగ నియామక పత్రం అందజేయాలని సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ తెలియజేశారు చోడవరం పరిధిలో సబ్బవరం, దేవరాపల్లి, కె.కోటపాడు, బుచ్చయ్యపేట, చీడికాడ, వి.మాడుగుల, రావికమతం మండలాలలో దుకాణాలు, విద్యా సంస్థలు, హెూటల్స్, బేకరీ, హార్డ్వేర్ షాపులు, వస్త్ర దుకాణాలు పనిచేస్తున్న కార్మికులకు తగిన జీతంతో పాటు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ తెలిపారు. లేనిచో చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రతి కార్మికుడు రోజుకు ఎనిమిది గంటలు పని చేయాలని ప్రతి దుకాణదారుడు లేబర్ లైసెన్స్ తీసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. షాపు యజమానులు ఎవరైనా తక్కువ జీతం ఇచ్చినట్లయితే నేరుగా నన్ను సంప్రదించినచో వారికి తగు న్యాయం చేస్తామని సహాయ కార్మిక అధికారి నారాయణ తెలిపారు. నా సెల్ నెంబర్ 9492555018, 9948037377 ఫోన్ చేసి ఫిర్యాదు తెలియజేయాలని తెలిపారు.

## పాత మల్లంపేట రెవెన్యూ భూములలో ఎన్నారై పేరు మార్పుపై ఆందోళన...

గొలుగొండ, మార్చి 17, ప్రభాతవార్త



పాత మల్లంపేట రెవెన్యూ పరిధిలో ఉన్న గదభపాలెం భూములుగా పిలవబడుతున్న ఎన్ఆర్ఐ చెందిన వ్యక్తుల పేరుపై రికార్డులు మార్పు చేశారని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం బోగత బంగారు రావు ఆరోపించారు. ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం గిరిజనులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ పి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల సాగులో ఉన్న భూమికి అమెరికన్ పౌరుని పేరు నమోదు చేయడంపై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలని డిమాండ్ డిమాండ్ చేశారు. పాత మల్లంపేట రెవెన్యూ గ్రామం, సర్వే నంబర్ 850-1 లో 23 ఎకరాల భూమిని అమెరికన్ పౌరుడు దుగ్గిరాల బాలకృష్ణ పేరున గత నెల 24వ తారీఖున ప్రస్తుత తాసిల్దార్ శ్రీనివాసరావు రికార్డు నమోదు చేశారన్నారు. ఈ భూమిలో గత 50 సంవత్సరాలుగా గదబపాలెం గిరిజనులు సాగు అనుభవంలో ఉన్నారని అన్నారు. గతంలో గిరిజనులు సాగు హక్కులను గుర్తించాలని ఆదివాసీలు పలు ఉద్యమాలు చేశారని గిరిజన కమిషన్ కూడా ఈ గ్రామాన్ని సందర్శించిందని గుర్తు చేశారు. 2023 జనవరి 3వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి అందించిన నివేదిక ఈ భూమిలో ఆదివాసీలే సాగులో ఉన్నారని నిర్ధారించిన విషయాన్ని తెలిపారు. తాహశీల్దార్ రికార్డ్ వివరాలను మార్పు చేసి సుమారు 5 కోట్ల రూపాయల ఉంటుందన్నారు. అనంతరం అజయ్ కుమార్, గౌరవ సలహాదార్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీల సాగు భూములపై కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా కాలంగా కన్ను వేసి ఆ భూములను కాజేయడానికి వివిధ రూపాల్లో ప్రయత్నాలు చేస్తూ వచ్చారని వాటిని ఆదివాసీలు ఐక్యంగా ప్రతిఘటించి నిలబడ్డారని అన్నారు. వక్కలంక సుధాకర్ అనే వ్యక్తి తనకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఉందని కొద్ది రోజులు పాటు హడావిడి చేశాడని, తన పేరుతో రికార్డు మార్పు చేయాలని దరఖాస్తు చేశాడని, కానీ ఆ వ్యక్తి గాని అతని కుటుంబ సభ్యులు గాని సాగులో లేరని 2022 జూలై 11న అతగాడి దరఖాస్తును తిరస్కరించారని అజయ్ కుమార్ గుర్తు చేశారు. కాని నేడు అతని బావమరిది దుగ్గిరాల బాలకృష్ణ సాగులో ఉన్నాడని చెబుతూ ఫిబ్రవరి 24న, 23 ఎకరాల భూమికి ఆ వ్యక్తిని పట్టాదారుల ప్రస్తుత తాసిల్దార్ చూపించారని ఆయన ఆరోపించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు.!

నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



మండలంలోని 5 పరీక్ష కేంద్రాల్లో సోమవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఎండలు అధికంగా ఉండడంతో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఎదురు కాకుండా ఉండేటట్లు ఎంఈఓలు ఎం. నరేష్, వీ. నూకరాజు ల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం తోపాటు వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు.

## బాధితులను ఆదుకోవాలి: సిపిఎం



నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

ఎస్.రాయవరం, మండలం, పి.ధర్మవరం వద్ద గల కోస్టల్ కార్పొరేషన్ సీ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి సోమవారం తెల్లవారుజామున విధులకు వస్తూ ఎస్.రాయవరం మండలం చిన్న గుమ్ములూరు వద్ద బస్సు బోల్తా పడి గాయాలపాలై నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్ మెరుగైన వైద్యం అందించాలని వైద్యం పొందిన రోజుల్లో వారికి జీతం చెల్లించాలని, బలమైన గాయాలు తగిలిన వారు కి ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## పాఠశాల విద్యార్థులకు గ్రంధివాపు(గాయిటర్)పరీక్షలు

మాకవరపాలెం, మార్చి 17, ప్రభాతవార్త



విద్యార్థులలో థైరాయిడ్ లక్షణాలు వలన గ్రంధివాపు వచ్చే అవకాశం ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పి.ధీరజ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని రాచపల్లి ఎంపీ యూపీ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు గాయిటర్ పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో చదివే 6 నుండి 12 సంవత్సరాల వయస్సు విద్యార్థులకు (నేషనల్ ఐడెన్ డెఫిషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాం)లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ నీరజ్ తెలిపారు. హెచ్ వి ఫ్లోరెన్స్ సూపర్వైజర్ ప్రభాకర్ ఎం ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు, కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలి

### రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు

వి. మాడుగుల, మార్చి 17, ప్రభాతవార్త



తెలుగుదేశం కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో బండారు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు పాల్గొని మాట్లాడారు. మండలానికి మంజూరైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి రుణాలకు గాను ఈనెల 22లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతు సోదరులకు మంజూరైన వ్యవసాయ పరికరాలు నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. తెలుగుదేశ పార్టీ సభ్యత్వాలు చేసుకున్న వారు బూత్ ఇన్చార్జిల దగ్గర సభ్యత్వకార్డులు తీసుకోవాలని సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకి ఇన్సూరెన్స్ సదుపాయం గురించి అప్పలనాయుడు వివరించారు. అలాగే కుటుంబ సాధికార మిత్రులు నూతనంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి 60 మంది ఓటర్లకి ఒక మగ ఒక ఆడ సాధికార మిత్రులని 22వ తేదీకి ప్రతి బూత్ కి ఎంతమంది అవసరమో అంత మందిని నియమించనున్నట్లు చెప్పారు. కూటమి పార్టీ అధికారంలో ఉన్నందున చేసే ప్రతి పనిలో టిడిపి, జనసేన, బిజెపి మిత్రులందరూ కలిసి పని చేస్తూ నిధులు గురించి గానీ స్కీములు గురించి గానీ చర్చించుకుని కార్యక్రమం నిర్వహించాలని ఆయన అన్నారు. రానున్న సంవత్సరంలో స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అందరూ పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. నిర్లక్ష్యంగా ఉంటున్న అధికారులు గురించి సమావేశంలో చర్చిస్తూ స్థానిక నాయకుల కి తెలియజేయకుండా కార్యక్రమాలు చేస్తున్న అధికారులని గుర్తిస్తూ వారి గురించి అధిష్టానానికి తెలియజేయాలని హితవు పలికారు. రానున్న ఏప్రిల్ మే జూన్ నెలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో కూటమి పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల క్లస్టర్ ఇంచార్జెస్ పుప్పాల రమేష్, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు రంజిత్ వర్మ, జిల్లా పార్టీ బీసీ ఆర్గనైజర్ లెక్కల కాశి బాబు, ఎస్సీ సెల్ ఆర్గనైజర్ మరువాడ ఈశ్వరరావు మండలంలో గ్రామ శాఖ అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

## రోలుగుంట ఎంపీడీవో ఆఫీసులో సేంద్రీయ కూరగాయల స్టాల్

రోలుగుంట, మార్చి 17, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంట ఎంపీడీవో ఆఫీసులో సేంద్రీయ వ్యవసాయ " కూరగాయల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని ఉద్దేశం ఏమిటంటే మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించడానికి మండల ఇన్చార్జ్ వై నిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జ్ వై నిర్మల మాట్లాడుతూ మండలంలో గల ప్రతి ఒక్క రైతు కూడా ఇకనుంచి సేంద్రీయ వ్యవసాయంపై మొగ్గు చూపాలని దీని ద్వారా వచ్చే లాభనష్టాలను అలాగే ఆదాయాన్ని ప్రతి ఒక్క రైతు తెలుసుకోవాలని ఈ అవగాహన సదాస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జ్ వై నిర్మలతో పాటు ఎల్ వన్ బి మోదినాయుడు శరభవరం, కొండపాలెం యూనిట్ ఐసిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల్లో ట్రాఫిక్ సమస్య

వి.మాడుగుల, మార్చి 17, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నా. సోమవారం వారపు సంత కారణంగా రహదారిపై దుకాణదారులు అమ్మకాలు ఏర్పాటు చేయడం వల్ల అనేక ట్రాఫిక్ సమస్యలు కలుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మాడుగులలో ప్రధాన రహదారి ఈ సంతను కలుపు ఉండడం ద్వారా రద్దీతో వాహనాలు రాకపోకలకు పలు అంతరాయాలు కలుగుతూ ప్రతి సోమవారం వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నట్లు చెబుతున్నారు. కనీసం వారని ఒక్కసారైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## క్వారీ యాజమాన్యం చేసే ఆగడాలకు దిక్కుతోచని స్థితిలో రైతులు



రోలుగుంట, మార్చి 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం శరభవరం రెవెన్యూలో 216, 231,232 సర్వేనెంబర్ లో ఉన్న బొడిమెట్టను క్వారీ యాజమాన్యం బ్లాస్టింగ్ మొదలుపెట్టడం జరిగింది.దీనివలన చుట్టుపక్కల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. బొడిమెట్టను ఆనుకుని ఉన్న మల్లమ్మ చెరువు క్రింద సుమారు 80 ఎకరాల పంట పొలాలు సాగు చేసే రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్వారీ లారీలు వల్ల గతంలో బుచ్చంపేటలో రహదారులు పాడవటం అలాగే బుచ్చంపేట శివారులో ఉన్న గోపురం ధ్వంసం చేయటం జరిగిన చలించని అధికారులు.అయ్యా మహ ప్రభో మా రైతులకు న్యాయం చేయండి.ఈ నల్లరాయి క్వారీలో బ్లాస్టింగ్ సమయంలో క్వారీ యాజమాన్యం మా రైతుల యొక్క పశువులను దూరంగా తీసుకెళ్లి, బ్లాస్టింగ్ అయిన తరువాత తిరిగి పాకల వద్దకు పశువులను తీసుకు రమ్మంటున్నారు. వారి వ్యాపారానికి మేము రైతు పనులు మానుకొని మా పశువులకు కాపలా కాయవలసి వస్తుంది. ఇది ఎక్కడ న్యాయమనీ రైతు ప్రశ్నించిన తిరగబడిన రైతులను బెదిరించి భయపెడుతున్నారు. గతంలో జరుమూరు సత్తిబాబు అనే రైతు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఇలాంటివి ఎన్ని జరిగినా ప్రభుత్వం గానీ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎటువంటి చర్యలు తీసుకోకుండా నెమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకపైనైనా మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు మేలుకొని క్వారీని నిలుపుదల చేసి మా రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్న నమ్మకాన్ని మాకు కనిపిస్తారని మల్లమ్మ చెరువు కింద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సామాజిక తనిఖీ బృందానికి సిబ్బంది సహకరించాలి

మాకవరపాలెం మార్చి 17 ప్రభాతవార్త



జాతీయ ఉపాధి హామీ పథకం 2023-24 సంవత్సరానికి జరిగిన పనులుపై జరుగుతున్న తనిఖీపై పూర్తి స్థాయిలో రికార్డులు చూపించి సహకరించాలని చార్జి ఎండిఓ సీతా మహాలక్ష్మి సూచిం చారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శు లకు సమావేశం నిర్వహించారు. 2023-24 దానికి సంబంధించి, ఉపాధి కూలీలకు చెల్లించిన సొమ్ము, ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి బృందం తనిఖీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ వరలక్ష్మి మాట్లాడుతూ 2023, 2024 సంవత్సరానికి గాను మాకవరపాలెం మండల పరిధిలోని 31 పంచాయతీలలో ఉపాధి కూలీల చెల్లింపులు వివిధ అభివృద్ధి పనుల కింద నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మొత్తం ఖర్చు చేసిన నిధులు ఉపాధి కూలీలకు చెల్లించినది రూ, 18,26,59,771 కాగా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు కింద రూ,2,11,15,537 ఖర్చు చేయడం జరిగిందన్నారు. 17వ విడత సామాజిక తనిఖీకి సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఆయా గ్రామాల్లో పర్యటించి రికార్డు పరిశీలించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే అభివృద్ధి పనులను కూడా బృంద సభ్యులకు ఫీల్డ్ సిబ్బంది నేరుగా చూపించాలని ఏపీలో తెలిపారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్ పి వ్యవహరిస్తున్న ఎన్ నాగరాజు సామాజిక తనిఖీ బృంద సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 18న నక్కపల్లికి రానున్న సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్

నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 56వ స్థాపన దినోత్సవం సందర్భంగా, సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం అనే థీమ్ దేశవ్యాప్త సైక్లోథాన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ 18వ తేదీ నక్కపల్లికి చేరుకోనున్నదని తెలిపారు. భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. కేంద్ర హెూమ్ శాఖా మంత్రివర్యులు అమిత్ షా మార్చి 7న అరక్కోణం, తమిళనాడు నుండి సైకిల్ ర్యాలీ ని వర్చువల్ ద్వారా ప్రారంభించారు. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు పేలుడు పదార్థాలు వంటి ముప్పులపై వారికి సూచనలు ఇవ్వడం ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యం. ఈ సైక్లోథాన్ 17న విశాఖపట్నంకు చేరుకోనుంది. అక్కడినుంచి బయలుదేరి నక్కపల్లికి 18కి చేరుకుంటుందని తెలిసింది.! ఈ పోర్ట్ సీఐఎస్ఎఫ్ విభాగం కూడా ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రత్యేక ఆధ్వర్యంలో ర్యాలీకి సాంప్రదాయ స్వాగతం సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ర్యాలీని కొనసాగించేదుకు వీలుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు 18 వ తేదీన ప్రత్యేక సెండ్-ఆఫ్ కార్యక్రమం నిర్వహించనుంది. ముఖ్యంగా యువతలో తీర ప్రాంతంలో నిర్వహిస్తారు. సైక్లోథాన్ కు ఫ్లాగ్ ఆఫ్ భద్రతపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు కూడా హాజరుకానున్నతులు టీ. వేణుగోపాల్ చెప్పారు.

### అల్లూరి జిల్లాలో తొలి రోజు

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

**11 వేల 466 మంది రెగ్యులర్,ప్రైవేటు విద్యార్థులు హాజరు:**

**117 మంది పరీక్షలకు గైర్హాజరు:**



**పాడేరు,మార్చి 17, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి.అల్లూరి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ యంత్రాంగం పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసింది.పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు తరలించారు.పరీక్షలు రాయడానికి వచ్చినవిద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలక క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి విద్యార్థులను పరీక్ష కేంద్రాల గదుల్లోకి పంపించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులోకి ఉంచారు.అలాగే విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే ప్రథమ చికిత్సలు చేసేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు,పరీక్ష కేంద్రాలు వద్ద జన సంచారం లేకుండా పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేసారు.దీంతో పరీక్ష కేంద్రాలు వద్ద నిశబ్దం నెలకొంది.పాడేరు పట్టణంలో శ్రీకృష్ణాపురం,పాడేరు జూనియర్ కాలేజీ,తలారుసింగ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల,పాడేరు ఎ పి అర్ కాలేజీల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు.తొలి రోజు పదవ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.అల్లూరి జిల్లాలో 71 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా తొలి రోజు టెన్త్ పరీక్షలకు 11 వేల 466 మంది రెగ్యులర్,ప్రైవేటు విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 11 వేల354 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా 112 మంది రెగ్యులర్,5 గురు ప్రైవేటు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి పీ.బ్రహ్మాజీరావు పేర్కొన్నారు.జిల్లా లో 71 కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్ లను,8 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని తొలి రోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎటువంటి సంఘటనలు పరీక్ష కేంద్రాల్లో జరగకుండా అన్ని పరీక్షలను పకడ్బందీ చర్యలు తీసుకున్నామని డీ ఈ ఓ తెలియజేసారు.తొలి రోజు టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాలకు రావడంతో పరీక్ష కేంద్రాలు కోలాహలంగా మారింది.పాడేరు పట్టణంలో ఏర్పాటు చేసిన టెన్త్ పరీక్ష కేంద్రాలైన తలారిసింగి,శ్రీకృష్ణపురం,పాడేరు జూనియర్ కాలేజీ జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సందర్శించి విద్యార్థులు రాస్తున్న పరీక్ష విధానాన్ని పరిశీలించారు.అలాగే పరీక్ష కేంద్రాల్లో పాటించవలసిన జాగ్రత్తలపై అక్కడ వీధుల్లో ఉన్న ఇన్వేజిలెటర్స్ పలు సూచనలు ఆదేశాలను కలెక్టర్ దినేష్ కుమార్ జరీ చేసారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 21న 'మెగా రక్తదాన శిబిరం'




**పాడేరు,మార్చి 17, ప్రభాతవార్త:**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ వారి సహకారంతో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నెల 21 వ తేదీ( శుక్రవారం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రక్తదానంపై విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. యువతీ యువకులు ఆసక్తిగా పాల్గొని ఈ రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిఎన్ రసూల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జానకిరామ్ ,జి.గౌరీ శంకర్రావు ,అచ్యుత్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### యూనిట్లు ఉద్యమ రిజిష్ట్రేషన్‌కు

# దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్:**

**పాడేరు,మార్చి 17, ప్రభాతవార్త:**

యూనిట్లు ఉద్యమ రిజిస్ట్రేషన్ కు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్ సోమవారం ఒక్క ప్రకటన లో తెలిపారు. అన్ని వ్యాపార, పరిశ్రమల, సేవా రంగ సంస్థల నమోదు చేసుకొనవచ్చని అయన స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా లో పరిశ్రమల సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల నమోదు చేయడం జరిగిందన్నారు. సర్వే అయినా యూనిట్లు కు ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ కు వారి యొక్క ఫోన్ నెం., పాన్, ఆధార్ కార్డులు మరియు బ్యాంకు ఖాతా కాపీతో ఈ నెల 18 వ తేదీ లోగా పాడేరు ఐటిడిఎ కార్యాలయం మీటింగ్ హాలులో ఉదయం 10-30 గంటలు నుండి సాయంత్రం 5 గంటలు వరకు నమోదు చేసుకోగలరని అయన అన్నారు. ఈ రిజిస్ట్రేషన్ వలన పరిశ్రమలు బ్యాంకు రుణాలు, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ రాయితీలు పొందవచ్చని అలాగే మార్కెటింగ్ సదుపాయాలు పొందవచ్చని తెలిపారు. కావున అన్ని వ్యాపార, పరిశ్రమల, సేవా రంగ సంస్థల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

# అసౌకర్యాల నడుమ పరీక్ష



**డుంబ్రిగుడ, రూరల్, మార్చి 17ప్రభాత వార్త:**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించిన పరీక్ష కేంద్రంలోని గదులు చెత్త చెదారాలతో నిండిపోయాయి. చెత్త చెదారాల నడుమ విద్యార్థులు కూర్చొని పరీక్ష రాయాల్సి వచ్చింది. సంబంధిత పాఠశాల యాజమాన్యం శుభ్రం చేయించకుండా వదిలేయడంతో విద్యార్థులు అసహనానికి గురయ్యారు. కేటాయించిన గదుల్లో విద్యుత్తు సౌకర్యం లేక ఉక్కపోతతోనే పరీక్షలను విద్యార్థులు రాయాల్సి వచ్చింది. ముందస్తుగానే పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై జిల్లా యంత్రాంగం దృష్టిసారించి ఇక్కడి కేంద్రంలో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. విద్యార్థులకు పోలీసులు తనిఖీలు చేపట్టి కేంద్రాలకు పంపించారు.

## అడప వలసలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి




**డుంబ్రిగుడ, రూరల్ మర్చి 17ప్రభాత వార్త :**

సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో వెంటనే డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు భాగంగా ఆ గ్రామంలో సిటీ నాయకులు సందర్శించి ఆ గ్రామస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ డ్రైనేజీ సిసి రోడ్డు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు అంతా నివాస గృహంలో నిల్వ ఉండిపోతుందని చెప్పారు. తక్షణమే గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని డిలీట్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టి సూర్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్ జరగకుండా చూడండి

**పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయండి**

**జిల్లా కలక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:**

**పాడేరు,మార్చి 17,ప్రభాతవార్త:**



పదవ తరగతి పరీక్షలలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాల్సిన భాధ్యత ఇన్విజిలేటర్లదేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకు0టామని హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాటశాల, తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాటశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్ మాస్ కాపీయింగ్ కు ఆశ్కారం లేకుండా చూడాలని, పరీక్ష అభ్యర్ధులను ప్రవేశ ద్వారం వద్ద ముందుగానే పరిశీలించి వారి వద్ద ఎలెక్ట్రానిక్ డివైజెస్, స్లిప్పులు లేవని నిర్ధారణ చేసుకుని మాత్రమే లోపలకి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద త్రాగు నీరు, ప్రాధమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని, టాయిలెట్లు, లైటింగ్, ఫ్యాన్లు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సోమవారం 11,466 మంది రెగ్యులర్, 28 మంది ప్రైవేటు కలిపి 11,494 మంది హాజరు కావలసి ఉండగా 11,354 మంది రెగ్యులర్, 23 మంది ప్రైవేటు కలిపి 11,377 మంది హాజరు కాగా 112మంది రెగ్యులర్ ఐదుగురు ప్రైవేటు అభ్యర్ధులు పరీక్షలకు గైరు హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. 71 పరీక్షా కేంద్రాలకు 71 మంది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను, ఎనిమిది మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ విధానంలో పరీక్షకు 74 మంది హాజరు కావలసి ఉండగా 65 మంది హాజరయ్యారని, తొమ్మిదిమంది గైరు హాజరయ్యారని వివరించారు.ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగలేదని, మాస్ కాపీయింగ్ జరగలేదని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎం.ఇ.ఓ సరస్వతి, ఆయా పాటశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాట్ల బారిన గిరిజనులు

**డుంబ్రిగుడ రూరల్, మార్చి 17ప్రభాత వార్త:**

మండలంలో మిరియాల సేకరణలో గిరిజన రైతులు పాముకాట్లు బారిన పడుతున్నారు. డుంబ్రిగుడ పీహెచ్సీలో ముగ్గురు గిరిజనులు పాముకాటుకు గురయ్యి ఆసుపత్రిని ఆశ్రయించారు. మిరియాల సేకరించే సమయంలో కాటు వేస్తుండడంతో గిరిజనులు అస్వస్థతకు గురయ్యి ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. స్థానిక పీహెచ్సీలో రంగిలిసింగి, ముసిరి గొందిగుడ, శీలంగొంది గ్రామాలకు చెందిన గిరిజనుల మిరియాల పంట సేకరణలో పాముకాటుకు గురయ్యారు. వీరిని స్థానిక వైద్యాధికారి రాంబాబు వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రమాదకర పాములు కాకపోవడంతో ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారని ఆయన తెలిపారు.

## పాడేరు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ పలు సమస్యలు

**పాడేరు,మార్చి 17,ప్రభాతవార్త:**



పాడేరు ఎంపిడిఓ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ మీకోసం (గ్రీవెన్స్) కార్యక్రమానికి మండలంలో ఉన్న పలు పంచాయితీల నుంచి గిరిజనులు హాజరై పలు సమస్యలపై అదికారులకు అర్జీలను అందజేశారు.గ్రీవెన్స్ లో అర్జీలను పాడేరు ఎంపీడీఓ ఇంచార్జి తేజ రతన్,పాడేరు తహసీల్దార్ వి.త్రినాధ్ రావు నాయుడు,వివిధ శాఖల అధికారులు ,మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తామని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

### శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారికి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి మూలవిరాట్ తాకిన సూర్య కిరణాలు:



**పాడేరు,మార్చి17,ప్రభాతవార్త:**

పాడేరు జిల్లా కేంద్రం లో ఉన్న గిరి కైలాస క్షేత్రంలో పవిత్ర సోమవారం ఉదయం 6:00 పది నిమిషాలకు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు, అలాగే శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి తాకిన సూర్యకిరణాలు స్వామివారి అమ్మవారి మూలవిరాటుకు అనునిత్యము ఆదిత్యుని కిరణాలు అభిషేకిస్తున్నాయని ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు శ్రీ ఉమా నీలకంఠేశ్వర పేర్కొన్నారు.దీంతో సూర్యకిరణాలు తాకిడితో భక్తులు శివుని అనుగ్రహం అంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వివిధ రంగాల్లో యువతకు శిక్షణ

**ఉద్యోగ ఉపాధి అవకాశాలు.**

**జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారిని పి .రోహిణి.**



**చింతపల్లి మార్చి 17 ప్రభాతవార్త.**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిశ్రమల అవసరానుగుణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో చదువుకుని ఖాళీగా ఉన్న యువతకు వివిధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు అల్లూరి జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారిని పి.రోహిని అన్నారు. సోమవారం హామీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలోని పాడేరు చింతూరు రంపచోడవరం ఐటీడీఏల పరిధిలో ఇప్పటికే ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ పరిధిలో ఇప్పటికే 640 మంది యువతకు వివిధ కోర్సుల్లో అవసరమైన శిక్షణ తరగతులు జరుగుతున్నాయి అన్నారు. ఇవి కాక ఎటపాక వద్ద తాజాగా మరో నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. పాడేరు లోని పాలిటెక్నిక్ కళాశాల, అరకు లోయలు ప్రభుత్వ ఐటిఐ, రంపచోడవరం ఎటపాకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాశ్వత నైపుణ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కేంద్రాల్లో ప్రస్తుతం పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా డొమెస్టిక్ డేటా ఆఫర్ లెటర్లు, లైన్మెన్ సర్వేయర్లు, రిటైల్ సేల్స్ అసోసియేట్స్ విభాగాలకు సంబంధించి శిక్షణ జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 698 మందికి అవసరమైన శిక్షణలు ఇచ్చి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు . ప్రతినెల ప్రత్యేకంగా రెండు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటిలో మెగా మినీ జాబ్ మేళాలు ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంకల్ప్ కార్యక్రమంలో 120 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు ఇందులో గిరిజన యువతకు ఇష్టమైన రంగాల్లో కుట్టు మిషన్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇటీవల అరకు కేంద్రంగా నిర్వహించిన శిక్షణలో లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబాలకు వ్యాపార రంగంలో స్వయం ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణలు ఇచ్చామన్నారు. వరదల వంటి విపత్కర సమయాల్లో అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడేందుకు వీలుగా 300 మందికి శిక్షణలు ఇవ్వనున్నామన్నారు. పాడేరు చింతూరు రంపచోడవరం ఐటీడీఏల పరిధిలో వీరికి శిక్షణలు ఉంటాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గోల్డెన్ అవర్లో సిపిఆర్ ఎలా నిర్వహించాలి ప్రాణాలను ఎలా కాపాడాలి అనేదానిపై వీరికి నైపుణ్యం అందజేస్తామని రోహిణి తెలిపారు. కార్యక్రమంలో అల్లూరు జిల్లా సీనియర్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పీసా చట్ట నిబందనలు అమలు చేయాలంటూ అర్జీ



**రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాత వార్త**

పీసా చట్ట నిబంధనలను అమలు చేయాలంటూ రాజవొమ్మంగి తహసీల్దారు ఏ. సత్యనారాయణ కు మండల పీసా కమిటీ అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో సోమవారం అర్జీని ఇచ్చారు. అర్జీలో వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో రెవెన్యూ శాఖ ప్రకారంగా చట్టాలకు విరుద్ధంగా భూమిని చేసిన గిరిజనేతరులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలని, కులధ్రువపత్రాలు జారీ చేసే ముందు పిసా కమిటీకి తెలుపాలని, భూమి అమ్మేటప్పుడు కొనేటప్పుడు పిసా వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. గిరిజనేతరులకు భూపట్టా ఉన్న శాశ్వత గృహాలు నిర్మాణాలు నిలపాలని, శాశ్వత గృహాలు నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు జారీ చేసి ఖాళీ చేయించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాల నిర్మాణ పనులు తక్షణమే నిలపడానికి నోటీసులు జారీ చేయాలని కోరారు. గ్రామంలో గ్రావెల్ రాళు ,, కాలువలలో ఉండే ఇసుక రవాణాను కూడా శాఖ ఆదేశాల ప్రకారం జరుగాలన్నారు రైతుల పండించే ఫలాలను ప్రభుత్వం వారే కొనాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ భూములను గుర్తించే విధంగా ఆయా సచివాలయంలో గ్రామ మ్యాఫ్ ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామాలలో ఉన్న గిరిజన కుటుంబాల ఇంటి పేర్లను జాబితా రూపంలో పంచాయితీ నోటీస్ బోర్డు లో ఏర్పాటు చేయించాలని అర్జీలో వివరించారు. ఈకార్యక్రమంలో మండల పీసా కమిటీ అధ్యక్షులు తాము సూరిబాబు, జనరల్ సెక్రటరీ తెడ్ల రాంబాబు, లొసుల రాజబాబు, కె. భీమరాజు, కె. నాని, ఎల్లం లక్ష్మణరెడ్డి, లోవరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తే - మంచి ఆరోగ్యం సొంతం

మాకవరపాలెం, మార్చి 17, ప్రభాతవార్త



సాహస సిద్ధంగా పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్యమని ఇన్చార్జి ఎంపీడీవో సీతా మహాలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయ సముదాయంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో సాయి ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం నేరుగా రైతుల నుంచి ప్రదర్శన జరిపించారు. ఎటువంటి రసాయన మందులు వాడకుండా కేవలం కషాయాల వినియోగం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల స్థాయిలో ఏర్పాటుచేసిన ప్రదర్శన కార్యక్రమాన్ని మాకోరు పాలెం డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్, వ్యవసాయ అధికారి చిరంజీవి పలువురు ప్రజాప్రతినిధులు రైతులు తిలకించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ కవిత మాట్లాడుతూ ఎటువంటి రసాయన ఎరువులు పురుగుల మందులు వాడకుండా సాహస సిద్ధంగా దొరికే పశువులపెంట పచ్చిరొట్ట ఎరువులతో ఉత్పత్తి చేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పంటలలో వచ్చే చీడపీడల నివారణకు ఎటువంటి రసాయన మందులు వాడకుండా సాహస సిద్ధంగా తయారుచేసిన కషాయాలను పంటలలో పిచికారి చేయడం ద్వారా చీడపీడల నివారణ సాధ్యమైనట్లు తెలిపారు. సహససిద్ధంగా పండించే ఆహార ఉత్పత్తుల వలన ప్రజలను రోగాల బారి నుండి రక్షించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పంటల పండించే రైతులకు తక్కువ ఖర్చుతో ఆహార ఉత్పత్తులు సాధ్యమవుతాయన్నారు. మాకవరపాలెం మం డలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో 10 గ్రామాలు ఎంపిక చేసి సహజ ఉత్పత్తులు పండిస్తున్నట్లు కవిత తెలిపారు. 10 గ్రామాలలో మహిళా రైతులు మరింత ఉత్సాహంతో సేంద్రీయ పద్ధతిలో ఉత్పత్తులు చేస్తున్నట్లు తెలిపారు. సాహస సిద్ధంగా పండించే ఆహారపు ఉత్పత్తుల విలువను ప్రతి ఒక్కరూ గ్రహిం చాలన్నారు. ప్రకృతి సిద్ధంగా పండించే పంటలను వినియోగదారులు కొనుగోలు చేసి ఆ రైతులను ప్రోత్స హించాలని కవిత కోరారు. ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ప్రకృతి ఆహార ఉత్పత్తులను ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రదర్శన ఉంటుందన్నారు. సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకొని ఉత్పత్తి చేసే రైతులను ప్రోత్సహించాలని హితవు పలికారు. కార్యక్రమంలో మండలంలోని 10 గ్రామాలకు చెందిన మహిళ రైతులు, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం..

ఎలమంచిలి, మార్చి 17, ప్రభాతవార్త



పట్టణంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని నాలుగు సెంటర్లలోనే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. నాలుగు పరీక్ష కేంద్రాలలో 875 మంది విద్యార్థులకు గాను 870 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఓపెన్ టెన్త్ పరీక్షల్లోనే 112 విద్యార్థులకు గాను 90 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ అరుణ్ కుమార్ తెలియజేశారు.పట్టణంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, శ్రీ చైతన్య పాఠశాల, సెంట్ మేరీస్ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తపేట, నందు పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద పట్టణ ఎస్పై సావిత్రి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించారు.

## విద్యార్థులు అందరూ పరీక్షలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు శతశాతం హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల తనిఖీలలో భాగంగా స్థానిక ఎన్.టి.ఆర్. ఆసుపత్రి వద్ద గల భాష్యం పాఠశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు తనిఖీచేసారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్యశిబిరం, భద్రత, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడును కలెక్టరు ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి



మాకవరపాలెం, మార్చి 17, ప్రభాతవార్త

వ్యక్తిగత కారణాలతో మనస్థాపాన గురై వ్యవసాయ బావిలో దూకి దుంగల ప్రసాద్(20) అనే యువకుడు మృతి చెందాడు. ఈ మేరకు మండలంలోని చామంతి పురం పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన దుంగల ప్రసాద్ గ్రామ సమీప వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్పై పి.దామోదర్ నాయుడు సిబ్బందితో వచ్చి మృతదేహాన్ని వెలికి తీశారు. ప్రాథమికంగా మృత దేహానికి పంచినామా నిర్వహించి,శవ పరీక్ష నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పై తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ పటిష్టం చేయాలి..

### మాజీ ఎంపీ పప్పల చలపతిరావు...



ఎలమంచిలి, మార్చి 17, ప్రభాతవార్త

నియోజకవర్గంలో అచ్యుతాపురంలో గల శిల్ప ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి మండల, మున్సిపాలిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్, నియోజవర్గ పరిశీలికులు బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు చేతుల మీదుగా ప్రగడ నాగేశ్వరరావు, లాలం భవాని భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను, తెలుగుదేశం పార్టీ విధివిధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి మరింత గా తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంతో పనిచేసి రానున్న రోజుల్లో ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని, కార్యకర్తలకు ఏ నష్టం వచ్చిన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, మన అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీపై ఎలమంచిలి నియోజవర్గంపై మరింత దృష్టి సాధించనున్నారని, కార్యకర్తలు అందరూ సమన్వయం పాటించి, ప్రభుత్వ పథకాలను పార్టీ విధానాలను ప్రతి ఒక్కరు గౌరవించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయరామరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, గొర్లి నానాజీ, క్లస్టర్ ఇన్చార్జిలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బొద్దపు శ్రీనివాసరావు, ఆడారి ఆదిమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటారు సాంబ, మాజీ జెడ్పిటిసి రాజన్న నారాయణమ్మ, మాజీ వైస్ ఎంపీపీ గోన్నాబత్తుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైబి అగ్రహారం, ఎంబి.పట్నం గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

నర్సీపట్నం(నాతవరం), మార్చి 17, ప్రభాతవార్త



నాతవరం మండలం వైబి. అగ్రహారం గ్రామంలో రూ.18లక్షలు, ఎంబి.పట్నంలో రూ.8లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులను ఆదివారం కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భం గా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ ఎనిమిది నెలల్లో రూ.78 కోట్లు అభివృద్ధి పనుల కోసం వెచ్చించారని చెప్పారు. ఆ నిధులతో ఇప్పటి అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటివి నిర్మించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు వందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, టీడీపీ యువ నాయకులు పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, ఒనుం శ్రీనివాసి పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

నర్సీపట్నం,మార్చి 17,ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో వివి.రమణ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఆర్జీలను సత్వరంఆ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్జీలను పరిష్కరించిన ఎంటనే సమాచారిన్న దరఖాస్తుదారులకు తెలియజేయాలని చెప్పారు. అర్జీల పరిష్కారం అలసత్వం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీనివాసుని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామివారిని రాష్ట్ర శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తుల మధ్య అన్నప్రసాద స్వీకరించారు. స్పీకర్ మాట్లాడుతూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కృపా కటాక్షాలు సర్వ జనులకు లభించాలని ఆకాంక్షించారు. దేవస్థానం వృద్ధి, భక్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గన్న ఆయన దంపతులను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు రంగనాయక మండపములో వేద పండితులు వేదాశీర్వచనము చేశారు.

## ప్రశాంతంగా సంత వేలంపాట.. ఊహించిన విధంగా ఆదాయం!





నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అతిపెద్ద ఆదాయం కలిగిన రెండో స్థానంలో ఉన్న నక్కపల్లి వారపు సంత వేలంపాట సోమవారం మధ్యాహ్నం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావుల సమక్షంలో సోమవారం మధ్యాహ్నం ప్రశాంతంగా నిర్వహించారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు 2025-26 సంవత్సరము నకు వేలం పాట నిర్వహించారు. ఈ పాటకు 28 మంది హాజరయ్యారు. నక్కపల్లి పట్టణానికి చెందిన దేవవరపు కొండలరావు రు.16,11,000 లకు అందరికంటే ఎక్కువగా పాట పాడడంతో ఈ పాటను ఆయనకు ఖరారు చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 28,000 వేలు అదనంగా ఆదాయం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారి సమక్షంలో నీటిపారుదల శాఖకు సంబంధించిన ఉపయోగించి తీసివేసిన బోరు పాత సామాన్లు వేలం పాట నిర్వహించారు. ఈ పాటకు 15 మంది పాల్గొన్నారు. ఊహించిన విధంగా వెలగా రమేష్ అనే పాటదారుడు 2,07,000 లక్షలకు పాట ఖరారు. చేసుకున్నారు. పాట ఖరారు చేసుకున్న పాటదారులను వీసం నానాజీ తో పాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజులు అభినందించారు. ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, నక్కపల్లి మూర్తి తదితరులు ఉన్నారు.

## యానాద్రి కాలువ పూర్తి ప్రక్షాళన దిశగా చర్యలు ప్రారంభం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



ఎలమంచిలి, మార్చి17, ప్రభాతవార్త

పట్టణ ప్రజలకు ఎంతోకాలంగా దీర్ఘకాలిక సమస్యగా ఉన్న యానాద్రి కాలువ సమస్యను ఎట్టి కేలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో ప్రక్షాళన చర్యలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల సమయంలో ఎలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపాలిటీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్నికైన వెంటనే మొదటిసారిగా ఎలమంచిలి పట్టణంలో పర్యటించినప్పుడు మొట్టమొదటిసారిగా యానాద్రి కాలువ సమస్య లేకుండా చేస్తానని ఇచ్చిన హామీ మేరకు పట్టణములోని యానాద్రి కాలువ పూర్తిస్థాయిలో ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి. దీనివలన ఎలమంచిలి పట్టణంలో ఏ చిన్నపాటి వర్షానికైనా మెయిన్ రోడ్డు మీద వర్షం మీరు ఉండేది, కొన్ని ప్రాంతాలలో యానాద్రి కాలువ ఆక్రమణలకు గురికావడంతో ఆ ప్రాంతాలన్నీ వర్షపు నీటితో ఉండవలసిన పరిస్థితి నెలకొండేది, ఇప్పుడు యానాద్రి కాలవను పూర్తిగా ప్రక్షాళన చేయడం ప్రారంభించడంతో పట్టణవాసులు ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్. వినియోగించుకోవాలి : కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

ప్రజల సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్య నారాయణరావు, కె.ఆర్.సి.సి.స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు శాఖలవారీగా పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్ వినియోగించుకోనేలా అవగాహన, ప్రచారం కల్పించాలని తెలిపారు. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని, ఈ రోజు వచ్చిన అర్జీలు వచ్చే వారం నాటికి పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రజల సమస్యలకు గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారంచూపాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనే సమస్య లను పరిష్కరించడం వలన ప్రజలకు సమయం, డబ్బు ఆదాఅవుతుందన్నారు. ప్రతి సమస్యకు జిల్లా కార్యాలయం నకు వచ్చుటకు ప్రజలు యిబ్బందులు పడతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత యివ్వాలని తెలిపారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, అది అర్జీదారు సంతృప్తిపడే విధంగా ఉండాలన్నారు. అధికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. పరిష్కరించ గలగిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని అర్జీలగూర్చి అందుకు గల కారణాలు ధరఖాస్తుదారునికి తెలియ జేయాలన్నారు. అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐవిఆర్ఎస్లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు



నక్కపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

సమాజంలో ఏ ఒక్కరు బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని, ప్రోత్సహిస్తే నేరమని, ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని ఆ నివారణ కమిటీ నిర్వాహకులు లోవరాజు పిలుపునిచ్చారు. సోమ వారం మండలంలోని వేంపాడు గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ ఫౌండేషన్ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ ఏ వయసుల్లో వివాహాలు చేయాలి అనేది పూర్తిస్థాయిలో తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు బాల్య వివాహాలు జరిపించిన తక్షణమే ఎవరి దృష్టికి వచ్చిన 1098, 112 నెంబర్లకు తెలియజేయాలని వివరించారు. సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఎంపిటిసి కుంచె మధు, వీఆర్ఓ రమేష్, మహిళా పోలీసులు, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు ఉన్నారు.




నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం సాయంత్రం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సమక్షంలో జరిగిన పాత బోరు సామాన్లు వేలంపాటలో పాల్గొన్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు వెలగ ఈశ్వరరావు, జేఈ నాగభూషణం, కార్యదర్శి మూర్తి, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి లు ఉన్న దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్

చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త




చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర అవగాహన ర్యాలీని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి కిరణ్ కుమార్ నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ గ్రామ పంచాయతీ సెక్రటరీ రామనాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్నభారతి, డి మాల్యాద్రి, పిచ్చమ్మ, తాతారావు వీరందరూ పంచాయతీ పురవీధులలో ప్లాస్టిక్ నిషేధాన్ని వాటి వలన వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో శంకర్ సైలజ, శిరీష, జ్యోతి, రాంబాబు, పద్మావతి వైస్ ప్రిన్సిపల్ ఐ వి వి సత్యవతి, డాక్టర్ మల్లిబాబు, ఐఓఏసి డా.లక్ష్మీ, మంగమ్మ, డాక్టర్ జ్యోతి, వెంకటేష్, ఎస్ఎం రహుద్దీన్, హెచ్ సుధీర్, డాక్టర్ రాధాకృష్ణ, రామలక్ష్మి, సరస్వతి, కోమల, సంతోష్, గణేష్, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## లోకో పైలట్కు అభినందనల వెల్లువ

అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

అనకాపల్లిలో సోమవారం తెల్లవారుజామున లోకో పైలట్ సుంకర వరహాల బాబు అప్రమత్తం కారణంగా భారీ ప్రమాదం తప్పింది. రైలు పట్టాలు తప్పిన విషయం గ్రహించి రైల్వే ఉన్నతాధికారులకు విషయం తెలిపారు. ఈ లోకో పైలట్ అనకాపల్లి మండలం, సీతానగరం కు చెందినవాడు కావడంతో ప్రశంసలు కురుస్తున్నాయి. వరహాల బాబు గతంలో కూడా ఇదే విధంగా డ్యూటీ చేస్తూ రైలు పట్టాలు తప్పిన విషయాన్ని గుర్తించి రైల్వే ఉన్నతాధికారులకు విషయం తెలపడం భారీ ప్రమాదం జరుగకుండా నివారించిన సందర్భంలో ఉన్నతాధికారులు నుంచి అవార్డు కూడా పొందారు.

## క్వారీ, లారీ యాజమానులతో సమీక్ష నిర్వహించిన డీఎస్పీ శ్రావణి




అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

పట్టణంలోని విజయరామరాజు పేట అండర్ బ్రిడ్జి వద్ద మార్టూరు నుండి అనకాపల్లి వైపు రాళ్లను తరలిస్తున్న ఓ క్వారీ లారీ నిర్లక్ష్యంగా నడుపుతూ రైల్వే ట్రాక్ను ఢీకొనడంతో ట్రాక్ దెబ్బతిన్న ఘటన పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో క్వారీ యాజమాన్యం, లారీ యజమానులు, డ్రైవర్లతో పోలీస్ గెస్ట్ హౌస్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక లోడుతో ప్రయాణించే లారీలు, నిర్లక్ష్యంగా నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీ లారీలు, గూడ్స్ లారీలు పై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. గత నెలలో అనకాపల్లి ట్రాఫిక్, అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 లారీలను సీజ్ చేయడంతో పాటు ఆర్టీవో ద్వారా రూ.84,000, రూ.74,000, రూ.64,000 వంటి భారీ జరిమానాలు విధించారు. లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి లారీ యజమానులు, డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి రవాణా నిబంధనలు, రహదారి భద్రతా నియమాల పై అవగాహన కల్పించారు. అనవసర రహదారి ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ రవాణా నిబంధనలను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని లారీ యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, వెంకటనారాయణ, ఇతర పోలీసు అధికారులు, క్వారీ యాజమాన్యం, లారీ యాజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAKOTA ASHA JYOTHI D/O RAKOTA VENKATA RAMANA born on 08-05-1996 residing at 23-4/A, Addurivanipalem, Bhalighattam, Kothavalasa, Vizianagaram District-535183, have changed my name to GOLLAVILLI ASHA JYOTHI vide affidavit dated 15-03-2025 at Visakhapatnam.
(Ro.No.46903)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

కు:
1. శ్రీమతి మజ్జి మాధవి, భర్త: మజ్జి కోటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 202, రూపస్ రెసిడెన్సీ, రోడ్డు నెం. 4, హనుమాన్ గుడి దగ్గర, వడ్లపూడి, విశాఖపట్నం-530046 (ఋణగ్రహీత).
2. శ్రీ మజ్జి కోటేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, ఫ్లాట్ నెం. 202, హనుమాన్ గుడి దగ్గర, తిరుమల నగర్, వడ్లపూడి, విశాఖపట్నం-530046 (సహ-ఋణగ్రహీత).
3. శ్రీ నిమ్మల నాగార్జునరావు, తండ్రి: కృష్ణ మూర్తి, డి.నెం. 26-16-15, ఇ సేవ రోడ్డు ఎదురుగా, చిన గంట్యాడ, గాజువాక, విశాఖపట్నం-530026 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

1) శ్రీమతి మజ్జి మాధవి, భర్త: మజ్జి కోటేశ్వరరావు, 2) శ్రీ మజ్జి కోటేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, 3) శ్రీ నిమ్మల నాగార్జునరావు, తండ్రి: కృష్ణ మూర్తి తనఖాదారులు మరియు హామీదారులు వారిని బకాయి రూ.26,59,268.63/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ గారు చట్టం సందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది 19.07.2024న పైన తెలిపిన మీ అందరికీ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(4) ప్రకారం తేది. 30.09.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.06.10.2024 న ప్రచురించడమైనది.

మీరు చెల్లించవలసిన బకాయి రూ.26,59,268.63/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002, సందలి రూల్ 8(6) ప్రకారం మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఏ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, డోర్ నెం: 27-8-189/8, సర్వే నెం. 122/1, 122/2, ఉడా అప్రూవ్డ్ లే-అవుట్ ఎల్.పి. నెం. 35/89, ఫ్లాట్ నెం. 54 & 55 నందు మొత్తం 603 చ॥గ॥ లేదా 504.186 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 31.45 చ॥గ॥ లేదా 26.296 చ॥మీ॥ స్థలంతో "జయ జయ రామ ఎన్క్లేవ్" మొదటి అంతస్తులో 860 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.F-2. హద్దులు: ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు- 90 అ॥ లేదా 27.43 మీ॥, దక్షిణం: ఉప్పలూరి వెంకటరావు స్థలం - 90 అ॥ లేదా 27.43 మీ॥, తూర్పు: ఫ్లాట్ నెం. 53 -60 అ॥ లేదా 18.29 మీ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు- 60 అ॥ లేదా 18.29 మీ॥. 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.F-2కు హద్దులు: ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా, తూర్పు: ఫ్లాట్ నెం. F-3, పడమర: ఫ్లాట్ నెం.F-1.

తేది: 12-03-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్



## పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

బలిజిపేట, మార్చి 17 ప్రభాతవార్త :

బలిజిపేట మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం తెలిపారు. వంతరాం పరీక్షా కేంద్రంలో 168 మంది, బలిజిపేట మండల కేంద్రంలో ఎ కేంద్రంలో 150 మంది, బి కేంద్రంలో 138 మంది మొత్తం 456 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాల్లో నూరు శాతం విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈవో తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీరు, ఫ్యాన్స్, ఫర్నిచర్, ప్రాథమిక వైద్య సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఆహుతి అయిన రెండుషాపులు

సాలూరు, మార్చి 17 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ జైపూర్ రోడ్ జాతీయ రహదారి పక్కన అగ్నిప్రమాదం సంభవించడంతో రెండు షాపులు దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ అగ్ని ప్రమాదంపై స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో స్క్రాప్ షాప్ గొడవంలో ఉన్న వస్తువులు అలాగే పాత గోనెసంచులు పూర్తిగా కాలిపోయి బూడిద అయ్యాయి. అంతేకాకుండా పక్కన ఉన్న షాపు కూడా పూర్తిగా కాలిపోయింది. ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



పార్వతీపురం, మార్చి 17 ప్రభాతవార్త

స్థానిక చర్చివీధిలో గల డీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరీక్షలు జరిగే తీరును అక్కడ సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఆయన వెంట పలువురు విద్యా శాఖాధికారులు తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం..

### వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను వాడకం ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ సంఘ నిర్వాహక ప్రకృతి వ్యవసా యం వారు ప్రకృతి సేంద్రియ ఎరువులతో పండించిన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు నిమిత్తం స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయం ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణానికి అనుకూలమైన జీవనాధారిక వ్యవసాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని అభివర్ణించవచ్చన్నారు. సేంద్రియ వ్యవసాయం జీవుల వైవిధ్యాన్ని మెరుగుపరుస్తుంది అన్నారు. ప్రాంతీయంగా లభించే వనరులను ఉపయోగించుకొని సేంద్రీయ వ్యవసాయాన్ని చేయడం ద్వారా రసాయనిక ఎరువులు పురుగుల మందులను దూరం పెట్టవచ్చునని ఆయన అన్నారు. సేంద్రియ ఎరువులతో పండించే కూరగాయలు తినడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయన వివరించారు. అలజంగి గ్రామ సర్పంచ్ రఘుమండ త్రినాథ, కోరుకొండ దాలయ్య, సతీష్, ప్రభాత్ కుమార్, సూర్యనారాయణ, కర్రోతు ప్రసాద్, గవిడి సురేష్, డబ్బాడ ఆనంద్, వెంకీ, నాగచైతన్య పాల్గొన్నారు.

## కోకో పంటపై రైతులకు అవగాహన



మక్కువ, మార్చి 17 ప్రభాతవార్త:

సీబిల్లి పెద్దవలస గ్రామం లో కోకో పంటలో కొమ్మ కత్తిరింపులు మరియూ బీన్స్ క్వాలిటీ పై ఉద్యానశాఖ అధికారిని ప్రత్యూష భాను శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగా వేసుకో తలచిన రైతులకు రాయితీపై మొక్క లు సరఫరా చేయబడుతుందని రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విహెచ్ఎ పెంట వేణు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టాలి

### నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, మార్చి 17 ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, "తిశివీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి కూలీల హక్కులను దోచుకుంటున్నారని. వేతనాల్లో అక్రమాలు, నకిలీ హాజర్ల వంటి అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చూడాలని, సామాజిక ఆడిట్లు పారదర్శకంగా నిర్వహించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మాధవి విజ్ఞప్తి చేశారు.

## 700 లీటర్ల బెల్లపుట ధ్వంసం చేసిన పోలీసులు



కురుపాం, మార్చి 17 ప్రభాతవార్త

కురుపాం పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు చేసి నాటు సారా తయారు చేస్తున్న శిబిరాలపై దాడులు నిర్వహించారు. సోమవారం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణరావు ఆధ్వర్యంలో శిక్షణ ఎస్సైలతో సహా దుర్బల్లి గ్రామం సమీపంలో సారా తయారు కు సిద్ధము చేస్తున్న 700 లీటర్ల బెల్లపూటలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ నాటు సారాను ఎవరైనా తయారుచేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు యువకులు

గుర్ల, మార్చి 17 ప్రభాతవార్త :



మండలంలో చంపావతి నది లో సుమారు కేజీ గంజాతితో ఐదుగురు యువకులు సోమవారం పట్టుబడ్డారని ఎస్ఐ నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మధ్యాహ్నం వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో చంపావతి నది దగ్గరకు వెళ్లేసరికి గంజాయితో ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీళ్ల ఎస్ఎస్ఆర్ పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు, అలమండ సంత గ్రామానికీ చెందిన ఒక వ్యక్తి, నెల్లిమర్ల కి చెందిన ఒక వ్యక్తి దమరసింగి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పట్టుకున్నామని అన్నారు. వీళ్ళ దగ్గర నుంచి గంజాయి ఒక్క కేజీ 200 గ్రాములు, ఐదు సెల్ ఫోన్లు, ఒక బైకు స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. ఐదుగురు యువకులపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ దాడిలో తమ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆప్టోమెట్రిస్ట్‌లకు ఉపాధి అవకాశాలు

నెల్లిమర్ల మార్చి 17 ప్రభాతవార్త

ఆప్టోమెట్రి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాల గురించి హైదరాబాద్ లోని హై సైట్ ఐ హాస్పిటల్‌లో ఆప్టోమెట్రీ విభాగాధిపతిగా, పూర్వ విద్యార్థి ఎ.అరవింద్ రెడ్డి వివరించారు. సోమవారం ఆయన తన ప్రసంగంలో ఆప్టోమెట్రీ వృత్తి ప్రాముఖ్యత, కెరీర్‌లో ఎలా రాణించగలరు తదితర అంశాల గురించి వివరించారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులకు డ్రెస్సింగ్ స్టైల్ యొక్క ప్రాముఖ్యత, కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్తును ఎలా నిర్ణయిస్తాయో వివరించారు. ఆప్టోమెట్రీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాచిపెంటకుపాత పద్ధతిలో బస్సులు పునరుద్ధించాలి : ఎంపీటీసీ ఏడుకొండలు

పాచిపెంట, మార్చి 17 ప్రభాతవార్త :



మండలం మండల కేంద్రమైన పాచిపెంటకు సాలూరు ఆర్టీసీ డిపో నుండి బస్సులు నడపక పోవడం వలన ప్రజా రవాణా కుంటుపడుతుందని పాచిపెంట సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు ప్రజాసమస్యల వేదిక లో సోమవారం ఎంపీడీవో బి.వి.జె. పాత్రోకి ఫిర్యాదు చేశారు. గతంలో సాలూరు ఆర్టీసీ డిపో నుండి సాలూరు కేసలి సాలూరు పూడి సాలూరు వేటగాని వలస సాలూరు పాచిపెంటకు ఆర్టీసీ బస్సులు నడిపే వారిని గత దశాబ్దాలు కాలంగా పాచిపెంట మండలం కి ఆర్టీసీ సమస్త బస్సులు నడపడం లేదని ఆయన తెలిపారు. అదేవిధంగా కేవలం విద్యార్థులు బస్సు పాస్ కలిగిన వారికి మాత్రమే ఒకే ఒక బస్సును ఉదయం రెండు సార్లు సాయంత్రం రెండు సార్లు నడిపి పబ్లిక్ హాలిడేస్ ల్లో ఆ ఒక్క బస్సు కూడా పాచిపెంటకు పార్టీ సాధించాలని నడపడం లేదని ఆయన తెలిపారు. తక్షణమే ఉన్నత అధికారులు స్థానిక మంత్రివర్యులు పాచిపెంట మండలానికి మరియు మండల కేంద్రానికి నిత్యము బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాచిపెంట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయని ఈ మండలం లో అధిక సంఖ్యలో గిరిజనులు ఉన్నారని ఆయన తెలిపారు.

## బిజెపి పార్టీతోనే భారతదేశం సుసంపన్నమవుతుంది..

గుర్ల, మార్చి 17 ప్రభాతవార్త

బీజేపీ పార్టీతోనే భారతదేశం సుసంపనం దేశంగా తయారయిందని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ తెలిపారు. సోమవారం పున్నపురెడ్డి పేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గా నూతనం గా ఎన్నికైన ఉప్పలపాటి రాజేష్ వర్మకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేష్ వర్మ మాట్లాడుతూ కేంద్రం నుంచి గ్రామాలకు వస్తున్న నిధులను,పథకాలు అయిన జలజీవన్ మిషన్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మహిళా సంఘాలకు రుణసదుపాయం , ఆయుష్మాన్ భారత్ వంటి అనేక పథకాల కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తన హాయంలో కూటమి ప్రభుత్వంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు బీజేపీ చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్ శీజులివి రాజు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగమల్లిక, చీపురుపల్లి బీజేపీ ఎస్సీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు కింతాడ ప్రదీప్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు యడ్ల సంతోష్, జనసేన జిల్లా కో ఆర్గనైజేషన్ సభ్యుడు కూర్మారావు, గ్రామంలో గల మహిళలు, యువత పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సబ్బులు ఆయిల్ బాటిల్స్ : చైర్ పర్సన్

సాలూరు, మార్చి 17 ప్రభాతవార్త



సాలూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ పారిశుధ్య కార్మికులకు సోమవారం ఉదయం చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ చేతుల మీదుగా సబ్బులు ఇంకా ఆయిల్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే వారి సమస్యలను కూడా త్వరలో పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమీషనర్ ప్రసాదరావు ,మేనేజర్ శివప్రసాద్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజీవ్ ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

కురుపాం, మార్చి 17 ప్రభాతవార్త



మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 662 మంది విద్యార్థులకు 658 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 4 గురు విద్యార్థులు పరీక్షలకు గైరాజరయ్యారని ఎంఈఓ ఎన్. సత్యనారాయణ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మలక్ష్మీపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 249 మంది విద్యార్థులకు 248 మంది హాజరవుగా ఒక విద్యార్థి గైరాజరయ్యారని, కురుపాం ఏపీ మోడల్ స్కూల్లో 211 మంది విద్యార్థులకు గాను 208 మంది విద్యార్థులు హాజరవుగా ముగ్గురు విద్యార్థులు గైరాజురయ్యారని, కురుపాం జడ్పీ పాఠశాలలో 162 మందికి 162 విద్యార్థులు హాజరయ్య పరీక్షలు రాశారని అన్నారు. మండల కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగినటువంటి పరీక్ష కేంద్రాలను ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి సందర్శించారు. విద్యార్థులకు ఉన్నటువంటి మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులకు త్రాగునీరు మౌలిక వసతులు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఫోటో :

## పాఠశాలకు నిప్పు పెట్టిన దుండగులు.. లక్ష రూపాయల నష్టం..

చీపురుపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



గుర్తు తెలియని దుండగులు చీపురుపల్లి పట్టణ శివారులో గల రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాలకు నిప్పు అంటించడంతో పాఠశాల భవనంలోని గదులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు విద్యాశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సోమవారం అధికారులు అందజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి చీపురుపల్లి పట్టణ శివార్లలో గల ఇంటిగ్రేటెడ్ వసతి గృహానికి సమీపంలో గల రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాల భవనంలో పాఠశాల గది తలుపులను బద్దలు కొట్టి గుర్తుతెలియని దుండగులు పాఠశాల భవనంలో నిప్పు రాజేశారు. ఈ ప్రమాదంలో పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులతో పాటు లైబ్రరీ పుస్తకాలు బీరువాలు ఫ్యాన్లు అగ్నికి ఆహుతయ్యాయి, అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కోసం నిల్వ చేసిన నిత్యవసర వస్తువులు కూడా అగ్నికి ఆహుతి అయినట్లు అధికారులు పరిశీలిస్తున్నారు. స్థానికంగా గమనించిన ఆనవాళ్లను బట్టి ఆకతాయి కొంతమంది మద్యం సేవించి స్కూలు తలుపులు బద్దలు కొట్టి అగ్ని ప్రమాదాన్ని జరిపినట్లు తెలుస్తుంది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ శాఖ నుండి డిఎస్పి రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, గరివిడి ఎస్ఐ లోకేష్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌ని కూడా రంగంలోకి దింపి దుండగుల కోసం పోలీసులు వెతుకులాట ప్రారంభించారు. ఈ మేరకు గరివిడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శక్తి యాప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి

నెల్లిమర్ల, మార్చి 17 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి సూచించారు. నెల్లిమర్లలో ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల భద్రత కోసం మహిళా దినోత్సవం సందర్భంగా తీసుకోవచ్చిన శక్తి యాప్ దిక్కు లేని దిశలా కాదని శక్తి యాప్ సమర్థవంతంగా పనిచేస్తుందని వనజాక్షి అన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు శక్తి యాప్ ఆపద్బాంధవి వంటిదని అన్నారు. గత వైసిపి పాలనలో మహిళలపై అనేక దాడులు... అత్యాచారాలు జరిగాయని ఆమె గుర్తు చేశారు. మహిళలకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు శక్తి యాప్ కీలకంగా పనిచేస్తుందని అన్నారు. వన్ టచ్ ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుందని తెలిపారు. ప్రతి మహిళలు ఈ శక్తీ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

రామభద్రపురం, మార్చి 17 ప్రభాతవార్త



:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్లోబల్ వ్యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఏ.తిరుమలప్రసాద్ తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయం, లైటింగ్ వంటి సౌకర్యాలు ముందస్తుగానే ఏర్పాటు చేసామని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 270మందికి గాను 269 మంది హాజరవ్వగా, గ్లోబల్ వ్యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 241మందికి గాను 238 మంది హాజరయ్యారని మొత్తం మండల పరిధిలో 511మంది విద్యార్థులకు గాను నలుగురు ఆబ్సెంట్ అయ్యి 507మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## కార్యకర్తలకు, ప్రజలకు భరోసాగా ఉంటాం..!.-కిమిడి నాగార్జున

విజయనగరం, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి

అను నిత్యం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు భరోసా కూడా కల్పిస్తామని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కలిశారు. తనకు వచ్చిన వినతులను ఆయనకు వివరించడంతో పాటు ఆ యా సమస్యలను పరిష్కరించాలని నాగార్జున కలెక్టర్ అంబేద్కర్‌ను కోరారు. నాగార్జున మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయంలో ఇకపై క్రమం తప్పకుండా ప్రజాదర్బార్ నిర్వహిస్తామని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలనూ వినతుల రూపంలో స్వీకరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతో నమ్మకంతో ప్రజలు కూటమికి ఓట్లేసి గెలిపించారని.. దానిని నిలబెట్టుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా ఉండాలన్నదే తమ అభిమతమని వివరించారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు విజయవంతం చేయండి

గరివిడి, మార్చి 17 ప్రభాతవార్త



గరివిడి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 9,10,11 తేదీల్లో గరివిడి లో నిర్వహించే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలను విజయ వంతం చేయాలని గరివిడి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు ,కళాకారులు కంబాల ఉమామహేశ్వరరావు, బి ఎస్.ఎన్. రాజు(రవి), అల్లం కనకేశ్వర రావు కోరారు. సాంస్కృతిక కళా వేదికగా నిలిచే గరివిడి గత 29 ఏళ్లుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించని దయనీయ స్థితి నెలకొందని వారు పేర్కొంటూ...గత కళా వైభవాన్ని గరివిడి లో సంతరించే పరిస్థితికి నాంది పలుకు తున్నామని వారన్నారు. కళా వైభవాన్ని ,సాంస్కృతిక వారసత్వాన్ని నిలిపే ప్రయత్నానికి స్థానికులు అండ,దండలు అందివ్వాలని వారు కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేటి నాటికలు ఎంపిక చేసి పోటీల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఎందరో కళాకారులు కి నిలయంగా, కళామతల్లి ముద్దుబిడ్డల కు వేదికగా నిలిచే గరివిడి కళాకారులు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకొని గరివిడి ఖ్యాతి ని జాతీయ స్థాయిలో నిలిపారని వారు పేర్కొన్నారు. అటువంటి గరివిడి లో గత కళా వైభవానికి మళ్ళీ ఊపిరి పోసేందుకు నడుం బిగించామని అందుకు కళాకారులు, కళాభిమానులు జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు విజయవంతం చేయాలని కంబాల,అల్లం,బి ఎస్.ఎన్. కోరారు. 29 ఏళ్ళు గా సాంస్కృతిక కార్యక్రమాలు లేక బోసి పోయిన గరివిడి లో గరివిడి కల్చరల్ అసోసియేషన్ నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు కి చేయూత అందివ్వాలని వారు ముక్తకంఠంతో కళాభిమానులకు కోరారు.

## నాటుసారాతో పట్టుపడ్డ వారిపై పిడి యాక్ట్.. ఎక్సైజ్ సీఐ జనార్ధన్

గజపతినగరం, మార్చి 17, ప్రభాతవార్త



నాటు సారా తయారీదారులు, వాటిని సరఫరా చేసే వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.జనార్ధన్ రావు హెచ్చరించారు. సోమవారం సర్కిల్ పరిధిలోని మెంటాడ మండలం ఆంద్ర గ్రామంలో సీఐ జె. జనార్దన్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకై ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.వీ లో భాగంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాటు సారాయి తాగడం వలన వచ్చే అనర్దాలు వివరించారు. నాటు సారా పూర్తిగా అరి కట్టేందుకు పోలీసు రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ తో ధాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమం లో కేసుల్లో పట్టుబడిన వారికి ప్రభుత్వ పథకాలు నిలిపి వేయబడతాయని, పలు మార్లు పట్టుబడితే ఎమ్మార్వో ఎదుట హాజరు పరిచి కనీసం 50 వేల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు జరిమానా విధించి రిమాండు కు తరలించడం జరుగుతుందన్నారు. అలాగే పి.డి యాక్ట్ ప్రయోగించి కనీసం ఆరు నెలలు వరకు రిమాండు కు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ పి. నరేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు పి. బి. ఎస్. వి. ఆర్. రాజు, లోకాభి రామ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పది పరీక్షలు

దత్తిరాజేరు, మార్చి 17 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు మూడు కేంద్రాలలో విద్యార్థులుకు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు వెంకట్రావు సుధాకర్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెదమానాపురం జడ్పీ హైస్కూల్లో 134 మంది విద్యార్థులకు 134 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు అన్నారు మరడాం జడ్పీ హైస్కూల్లో 192 మంది విద్యార్థులకుగాను 191 మంది పరీక్షకు హాజరుకాగా ఒకరు పరీక్షకు హాజరు కాలేదన్నారు దత్తి రాజేరు జడ్పీ హైస్కూల్లో 110 మందికి 110 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అన్నారు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్ పగడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న ఉత్పత్తిని రైతులు అమ్మకం

లక్కవరపుకోట, మార్చి 17 ప్రభాతవార్త

ఎల్ కోట మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దారు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న ఉత్పత్తిని రైతులు అమ్మకం చేయడం జరిగింది వీరు అమ్మకానికి పెట్టిన ఉత్పత్తులకు విశేష స్పందన లభించింది ప్రతి సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మడం జరుగుతుంది. ఈ ఉత్పత్తులు లింగంపేట యూనిట్ చందులూరు యూనిట్ లోగల మార్లపల్లి చందలూరు లచ్చంపేట రేగ కిత్తన్నపేట సంతపేట గ్రామాల్లో గల రైతులు సాగు చేస్తున్నారు ఎటువంటి రసాయనాలు వాడకుండా వ్యవసాయము చేయగా వచ్చిన స్వచ్ఛమైన ఆకుకూరలు కాయగూరలు అమ్మడం జరుగుతుంది. కావున స్థానిక ప్రజలందరూ కూడా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులని ప్రోత్సహించవలసిందిగా సి ఆర్ పీ లక్ష్మి పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులు వినియోగించడం వలన నేటి సమాజంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది వాటి నుండి విముక్తి పొందడంతో పాటు వారి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవడం ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ వై కిషోర్ రంగారాయపురం ఎంపీటీసీ భర్త కలవలపిల్లల జగ్గన్నదొర అధికారులు, సి ఆర్ పి లక్ష్మి, ఐ సి ఆర్ పి గాయత్రి,రాధిక పాల్గొన్నారు.

## సమస్యలకు వారంలోనే పరిష్కారం చూపాలి :జిల్లా కలెక్టర్

పార్వతీపురం, మార్చి 17 ప్రభాతవార్త



వినతుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 106 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారితో కలిసి స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారించాలన్నారు. ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారాన్ని అందించాలని తెలిపారు. ధరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ విజ్ఞప్తులపై నిర్లక్ష్యం పనికిరాదని తెలిపారు. మండల స్థాయిలో సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదే సమస్యపై అర్జీదారు పిజిఆర్ఎస్ కు రాకుండా ఉండేలా సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 54 వినతులు



**సీతంపేట, మార్చి 17 ప్రభాతవార్త**

ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 54 వినతులు వచ్చినట్లు ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి తెలిపారు. భామిని మండలం బొడ్డగూడ గ్రామానికి చెందిన బిడ్డిక సింగన్న కిరాణాషాపు లోన్ మంజూరు చేయాలని సీతంపేట మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన బిడ్డిక అప్పారావు చేపల చెరువు మంజూరు చేయాలని ఇసపరాయిగూడ గ్రామానికి చెందిన సవర ఎల్లయ్య తమ గ్రామానికి వరదగోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మండ గ్రామానికి చెందిన నిమ్మక పార్వతి ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోరు మంజూరు చేయాలని మెళియాపుట్టి మండలం ఎగువబగడ గ్రామానికి చెందిన సవర అర్జున్ మేకల లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పీహెచ్‌ఓ వెంకట గణేష్, డిప్యూటీ డీఈఓ కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీడీ శ్రీహరిరావు, వెలుగు ఏపీడీఓ సన్యాసిరావు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, మార్చి 17 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ధరఖాస్తుదారుల నుంచి 184 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, మునిసపల్ అడ్మినిస్ట్రేషన్, గృహనిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవాదాయ శాఖ, భూగర్భ గనులు, ఇరిగేషన్, డ్వామా, ట్రెజరీ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ ఎల్.ఎన్.వి.శ్రీధర్‌రాజు ఉన్నారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 21న సీతంపేట వైటీసీలో జాబ్‌మేళా

**సీతంపేట, మార్చి 17 ప్రభాతవార్త**

సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ నెల 21న సీతంపేట వైటీసీలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ, అసెంబ్లీ ట్రైనీ, ప్రొడక్షన్ ట్రైనీ, మిషన్ ఆపరేట్ ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు గల యువతీ యువకులు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో 6 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. 6 కంపెనీల్లో 250 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెల వేతనం 16వేల రూపాయలు నుంచి 20వేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు పూర్తి వివరాలకు 7032060773, 7993795796, 9154662567 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## వాల్యూ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్

**టెక్కలి, మార్చి 17 ప్రభాతవార్త**

సింగపూర్ ఎయిర్‌లైన్స్ యొక్క తక్కువ ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్, ఏవియేషన్ వీక్ నెట్ వర్క్ యొక్క ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ వరల్డ్ నిర్వహించిన 51వ ఏటిడబ్ల్యు ఎయిర్‌లైన్ ఇండస్ట్రీ అచీవ్‌మెంట్ అవార్డులలో వాల్యూ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్ బిరుదును అందుకుంది. విమానయాన పరిశ్రమలో అత్యంత గౌరవనీయమైన ప్రశంసలలో ఒకటిగా విస్తృతంగా పరిగణించబడుతున్న ఏటిడబ్ల్యు ఎయిర్‌లైన్ ఇండస్ట్రీ అచీవ్‌మెంట్ అవార్డులు వాయు రవాణ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. గ్రహీతలకు ఏవియేషన్ వీక్ నెట్‌వర్క్ యొక్క ఏటిడబ్ల్యు సీఏపీఏ రూట్స్ నుంచి ఎడిటర్లు విశ్లేషకుల ప్యానెల్ ఎంపిక చేస్తోంది.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**కొత్తూరు, మార్చి 17 ప్రభాతవార్త**



ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి 31 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు మండల కేంద్రం కొత్తూరులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హోలీక్రాస్ క్రిస్టియన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్, నివగాం జెడ్పీహెచ్‌ను పరీక్షా కేంద్రాలుగా చేసుకుని సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్షకు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 237 మందికి 237 హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఎ.గోవిందరావు తెలిపారు. స్థానిక హోలీక్రాస్ పరీక్షా కేంద్రంలో 205 మందికి 204 మంది హాజరై ఒకరు గైర్హాజరైనట్లు సీఎస్ బి.వెంకటరమణ తెలిపారు. వంశధార నదీతీర గ్రామం నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 259 మందికి 257 మంది హాజరవ్వగా ఇద్దరు ప్రైవేటు విద్యార్థులకు గాను ఇద్దరు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ధర్మాన కృష్ణవేణి తెలిపారు. మొదటి రోజు ఈ మూడు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ సందర్శించడం విశేషం. ఈ మూడు పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. ఈ మూడు కేంద్రాల్లో విద్యార్థుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు

**కంచిలి, మార్చి 17 ప్రభాతవార్త**

ఈ నెల 17 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. కంచిలి మండలంలో మొత్తం నాలుగు సెంటర్లలో 699 మందికి గాను 696 మంది హాజరై ముగ్గురు గైర్హాజరైనట్లు ఎంఈఓలు తెలిపారు. కంచిలి ఎపీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ స్కూల్‌లో 145 మంది విద్యార్థులకు 144 మంది హాజరై ఒకరు గైర్హాజరయ్యారు. జెఎంజె పాఠశాలలో 216 మందికి గాను 214 మంది హాజరై ఇద్దరు గైర్హాజరయ్యారు. జెడ్పీహెచ్ఎస్ ఎంఎస్‌పల్లిలో 142 మందికి 142 మంది హాజరయ్యారు. ఎపిఎంఎస్ ఎంఎస్‌పల్లిలో 196 మందికి 196 మంది హాజరయ్యారు.

## 19న కొత్తమ్మతల్లి మొదటి వార్షికోత్సవం

**కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త**



మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఈ నెల 19వ తేదీన శ్రీకొత్తమ్మతల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, గ్రామ సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామిలు సోమవారం తెలిపారు. వందలాది మంది భక్తులు, గ్రామస్తులచే వేద పురోహితులు సుసరాపు కృష్ణబాబు ఆధ్వర్యంలో మేళతాళాలు, కోయి డాన్సులతో అమ్మవారిని ఊరేగింపుగా తిరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మహిళ భక్తులు ప్రతి ఇంటి నుంచి ముర్రాటలు తీసుకు వచ్చి అమ్మవారికి నీలాభిషేకం చేశారని, మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 4వేల మందికి అన్నదాన కార్యక్రమం గ్రామస్తుల సహకారంతో జరుగుతుందని, అలాగే సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజలు జరపబడతాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదం స్వీకరించాలని వారు కోరారు.

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు... ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు



**వీరఘట్టం, మార్చి 17 ప్రభాతవార్త**

మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నీలానగరం పరీక్షా కేంద్రంలో 159 మంది, వీరఘట్టం హైస్కూల్‌లో 146 మంది, గంగంపేట ఆశ్రమ పాఠశాలలో 133 మంది పరీక్షలు రాసారు. కాగా వీరఘట్టం బాలికోన్నత పాఠశాలలో 160 మందికి 155 మంది, బిటివాడలో 136 మందికి 135 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. మొత్తం ఆరుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై జి.కళాధర్ ఆయా పరీక్షా కేంద్రాల్లో బందోబస్తుగా తమ సిబ్బందిని నియమించారు.

## 10వ తరగతి విద్యార్థి అదృశ్యం



**కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త**

మండలం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో గల జగనన్న కాలనీకి చెందిన 10వ తరగతి విద్యార్థి సంపతిరావు విక్రాంత్ అదృశ్యమయ్యాడని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సంపతిరావు రమేష్, రేవతిలు ఫిర్యాదు చేశారని స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే విక్రాంత్ సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా ఆదివారం మధ్యాహ్నం ఇంటి వద్ద తల్లిదండ్రులు చదువు విషయంలో మందలించగా బయటకు వెళ్లిపోయాడు. సాయంత్రంకు ఇంటికి వస్తాడులే అనుకున్న తల్లిదండ్రులు రాత్రి అయినా ఇంటికా రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా 10 పరీక్షలు ప్రారంభం

**కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త**

మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సోమవారం తెలుగు పరీక్షలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్షలు రాసారు. కోటబొమ్మాళి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 842 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా కోటబొమ్మాళి జిల్లా పరిషత్ పాటశాలలో ఏ సెంటర్‌లో 220 మందికి 220 మంది విద్యార్థులు, బి సెంటర్‌లో 112 మందికి 111 మంది, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 292కి 287 మంది, నిమ్మాడ జిల్లా పరిషత్ పాఠశాలలో 154 మందికి 153, తిలారులో 64 మందికి 64 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల వ్యవసాయాధికారి ఎల్.వి.ప్రతాప్ తెలిపారు.

## ఘనంగా షిరిడీసాయి ఆలయ 5వ వార్షికోత్సవం

**కొత్తూరు, మార్చి 17 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం గులివిందలపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ షిరిడీసాయినాధుని ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, యశోదమ్మ దంపతులచే పాలాభిషేకంతో పాటు వివిధ రకాల అర్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దీంతో పాటు గ్రామంలో వెలసిన కాశీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవములు మామిడి మమత దంపతులచే ఘనంగా జరిగాయి. ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం గావించారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమానికి గులివిందలపేట గ్రామస్తులతో సహా చుట్టుప్రక్కల పరిసర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని సాయినాధుని ఆశీర్వచనాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మోకాలి శస్త్రచికిత్సకు స్వస్తి పలకండి

**బలగ, మార్చి 17 ప్రభాతవార్త**

మోకాలి శస్త్రచికిత్సకు ఇకపై స్వస్తి పలకవచ్చని మినిమల్లీ ఇన్వాసివ్‌తో ఉపశమనం పొందవచ్చని కిమ్స్ హాస్పిటల్స్ (విశాఖపట్నం) న్యూరో, ఇంటర్వెన్షనల్ రేడియోలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటేష్ పోతుల తెలిపారు. తీవ్రమైన మోకాలి మార్పిడి (కీ రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్స తప్పనిసరి అనిపించవచ్చన్నారు. అయితే ఇప్పుడు కొత్త మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియ, జెనిక్యూలర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (జీఏఈ) అనేది ప్రత్యామ్నాయంగా మారిందన్నారు.

## కొత్తగా రెండు అంగన్వాడీ కేంద్రాలు మంజూరు

**సీతంపేట, మార్చి 17 ప్రభాతవార్త**

సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కొత్తగా రెండు అంగన్వాడీ కేంద్రాలు మంజూరైనట్లు సీడీపీఓ పి.రంగలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్రిపాడు పంచాయతీ రేగులగూడ, మండ పంచాయతీ దిగువ బుడగరాయ్ గ్రామాల్లో పీఎం జన్మన్ పథకం కింద అంగన్వాడీ కేంద్రాలు మంజూరయ్యాయని వీటికి సంబంధించి హెల్పర్ పోస్టులు భర్తీకి ఈ నెల 19న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం 18న సిడీపీఓ కార్యాలయానికి వచ్చి హాల్ టిక్కెట్లు తీసుకెళ్లాలని కోరారు.

## పదోన్నతులు కల్పించాలని రైల్వే కార్మికులు ధర్నా



**ఆముదాలవలస, మార్చి 17 ప్రభాతవార్త**

ఎన్ఎఫ్ఐఆర్ జిఎస్ డాక్టర్ ఎం.రాఘవయ్య ఆదేశాలు మేరకు సోమవారం నుంచి ఈనెల 21వ తేదీ వరకు ఈస్ట్‌కోస్ట్ శ్రామిక్ కాంగ్రెస్ ప్రకటించిన ధర్నాను నిర్వహించారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆర్.సి.సాహో, జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్‌కుమార్ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం రోడ్డు బ్రాంచ్, నౌపడ బ్రాంచ్ ఇన్‌చార్జ్ మెట్ట అనిల్‌చంద్ర, బ్రాంచ్ సెక్రటరేరియల్ సీపాన దంతేశ్వరరావు, బి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం రోడ్డు కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం రైల్వే కార్మికులు నిర్వహించారు. ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలని అన్నారు. కార్మికులకు సకాలంలో పదోన్నతులు కల్పించాలని కోరారు. వీటన్నింటిపై ధర్నా నిర్వహించి డివిజనల్ రైల్వే మేనేజర్, ఏడీఎస్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నౌపడ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

**ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త**



పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పది కేంద్రాల్లో 1482 మంది విద్యార్థులకు గాను 1473 మంది హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్ మరియు ప్రైవేటు విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వ హిస్తున్నారు. ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఎన్టీఆర్ సుజల పథకం వినియోగంలోకి తీసుకురండి

**ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త**



సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల్లో ఎన్టిఆర్ సుజల పథకం వినియోగంలోకి తీసుకు రావాలని తెలుగుదేశం నాయకులు దక్కత కామేశ్వరరావు, లోపింటి పద్మనాభంలు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కె.రామారావుకు వినతిపత్రం అందజేశారు. కేశుపురం పంచాయతీ సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల్లో నీటి పథకాలు మరమ్మతులకు గురయ్యాయని కిడ్నీ బాధితులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో నీటి సరఫరా చేయాలని కోరారు.

## బీసీ కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తులాహ్వానం

**ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త**

జిల్లా బిసి కార్పోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి రుణాల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. లక్ష నుంచి 5లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తారని, 50వేల రూపాయల నుంచి 2లక్షల వరకు సబ్సిడీ ఉంటుందని చెప్పారు. బీసీ లబ్ధిదారులు ఏపీఓ ఎంఎంబిఎస్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అలాగే బీసీలతో పాటు ఇతర అన్ని సామాజిక వర్గాల మహిళలకు 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారికి టైలరింగ్ శిక్షణ అందించి కుట్టుమిషన్లు అందజేస్తామని చెప్పారు. సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

శ్రీకాకుళం వార్త



## ప్రభుత్వం తమకు ప్రత్యేకత కల్పించాలి

**జలుమూరు, మార్చి 17 ప్రభాతవార్త**



మండల పరిధిలో ఉన్న 40 గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కె.అప్పలనాయుడుకు తాము నిర్వహిస్తున్న విధులను గూర్చి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం సోమవారం అందజేశారు. పంచాయతీ పరిధిలో అన్ని పనులు తామే నిర్వహిస్తున్నట్లు, ప్రభుత్వం తమకు ప్రత్యేకత కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు శ్రవణకీర్తన మహోత్సవం

**ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త**

ఇస్కాన్ ఆధ్వర్యంలో మంగళవారం సురంగిరాజా మైదానం శ్రవణ కీర్తన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్రిదండి సన్యాసి బట్టివికాస స్వామి మహరాజ్ హాజరవుతారని చెప్పారు. సాయంత్రం నగర సంకీర్తన, ప్రవచనాలు, నాటక ప్రదర్శన, అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలలో 675/674

**జలుమూరు, మార్చి 17 ప్రభాతవార్త**

మండలంలోని పదవ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు సోమవారం 675/674 విద్యార్థులు మొదటి రోజు తెలుగు పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లోని ఒక్క గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోని కేంద్రంలో విద్యార్థి తెలుగు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

## సూపర్‌సిక్స్ నీ జాడ ఎక్కడ?

### సీపీఎం నాయకులు ఆనందరావు

**నందిగాం, మార్చి 17 ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను ఒకటి అమలు చేయడం లేదని సీపీఎం నాయకులు బి.ఆనందరావు అన్నారు. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా వజ్రపు కొత్తూరు మండలం నగరంపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పెట్టుబడికి 20వేల రూపాయలు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ బీసీ, ఎస్టీ, ఎస్సీలకు 50 సంవత్సరాలకే పింఛను, తల్లికి వందనం ఈ హామీలన్నీ నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. పై హామీలు అమలు చేయలేదు సరి కదా ప్రజలపై భారాలు మోపుతున్నారని అందుకు ఉదాహరణ విద్యుత్ చార్జీలే అని ఆయన అన్నారు. గత టీడీపీ పరిపాలనలో ఏ అంశాలపై ప్రజలు ప్రతిఘటించారో అవే అమలు చేయాలని పూనుకున్నారని వారన్నారు. టి.భాస్కరరావు మాట్లాడుతూ పెన్షన్లు మూడు లక్షల వరకు రద్దు పరిచి వికలాంగుల జీవితాలతో ఆట్లాడుకునే చర్యలు చేపడతారని ఆయన అన్నారు. అదే జరిగిగే రాష్ట్రంలో ఉన్న మిగతా ప్రజానీకాన్ని కూడగట్టి ప్రతిఘటిస్తామని ఆయన అన్నారు. బి.సుగుణావతి మాట్లాడుతూ నగరంపల్లి గ్రామంలో ఉన్న కాలనీకి రోడ్డు లేక గుంతలు ఏర్పడి నీరు పేరుకుపోయి దోమలు విస్తరిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నగరంపల్లి వీధి చివరల్లో వీధిలైట్లు లేక అవస్థలు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని ఆమె అన్నారు. వీటిపైన ఈ నెల 24వ తేదీన నగరంపల్లి సచివాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.మోహనరావు, ఎన్.చంద్రయ్య, బి.రామకృష్ణ, బి.లక్ష్మి, ఎన్.ఈశ్వరమ్మ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర



**సోంపేట, మార్చి 17 ప్రభాతవార్త**

అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి పది సంవత్సరాల తొమ్మిది మాసాలు గడచినా గత తెలుగుదేశం ప్రభుత్వ యుద్ద ప్రాతిపదికన కంపెనీ ఆస్తులను అటాచ్‌మెంట్ చేసినప్పటికీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపు చేయడంలో తాత్సారం చేసి విఫలమైంది. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మాట తప్పి అగ్రిగోల్ బాధితుల సమస్యలు గాలికి వదిలేసింది. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసింది. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ తొమ్మిది మాసాల కాలయాపన చేయడం నెల్లూరు, ప్రకాశం మరికొన్ని జిల్లాల్లో కోట్లాదిగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్లగొట్టడం బాధితులు మరోసారి తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆలోచన ఉన్నట్లు కనిపిస్తున్న నేటి వరకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టలేదు. అగ్రిగోల్డ్ కంపెనీ మాటల నమ్మి 8 రాష్ట్రాల్లో 32 లక్షల మంది 6380 కోట్లు అగ్రిపరివార్ స్కీములు పేరుతో మరికొన్ని వందల కోట్లు అగ్రిగోల్డ్ కంపెనీ సమీకరించి డిపాజిట్‌దారులకు మోసం చేసిన విషయం అందరికీ తెల్సిందే. డిపాజిట్‌దారులకు న్యాయం కొరకు మనం చేస్తున్న పోరాటం నేడు తుది దశకు చేరి మన కష్టార్జితం మనకు దక్కాలని అందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం అగ్రిగోల్డ్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి పుక్కళ్ల అరేలమ్మ ఆధ్వర్యంలో బాధితులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఈ కార్యక్రమంకు పెద్దసంఖ్యలో అందరూ వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు నియంత్రణకు ఆటోలకు నెంబర్లు ఏర్పాటు

**వీరఘట్టం, మార్చి 17 ప్రభాతవార్త**



నేరాల నియంత్రణ దృష్టిలో పెట్టుకుని వీరఘట్టం మండలం నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే ఆటోలకు సీరియల్ నెంబర్లను ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్సై జి.కళాధర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పార్వతీపురం వైపు వెళ్లే శ్రీనవదుర్గ ఆటో యూనియన్ సభ్యుల ఆటోలకు సీరియల్ నెంబర్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఆటోలకు ఈ నెంబర్లను ప్రవేశపెట్టడం ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. ప్రయాణీకులు ఎవరైనా ఆపదలో ఉన్నా లేదా అపరిచితులను, నిషేదిత వస్తువులను తీసుకెళ్లడం గాని ఇతరత్రా సమస్యలు వచ్చినా కూడా వెంటనే ఆటోకి ఇరువైపులా ఉన్న సీరియల్ నెంబర్‌ను గుర్తించి వెను వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని ఎస్సై అన్నారు. ఈ సందర్భంగా వీరఘట్టం నుంచి పార్వతీపురం వైపు, జియ్యమ్మవలస మండలం వైపు, పాలకొండ మండలం వైపు అలాగే వీరఘట్టం నుంచి వివిధ ప్రాంతాల వైపు వెళ్లే ఆటోలకు ఈ స్టిక్కర్లను పంపిణీ చేసి అతికించేటట్లు ఏర్పాటు చేశారు. దీని వలన క్రైమ్ రేటును తగ్గించేందుకు వీలు కలుగుతుందని ఎస్సై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ అధ్యక్షులు చుక్క శ్రీనివాసరావు సభ్యులు ఆటో యజమానులు, వర్కర్లు తదితరులు ఉన్నారు.

18-3 pg 9 cheli.qxd:18-3 pg 9 cheli.qxd 1/1/02 6:19 AM Page 1



# మహాకుంభ్‌లో మహిళా కళాకారులు !




**ప్రపంచ నలుమూలల నుంచి మహా కుంభ్‌లో మహిళా కళాకారులు తమ చిత్రకళ ప్రదర్శనతో పర్యావరణ సంరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగించారు.**

సాట్స్ పిక్చర్స్ వంటి విజువల్ స్టోరీల ద్వారా అందరికీ సమాచారాన్ని అందించడం చాలా సులభం, అందుకే కామిక్ బుక్‌ని ఉపయోగించి వ్యర్థాలను వేరు చేయడం, రీసైక్లింగ్ చేయడం గురించి విజువల్ స్టోరీని చెప్పడానికి ప్రయత్నించాము. విభిన్న నేపథ్యాలతో ప్రపంచం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చే ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందిస్తున్నాం. ఈ కళ ప్రజలను ఆలోచింపజేస్తుంది. ఈ ప్రచారం ద్వారా, అందరిలో పర్యావరణ స్పృహను పెంచడం మా లక్ష్యం, మేము 12 కిలోమీటర్ల నది ఘాట్‌లలో మహిళలు దుస్తులు మార్చుకునే గదులలో మా అర్జాను ఏర్పాటు చేసాము మరియు పర్యావరణ అవగాహనతో పాటు ఈ కామిక్స్‌లో వివిధ స్త్రీ పాత్రలను చేర్చాము. స్వదేశంలోను, విదేశాలలోను స్త్రీల కృషి వీటిలో ప్రతిబింబిస్తుంది. వ్యర్థాల తొలగింపులో మహిళా పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి సమాజానికి ఒక సహకారంగా పరిగణించబడుతుంది. అలాగే, వ్యర్థాలను ఎలా వేరు చేయాలో చెప్పే ఈ కళ అందరికీ సమాచారాన్ని చేరవేయడానికి అద్భుత మైన సాధనంగా ఉపయోగపడు తుంది. మేం రూపొం దించిన గ్రాఫిక్ కథనాలు ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా మంచి సందేశాన్ని అందించడానికి దోహదపడతాయని ఈ ప్రచారంలో పాల్గొన్న కామిక్స్ కళాకారిణి ప్రియదాలి మహకుంబ్ కోకాకోలాకు అనుబంధంగా ఉన్న 'ఆనందన' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కామిక్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న మహిళా కళాకారు లందరూ పాల్గొని వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేశారు



## కేంద్ర సంస్థల్లో అత్యుత్తమ ప్రతిభతో..

కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ఏటా 'ఎక్సలెంట్ ఉమెన్ ఎంప్లాయీ' అవార్డులు అందజేస్తారు. వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన విప్స్ ప్రభుత్వ రంగ సంస్థల మహిళా ఉద్యోగుల కోసం ఒక వేదిక వీటిని అందిస్తుంది. ఇటీ వల ఢిల్లీలో 35వ మహాసభలు జరిగాయి. భారతదేశం మొత్తం మీద ఆరుగురికి అవార్డులు ఇవ్వగా మొదటి ఇద్దరిని విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యో గులు అందుకున్నారు. వాళ్లే గైనకాలజీ విభాగాధిపతి, చీఫ్ స్పెషలిస్ట్ గుత్తాల సుజాత, మాధారం డోలమైట్ మైన్స్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రేష్మా సుల్తానా.



**అది మొదటి కొవిడ్ గర్భిణి కేసు .... సుజాత ...** విశాఖ ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఎండీ (గైనకాలజీ) చేశాను... 2005లో స్టీల్ ప్లాంట్ లో మెడికల్ ఆఫీసర్‌గా చేరాను. ప్రస్తుతం గైనకాలజీ విభాగం అధిపతిగా పనిచేస్తున్నాను. వారు ప్రతి సంవత్సరం వందల శస్త్రచికిత్సలు చేస్తారు. అయితే లాక్‌డౌన్‌లో జరిగిన ఓ సంఘటన మాత్రం ఇంకా మర్చిపోలేక పోతున్నాను. కరోనా రాకతో ప్రైవేట్ ఆస్పత్రులు గర్భిణికి చికిత్స చేసేందుకు నిరాకరించాయి. కానీ డాక్టర్‌గా నా కర్తవ్యాన్ని మాత్రం మర్చి పోలేను. అందుకే స్టీల్‌స్టాన్ యాజమా న్యంతో మాట్లాడి అత్యవసరంగా సిజేరి యన్ చేసి తల్లీ బిడ్డను కాపాడాను. రాష్ట్రంలో ఇది తొలి కోవిడ్ పాజిటివ్ ప్రెగ్నెన్సీ కేసు. మరోసారి, కవలలను మోస్తున్న గర్భిణీ స్త్రీకి కడుపులో ఉమ్మనీరు లేదు. ఐదు నెలల పాటు ఆసుపత్రిలో ఉంచి క్షేమంగా ప్రసవించారు. ఇన్నేళ్ల సర్వీసులో ఇలాంటి కేసులు ఎన్నో..మాది మధ్య తరగతి కుటుంబం. నలుగురు అన్నదమ్ముల్లో నేను పెద్ద. నా ఇద్దరు కూతుళ్ల కోసం. ఒంటరి తల్లిలా చూసుకుంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహి స్తోంది. ఉక్కు హాస్పిటల్ తరపున 10 పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించాను. అవి జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. మూడు ఉత్తమ అవార్డులు అందుకుంది. 2022లో మాతృ సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆయనను 'నెహ్రూ అవార్డు'తో సత్కరించింది. విశాఖ ఉక్కు సీఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలికలకు మానసిక ఒత్తిడిపై కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు ఆరోగ్యంపరిశుభ్రతనెలవారీ జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నాం. చికిత్సకు ముందు, రోగి యొక్క బాధలను ఓపికగా వింటాడు, చిరునవ్వుతో మరియు వారి భయాన్ని పోగొట్టేలా చూసుకుంటాడు. అందుకే నా దగ్గరికి వచ్చేవారిని నమ్ముతాను. ఈ సేవలకు గుర్తింపుగా తాజాగా 'ఎక్సలెంట్ ఉమెన్' 'ఉద్యోగి' వచ్చింది. ఆడపిల్లల హక్కులు, వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలనేది నా ఆలోచన.



**అక్కడ పనిచేయడం సవాలే.. రేష్మాసుల్తానా.**

నాన్న సింగరేణి కార్మికుడు. అమ్మ ఇంట్లో చిన్న దుకాణం నడుపుతోంది. నేను నాలుగో సంతానం. కొత్తగూడెం సింగరేణి పబ్లిక్ స్కూల్లో చదివాను. హైదరాబాద్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుల్లో ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ, డీఎంఎల్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ చేశారు. నేను 1996లో మాచారం మైన్స్ హెల్త్ సెంటర్‌లో విశాఖపట్నం స్టీల్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా చేరాను. ఖమ్మం నుంచి 45 కిలోమీటర్ల దూరంలో డోలమైట్ గనులున్నాయి. ఇది చాలా మారుమూల ప్రాంతం. నాకు ఉద్యోగం వచ్చేంత వరకు అలాంటి ప్రదేశమేంటో తెలియదు. రవాణా సౌకర్యం లేదు. అలాంటి చోట 27 ఏళ్లుగా పనిచేస్తున్నాను. కార్మికులకు రక్త పరీక్షలతో పాటు గత మూడేళ్లుగా ఫార్మాసిటీ బాధ్యతలు నిర్వహిస్తున్నాను. అక్కడ ఫార్మాసిస్ట్ రిటైరయ్యాక ఆ బాధ్యతలు కూడా నేనే చూసుకున్నాను. అంతేకాదు, ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులు, కార్మికులకు రెండేళ్లకోసారి నిర్వహించే ఆరోగ్య పరీక్షల రికార్డులు మొదలైన వాటిని నేను చూసుకుంటాను. ఫార్మసీ మేనేజ్‌మెంట్, ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉత్తమ సేవలందించినందుకు ఈ అవార్డు లభించింది. నేను ఆర్ఐఎన్ఎల్ నుండి లాంగ్ సర్వీస్ అవార్డు, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ అవార్డులను అందుకున్నాను. మావారు సాంఘిక సంక్షేమ శాఖలో ఏఆర్‌సిగా పనిచేస్తున్నారు. పాప హైదరాబాద్‌లో బీటెక్ చదువుతోంది.

# జుట్టు విషయంలో ఈ జాగ్రత్తలు అవసరం



ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు పరుగులు తీస్తూనే ఉంటాం. ఈ క్రమంలో తలస్నానం చేసిన తర్వాత త్వరగా ఆరిపోయేలా డ్రైయర్లు వాడుతున్నారు కొందరు. ఇది మంచిది కాదు. ఇది జుట్టును మరింత పొడిగా చేస్తుంది. ఈ క్రమంలో జుట్టు విషయంలో తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.



జుట్టు తడిగా ఉన్నప్పుడు.. డ్రైయర్‌లను ఉపయోగించడమే కాదు, తల స్నానం చేసిన వెంటనే టవల్‌తో మీ జుట్టును రుద్దడం ద్వారా పొరపాటు చేయడం వల్ల చిక్కులు మరియు మరింత విరిగిపోయే అవకాశం ఉంది. జుట్టు తడిగా ఉన్నప్పుడు కూడా, కొంత దువ్వెన మరియు అల్లిన. ఇలా చేస్తే బలహీన మైన మూలాల నుంచి వెంట్రుకలు రాలిపోతాయి. అంతే కాకుండా తల పూర్తిగా ఆరకపోతే కాస్త ఇబ్బంది గా కూడా ఉంటుంది. శిరోజాలకు నేరుగా వద్దు.. జుట్టు తడిగా ఉన్నప్పుడు జుట్టు ఉత్పత్తులను అప్లై చేయ కూడదు. అలాగే తల నుంచి సువాసన రావడానికి హెయిర్ స్ప్రేలు ఉపయోగిస్తాం. వాటిని నేరుగా తలపై స్ప్రే చేయవద్దు, వాటిలోని రసాయనాలు మరియు ఆల్కహాల్ జుట్టుపై ప్రభావం చూపుతాయి. అందుకే చేతులకు స్ప్రే చేసి తర్వాత జుట్టుకు పట్టించాలి. చేతులు, కాళ్లపై చర్మాన్ని తొలగించే ముందు ఎక్కువసేపు నీటిలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పుడు, రేజర్ అవాంఛిత రోమాలను తొలగించడానికి ప్రయ త్నిస్తే, అది పూర్తిగా అదృశ్యమవుతుంది. చర్మంపై గీతలు పడే అవకాశాలు లేవు. అలాగే వెంట్రుకలను తొలగించేం దుకు షేవింగ్ క్రీమ్ మాత్రమే వాడాలి. బాడీ వాష్‌ని ఉపయోగించ కూడదు.

# పనస దివ్యౌషధం

**చూపు చురుగ్గా :** పనసపండులో 'ఎ' విటమిన్‌తోపాటుపాటు, కెరోటినాయిడ్లు పెద్ద మొత్తంలో ఉంటాయి. మీ కంటిచుట్టూ ఉండే మ్యాకస్‌పొరని కాపాడి చూపు మందగించకుండా చూస్తాయి. వయసు పెరిగే కొద్దీ కాస్త నెమ్మదించడం సహజమే కానీ, మార్పు తగ్గుతుంది

**అలపాట నిన్ను వేధిస్తున్నదా?** రక్తహీనత ఉన్నవారు ఎప్పుడూ అలసి పోతారు. ఈ సమస్య నుంచి బయట పడాలంటే పనస దివ్యౌషధం. ఇందులో విటమిన్ 'సి' పుష్కలంగా ఉం టుంది. దాంతో మన తీసుకునే ఆహారంలోని ఐరన్‌ని శరీరం తేలికగా గ్రహిస్తుంది.



**అష్టమాతో ఇబ్బంది...** ఈ సమస్య ఉన్న వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. వాతావరణంలో కాలుష్యం సమస్య మరింత సమస్యాత్మకమైనది. అలాంటప్పుడు ఆవిరితో ఉడికించిన సనసా మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. కారణం ఆవిరిలోని బయో ఫ్లేవనాయిడ్స్ ఆస్తమా నుండి ఉపశమనం కలిగిస్తాయి.

**ఎముకలు విరగకుండా:** ఓ వయసు పెరిగే కొద్దీ శరీరంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయి. మహిళల్లో ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే ఎముకలు విరిగిపోతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే పనసలను తరచుగా ఆహారంలో చేర్చుకోవాలి. ఎందుకంటే ఈ పండులో క్యాల్షియం లెవెల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది ఎముకను తక్కువ దట్టంగా చేస్తుంది మరియు దాని సాంద్రతను పెంచుతుంది.

## గుడ్డు పెంకుల్ని ఈజీగా తీయాలంటే..

**గుడ్డు పూర్తిగా ఉడికిందో లేదో అని మరో ఐదు నుంచి పది నిమిషాలు ఉడికించే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది! అయితే ఎక్కువ సేపు వండితే పెంకు తీయడం కష్టమే! అలాంటప్పుడు ఈ చిన్న చిట్కాలు ఉపకరిస్తాయి అంటున్నారు నిపుణులు.**

- ఉడకబెట్టిన గుడ్డును కత్తిరించే బోర్డు మీద ఉంచండి మరియు మీ అరచేతితో గుండ్రంగా తిప్పండి. ఇలా కాసేపు చేస్తే దాని పెంకులు తేలికగా వస్తాయి. గుండ్లు సుల భంగా ఊడి పోతాయి.



- వేడి గుడ్ల నుండి పెంకులు తొలగించ బడవు. అలాంటప్పుడు, వాటిని చల్లటి నీటిలో వేసి గట్టిగా కప్పండి. ఇప్పుడు ఈ గిన్నెను రెండు చేతులతో పట్టుకుని కాసేపు కలిపినట్లు తిప్పాలి. అందువలన, గుడ్లు త్వరగా చల్లబడతాయి మరియు వాటి పెంకులు సులభంగా బయటకు వస్తాయి. ఆ గుడ్లను ఉడికించేందుకు నీటిలో చిటికెడు బేకింగ్ సోడా వేస్తే పని చేస్తుంది.
- కొన్నిసార్లు, గుడ్డు నుండి షెల్ తొలగించే ప్రక్రియలో, తెల్లటి పొర దానికి అంటుకుంటుంది. అలా జరగకుండా నిరోధించడానికి, పెంకులతో పాటు దానిని సులభంగా తొలగించాలి. ఉడకబెట్టిన కోడిగుడ్లను నీటి కింద ఉంచి పెంకు తీసివేస్తే సరి! ఒక గ్లాసు నీళ్ల తీసుకుని అందులో ఉడికించిన గుడ్డు వేసి షేక్ చేయాలి. తద్వారా దాని
- గుడ్లను ఆవిరి చేయడం వల్ల నీటిలో ఉడకబెట్టడం కంటే వాటిని సులభంగా తొక్కవచ్చు! అయితే ఇక్కడ కూడా వంట సమయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అంటే కొంచెం మెత్తగా ఉండాలనుకునే వారు 6-8 నిమిషాలు, ఎక్కువసేపు ఉడికించాలనుకునే వారు 10-12 నిమిషాలు ఉడికించాలి.



- ప్రస్తుతం, వివిధ రకాల ఎగ్ పీలింగ్ గాడ్జెట్‌లు కూడా మార్కెట్‌లో సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయి. మీకు వీలైతే, మీరు కూడా వాటిని కొనుగోలు చేయవచ్చు.

### చెలి చిట్కా

- .మిక్సీలో ఎండుద్రాక్ష వేసేటపుడు కొద్దిగా నిమ్మ రసం కలిపితే ద్రాక్ష బ్లేడ్‌కు అంటు కోకుండా వుంటాయి.
- .కొత్తిమీర పొడికి కొద్దిగా ఉప్పు నిల్వ వుంచితే ఎక్కువకాలం తాజాగా వుం టుంది.
- ఆమ్లేట్ లావుగా రావా లంటే సొన గిలకొట్టాక కొద్దిగా నీరు కలపాలి.
- పట్టు జాకెట్ ను షాంపూతో ఉతికితే ఎప్పటికీ మెరుపు పోదు.
- బంగారు గొలుసు ముడిపడితే ముడిపై టాల్కమ్ పౌడర్ చల్లండి. ముడి త్వరగా, తేలికగా వచ్చేస్తుంది.

# పొట్ట దురద పెడుతోందా ?



**గర్భం దాల్చిన తర్వాత మన శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. కడుపులో బిడ్డ పెరిగే కొద్దీ పొట్ట కూడా పెరుగుతుంది. అయితే ఇలా చర్మం సాగదీసినప్పుడు దురద రావడం సహజం. అలా కాకుండా గోకడం, రుద్దడం వంటివి చేస్తే చర్మంపై గీతలు పడి అవి శాశ్వత మచ్చలుగా మారతాయి. అందుకే పొట్ట పెరిగినా దురద రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తెలుసుకుందాం...**

నెలలు నిండిన చిన్న పొట్ట తక్కువ పెరుగుతుంది. కాబట్టి అక్కడ చర్మం సాగదీసి దురదగా ఉంటుంది. అయితే కేవలం చర్మం పెరగడమే కాదు.. ఈ సమయంలో హార్మోన్లలో మార్పులు, ఇతర కారణాల వల్ల కూడా పొట్టపై దురద వస్తుంది. అలా జరగకుండా ఈ చిట్కాలు ఉపకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

- శరీరం తేమను కోల్పోయినా, దాని ప్రభావం చర్మంపై ప్రభావం చూపుతుంది. అది ఎండిపోతుంది. అందుకే గర్భం దాల్చినప్పుడు నీళ్లు ఎక్కువగా తాగడం మంచిది. ఫలితంగా, చర్మం తేమగా ఉంటుంది మరియు దురద సమస్యను నివారించవచ్చు. అలాగే, ఈ సమయంలో శరీరాన్ని తేమగా ఉంచడం ద్వారా, ఉమ్మనీరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.
- చర్మం పొడిబారకుండా చేయడంలో మాయిశ్చరైజర్ పాత్ర కూడా ముఖ్యమే! అందుకే, నిపుణుల సలహా ప్రకారం, సువాసన లేని, హైపోఅలెర్జెనిక్ మాయిశ్చరైజర్లను తరచుగా పొట్టకు అప్లై చేయడం మంచిది.
- ప్రెగ్నెన్సీ సమయంలో బిగుతుగా ఉండే బట్టలు ధరించడం వల్ల వాటి రాపిడి వల్ల పెరుగుతున్న పొట్టపై చర్మం దురదగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో వదులుగా, ఊపిరి పీల్చుకునేలా ఉండే కాటన్ దుస్తులను ధరించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.
- ప్రెగ్నెన్సీ సమయంలో కొన్ని రకాల ఆహారం శోషించబడకపోవచ్చుని, అందుకే పోషకాహార నిపుణుల సలహా మేరకు శరీరానికి సరిపోయే పోషకాహారం తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.
- కొందరు ఏ సమయంలోనైనా వేడి నీటితో స్నానం చేస్తారు. దీని వల్ల చర్మం పొడిబారి దురదగా మారుతుంది. అందుకే తలస్నానానికి గోరు వెచ్చని నీటిని ఉపయోగించడం మంచిది. మీకు కావాలంటే, దురదను నివారించడానికి మీరు దీనికి కొంచెం వోట్మీల్ జోడించవచ్చు.
- అలాగే స్నానానికి ఉపయోగించే సబ్బులు, గాఢత తక్కువగా ఉండే బాడీ వాష్‌లు. పెర్ఫ్యూమ్ లేని వాటిని ఎంచుకోండి.
- కొన్ని రకాల క్రీములు మరియు నూనెలు పెరుగుతున్న పొట్టపై స్ట్రెచ్ మార్క్స్ మరియు దురదను నివారించడంలో సహాయపడతాయి. నిపుణుల సలహా మేరకు వాటిని ఉపయోగించడం మంచిది.
- బొడ్డు పెరిగేకొద్దీ సాగే చర్మం దురదను నివారించడానికి. స్నానం చేసిన తర్వాత కొంత కలబంద గుజ్జు లేదా కొబ్బరి నూనె రాసుకుంటే ఫలితం ఉంటుంది. నిపుణులు.
- పెరుగుతున్న పొట్టపై ఐస్ వాటర్‌లో ముంచిన గుడ్డను ఉంచడంలేదా ఐస్ క్యూబ్స్ తో పొట్టను మసాజ్ చేయడం వల్ల కూడా దురదను నివారించవచ్చు. గర్భిణీ స్త్రీలందరికీ ఒకే విధమైన చర్మపు రంగు ఉండదు. అందువల్ల, కడుపు పెరిగేకొద్దీ దురద నుండి ఉపశమనం పొందడానికి ఏదైనా ఉత్పత్తిని ఉపయోగించే ముందు నిపుణుడిని సంప్రదించడం మంచిది. తద్వారా మీకు మరియు మీ బిడ్డకు ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.

**తెలుసుకుందాం..** రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ ఆగ్జిలియరీ టెరిటోరియల్ సర్వీస్ (ఎఇఎస్) లో క్విన్ ఎలిజబెత్ 2 ఎకానిక్‌గానూ పనిచేశారట. రాజ కుటుంబంలో ఫుల్‌టైమ్ విలిటరీ సర్వీసెస్ లో చేరిన మొట్టమొదటి మహిళ ఈవిడేనట.



# వటవృక్షం ఎందుకు గొప్పదంటే ..

వృక్షాలను **ఆరాధించడం** అనేది వేదకాలం నుండి వస్తున్న ఆచారం. ముఖ్యంగా వట వృక్షానికి ఆధ్యాత్మికంగా చాలా ప్రాధాన్యత ఉంది. వటవృక్షం అంటే మర్రిచెట్టు. ప్రళయ కాలంలో సృష్టి అంతా జలమయమైనా స్థిరంగా నిలిచి ఉండేది. వటవృక్షమేనన్నది శాస్త్ర వచనం. మర్రి ఆకుపై బాల కృష్ణుడు శయనించి తన కాలి బొటన వేలును నోట ఉంచుకొని వటపత్ర శాయిగా భక్తులను అనుగ్రహించాడని పురా ణాలు చెబుతు న్నాయి. వటవృక్షం దేవతా స్వరూపం. ఈ చెట్టు వేళ్లు బ్రహ్మకు, కాండం విష్ణువుకు, కొమ్మలు శివుడికి, ఊడలు శక్తిత్వానికీ ప్రతీ కలుగా భావ స్తారు. వటవృక్ష మూలంలో ఆది గురువు దక్షిణామూర్తి కొలువై ఉండి తన శిష్యులకు జ్ఞానబోధ చేశాడు. శిష్యుల సందేహాలను నివృత్తిచేశాడు. ఊడలతో విస్తరించి పెరిగే మర్రి వృక్షం వందల ఏళ్ల జీవిస్తుంది. మర్రిచెట్టు నీడలో ఎందరో మునులు తపస్సు చేసి దివ్యత్వాన్ని పొందారు. వటవృక్షం కిందనే సావిత్రి యముణ్ణి ప్రసన్నం చేసుకుని పతీశ్వరుడి ప్రాణం తిరిగి పొందగలి గింది. అప్పటి నుంచి మహిళలు తమ సౌభా గ్యం దీర్ఘకాలం నిలిచి ఉండాలని కోరుకుంటూ వటవృక్షాన్ని వివిధ రకాలుగా అలంకరించి 'వటసావిత్రి వ్రతం'ఆచరించడం అనవాయితీ అయ్యింది. భక్తి, ఆధ్యాత్మికతలే కాదు, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తుంది వృక్షం. ప్రాణ వాయువును అందించేది, సకల జీవులకూ ఆధారమయ్యేది చెట్టే. వాటని మనం రక్షిస్తే, అవి మనని రక్షిస్తాయి.



ఆధ్యాత్మికం

# నీటి కోసం ఆలోచించండి!

సాధారణంగా ఇంట్లో పెళ్లిళ్ల, వేడుకల విషయంలో సందడి ఉండదు. అందరూ ఒకచోట చేరారు కాబట్టి, సమయం ఎలా గడిచిందో కూడా మీకు తెలియదు. అవును... వేసవి కాలం దగ్గర పడుతున్నట్లే! టీవీలు, వార్తాపత్రికల్లో నీటి కోసం అష్టకష్టాలు పడుతున్న వారి కథనాలు ఎన్నో. వాటిని చూస్తే కాస్త బాధ కలగడం సహజం. మీరు ఇటీవలి విధులను గమనించారా? నాలుగు, అన్ని వేడుకలకు మంగళస్నానాలు చేస్తారు. అందరూ పసుపు బట్టలతో తయారవుతున్నారు. వాళ్లే కాదు వాళ్ల బంధువులు కూడా ఒకరినొకరు ముద్దుపెట్టుకోవడం, స్నానం చేస్తూ నీళ్ల చల్లుకోవడం... చూడ్డానికి చాలా కోలాహలంగా ఉంటుంది. ఇంతకీ, ఇది వేదు! కానీ అది హద్దులు దాటుతోంది. డ్రమ్ముల నీళ్ల, పైపులు చల్లారు. ఆడుకునే వారికి ఆనందం... ఎంత నీరు వృథా చేస్తున్నారో గమనించరు. ఓ వైపు నీటి కోసం చాలా మంది ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మీరు మీ చర్మంలోని ప్రతి అంగు ళాన్ని కూడా అద్భు తంగా దాచిపెడుతుంటే... వాటి కోసం వేల మైళ్ల నడుస్తుంటే.... మేమెందుకు? సంప్రదాయాలను వదలలేదు. వృథా చేయవద్దు. మీరు ఏమి చెబుతారు?



18-3pg10exM.qxd:18-3pg10exM.qxd 1/1/02 6:22 AM Page 1



# ఐపిఎల్ 2025లో డేంజరస్ ప్లేయర్లు

## బరిలో బౌలర్లకు చుక్కలే



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఐపిఎల్ వేదిక సిద్ధమవుతోంది. అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఐపిఎల్-2025 సీజన్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఈ నెల 22న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడి యంలో జరిగే మ్యాచ్‌తో ఈ సీజను ప్రారంభ మవుతుంది. ఈ సీజన్‌లో ఐదుగురు డేంజరస్ ప్లేయర్లు రంగంలోకి దిగుతున్నారు. ఐపిఎల్‌లో అందరి దృష్టి ఎడమచేతి వాటం తుఫాన్ బ్యాట్స్‌మన్, చురుకైన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌పై ఉంటుంది. ఐపిఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27 కోట్లకు కొనుగోలు చేయడమే కాకుండా కెప్టెన్సీ కూడా కట్టబెట్టింది. కెప్టెన్సీతో పాటు, రిషబ్ కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకో నున్నాడు. అతడు 111 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 35.31 సగటుతో 3284 పరుగులు చేశాడు. రిషబ్ పంత్ ఐపిఎల్‌లో 1 సెంచరీ, 18 హాఫ్ సెంచరీలు చేశాడు. తన ఐపిఎల్ కెరీర్‌లో వికెట్ల వెనుకాల 75 క్యాచ్‌లు పట్టడమే కాకుండా, రిషబ్ 23 స్టంపింగ్‌లు కూడా చేశాడు. ఇప్పుడు కూడా బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో ఉన్నాడు. అలాగే శ్రేయాస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మెగా వేలంలో శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ 2024లో శ్రేయాస్ తన కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే తదుపరి నైట్ రైడర్స్, శ్రేయాస్ విడిపోయారు. శ్రేయాస్ గొప్ప ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ తరఫున శ్రేయాస్ 5 మ్యాచ్‌ల్లో 48.60 సగటుతో 243 పరుగులు చేశాడు. ఈ పరిస్థితిలో శ్రేయాస్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించేం దుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా ప్రపంచ కప్ విజేత కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఈ ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గాయం కారణంగా ఆస్ట్రేలియా తరఫున ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడలేకపోయాడు. కమ్మిన్స్ ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్ మాత్రమే కాకుండా, తెలివైన కెప్టెన్ కూడా. కమ్మిన్స్ కెప్టెన్సీలో సన్‌రైజర్స్ ఐపిఎల్ 2024 ఫైనల్‌కు చేరుకుంది. కానీ, టైటిల్ మ్యాచ్‌లో, కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. గత ఐపిఎల్ సీజన్‌లో పాట్ కమిన్స్ 18 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు సన్‌రైజర్స్‌ను ఛాంపియన్‌గా మార్చడానికి పాట్ కమ్మిన్స్ పట్టుదలతో ఉన్నాడు. మరో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్ర స్పిన్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. ఈ యువ ఆటగాడు ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో తనదైన ముద్ర వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ తరఫున రచిన్ 4 మ్యాచ్‌ల్లో 65.75 సగటుతో 263 పరుగులు చేశాడు. ఇటువంటి నేపథ్యంలో రచిన్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో పడ్డాడు. మెగా వేలంలో రచిన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.4 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై తరఫున రచిన్ రవీంద్ర నంబర్3 స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన 24 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఉమర్జాయ్ ఈ ఐపిఎల్‌లో బంతి, బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. అజ్మతుల్లా తుఫాన్ బ్యాటింగ్‌తో పాటు, ప్రాణాంతకమైన ఫాస్ట్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. మెగా వేలంలో, అతడిని పంజాబ్ కింగ్స్ రూ.2.4 కోట్లకు కొనుగోలు చేసింది.




## మాస్టర్స్ లీగ్ ఛాంపియన్‌గా భారత్

### మరోసారి అదరగొట్టిన మాస్టర్ బ్లాస్టర్

### వెస్టిండీస్‌పై 6 వికెట్ల తేడాతో టైటిల్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 ఫైనల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి తొలిసారి భారత్ టైటిల్ గెలుచుకుంది. దీంతో ఇండియా మాస్టర్స్ క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించినట్లయింది. అంబటి రాయుడు 74 పరుగులతో అద్భుతంగా ఆడగా, యువరాజ్ సింగ్, స్టూవర్ట్ బిన్నీ కలిసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. వెస్టిండీస్ 148/7 స్కోరు చేయగా, వినయ్ కుమార్ 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 149 పరుగుల లక్ష్యాన్ని ఇండియా 17.1 ఓవర్లలోనే ఛేదించింది. అంబటి రాయుడు తన అద్భుతమైన బ్యాటింగ్‌తో (50 బంతుల్లో 74 పరుగులు, 9 ఫోర్లు, 3 సిక్సులు) విజయాన్ని సునాయాసంగా అందించాడు. యువరాజ్ సింగ్ (13 నాటౌట్), స్టూవర్ట్ బిన్నీ (15 నాటౌట్) కలిసి చివర్లో జట్టును విజయతీరానికి చేర్చారు. టాస్ గెలిచి బ్రియాన్ లారా నేతృత్వంలోని వెస్టిండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇండియా బౌలర్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టును 148/7 స్కోరుకే పరిమితం చేశారు. వినయ్ కుమార్ (3 ఓవర్లు, 26 పరుగులు, 3 వికెట్లు), షాబాజ్ నదీమ్ (4 ఓవర్లు, 12 పరుగులు, 2 వికెట్లు) తో ఈ ఇద్దరూ కీలక వికెట్లు తీసి వెస్టిండీస్ జట్టును 150 పరుగుల కంటే తక్కువకే పరిమితం చేశారు. వెస్టిండీస్‌లో లెండిల్ సిమ్మన్స్ (41 బంతుల్లో 57), డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) తప్ప ఎవరూ బాగా రాణించలేకపోయారు. చివర్లో సిమ్మన్స్, దినేష్ రామ్‌దిన్ (12 నాటౌట్) కలిసి 61 పరుగుల భాగస్వామ్యం అందించినా, పెద్ద స్కోరు చేయడంలో వెస్టిండీస్ విఫలమైంది. ఈ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ 18 బంతుల్లో 25 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. బ్రియాన్ లారా తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడంతో, డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఒకానొక దశలో వెస్టిండీస్ మాస్టర్స్ 180+ స్కోరు చేయగలదనిపించింది. కానీ వినయ్ కుమార్, నదీమ్‌జంటకలిసి విండీస్ బ్యాటింగ్ యూనిట్‌ను నిలువరించాయి. వినయ్ తొలుత బ్రియాన్‌లారా (6)ను అవుట్‌చేసి, చివర్లో టాప్ స్కోరర్ లెండిల్ సిమ్మన్స్ వికెట్‌తీసి మ్యాచ్‌ను భారత్‌కు మళ్లించాడు. నదీమ్ స్మిత్‌ను అవుట్ చేయడంతో, విండీస్ 150 పరుగులలోపే ఆగిపోయింది.

## వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ సెమీఫైనల్లో అల్‌కరాజ్ ఓటమి

**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో బరిలోకి దిగిన ప్రపంచ మూడో ర్యాంకర్ కార్లోస్ అలకరాజ్‌కు నిరాశ ఎదురైంది. గత రెండేళ్లు చాంపియన్‌గా నిలిచిన అలకరాజ్ ఈసారి సెమీఫైనల్లోనే ఇంటిదారిపట్టాడు. ప్రపంచ 14వ ర్యాంకర్, బ్రిటన్ ప్లేయర్ జేక్ డ్రేపర్ అద్భుత ఆట తీరుతో అలకరాజ్ ఆట కట్టించి తన కెరీర్‌లో తొలిసారిగా మాస్టర్స్ సిరీస్‌టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సాధించాడు. కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల సింగిల్స్ రెండో సెమీఫైనల్లో 13వ సీడ్ డ్రేపర్ 6-1,0-6,6-4తో రెండో సీడ్ అలకరాజ్‌ను బోల్తా కొట్టించాడు. ఈ విజయంతో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ విడుదలచేసినర్యాంకింగ్స్‌లో డ్రేపర్ తొలి సారి టాప్-10లోకి దూసుకువచ్చాడు. 23 ఏళ్ల డ్రేపర్ గత ఏడాది వియన్నాఓపెన్, స్టుట్‌గార్ట్‌ఓపెన్లలో విజేతగా నిలిచాడు. ఫైనల్లో 12వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూనేతో డ్రేపర్ తలపడను న్నాడు. తొలి సెమీఫైనల్లో ప్రపంచ 13వ ర్యాంకర్ రూనే 7-5, 6-4తో ఐదోసీడ్, రష్యాకుచెందిన మెద్వెదెవ్‌పై గెలిచాడు. అలక రాజ్‌పై డ్రేపర్ ఈసారి పూర్తి ఆధిపత్యం కనబరిచాడు.

## ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌గా నోరిస్



**న్యూఢిల్లీ:** గత సీజన్‌ను గెలుపుతో ముగించిన మెక్లారెన్ టీమ్ డ్రైవర్ లాండో నోరిస్ కొత్త సీజన్‌ను కూడా విజయంతో ప్రారంభించాడు. ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌ల భాగంగా 2025 ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్‌కు సంబంధించి మల్‌బోర్న్‌లో జరిగిన తొలి రేసు ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో బ్రిటన్‌కు చెందిన 25 ఏళ్ల లాండో నోరిస్ చాంపియన్‌గా నిలిచాడు. పోల్ పొజిషన్‌తో రేసును ఆరంభించిన నోరిస్ నిర్ణీత 57 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1గంట 42 నిమిషాల 06.304 సెకన్లలో పూర్తిచేసి అగ్రస్థా నాన్ని దక్కించుకున్నాడు. గత నాలుగేళ్లుగా ప్రపంచ టైటిల్ సాధిస్తున్న వెర్‌స్టాపెన్ రెండో స్థానంలో నిలిచాడు. వెర్‌స్టాపెన్ రేసును 1 గంట 42 నిమిషాల 07.199 సెకన్లలో ముగించాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందాడు. 1987లో ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి మొదలు కాగా, ఈ రేసు కంటే ముందు వరకూ ఫెరారీ జట్టు డ్రైవర్లు అత్యధికంగా 11 సార్లు విజేతగా నిలిచారు. అయితే ఈసారి ఫెరారీ జట్టుకు ఈ రేసు కలిసి రాలేదు. తొలిసారి ఫెరారీ జట్టు తరఫున బరి లోకి దిగిన మాజీ వరల్డ్ చాంపియన్ లూయిస్ హామిల్టన్ 10వ స్థానంలో నిలువగా, మరో డ్రైవర్ చార్లెస్ లెక్‌లెర్క్ 8వ స్థానాన్ని సంపాదించాడు. కాగా 2010తర్వాత తొలిసారి ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రికి వర్షం అంతరాయం కలిగించింది. వాన కారణంగా ఈ రేసుకు మూడు సార్లు బ్రేక్ పడింది. మూడు సార్లు ట్రాక్‌పై సేఫ్టీ కార్లు వచ్చాయి. తొలి ల్యాప్ పూర్తికాక ముందే ముగ్గురు డ్రైవర్లు కార్లోస్ సెయింజ్ (విలియమ్స్), జాక్ దూ హాన్ (ఆల్పైన్), ఐజాక్ హడ్జార్ (రేసింగ్ బుల్స్) రేసు నుంచి వైదొలిగారు. ఫార్మేషన్ ల్యాప్‌లో హడ్జార్ తప్పుకోగా, తొలి ల్యాప్‌లో పరస్పరం ఢీకొట్టు కోవడంతో గత ఏడాది ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో విజేతగా నిలిచిన సెయింజ్‌తోపాటు, దూహాన్ నిష్క్రమించాడు. ఆతర్వాత అలోన్సో (ఆస్టన్ మార్టిన్) 32వ ల్యాప్‌లో, గాబ్రియేల్ బొర్టోలెటో (కిక్ సాబెర్) 45వ ల్యాప్‌లో, లియామ్ లాసన్ (రెడ్‌బుల్) 46వ ల్యాప్‌లో తప్పుకున్నారు.

## పాకిస్థాన్‌లో మహిళల వన్డే వరల్డ్ కప్

### వచ్చే నెల 9 నుండి 19 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో జరిగింది. ఇప్పుడు ఈ దేశం వచ్చే నెలలో మరో పెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతోంది. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయర్ షెడ్యూల్‌ను ఐసిసి ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నమెంట్ లాహోర్‌లోని రెండు మైదానాల్లో జరుగుతుంది. మొదటి మ్యాచ్ ఏప్రిల్ 9న, ఫైనల్ అదే నెల 19న జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో 6 జట్లు పాల్గొంటాయి. అందులో రెండు జట్లు అక్టోబర్, నవంబర్‌లో భారతదేశంలో జరిగే ప్రధాన ఈవెంట్‌కు అర్హత సాధించాలి. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (2022-25)లో టాప్ 6లో నిలిచి ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆతిథ్య భారతదేశం ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో నాలుగు పూర్తి సభ్య దేశాలు బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ అసోసియేట్ దేశాలు స్కాట్లాండ్, థాయిలాండ్‌లతో కలిసి పోటీపడతాయి. ఈ టోర్నమెంట్ 15 మ్యాచ్‌లను కలిగి ఉంటుంది. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్ షిప్‌లో బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ ఏడవ నుండి పదో స్థానంలో నిలిచి క్వాలిఫయర్స్‌కు చేరుకున్నాయి.

# వాణిజ్యం

## పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్లు రైటాఫ్..



**న్యూఢిల్లీ, మార్చి 17:** గడచిన పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు రైటాఫ్ చేసినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడిం చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.2,36,265 కోట్లు సాంకేతికంగా రద్దు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2014-15 ఆర్థిక సంవత్సరం లో కనిష్టంగా రూ.58,786 కోట్ల మొండి బాకీలను రైటాఫ్ చేసినట్లు పేర్కొన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,270 కోట్లు, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,324 కోట్లు చొప్పున బ్యాంకులు రద్దు చేసినట్లు తెలిపారు. భారత రిజర్వ్ బ్యాంకు మార్గదర్శ కాలు, బ్యాంకు బోర్డులు ఆమోదించిన విధానం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిరర్థక ఆస్తులను (ఎన్‌పిఎ) బ్యాంకులు రైటాఫ్ చేస్తాయంటూ ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రైటాఫ్ చేసినంత మాత్రాన రుణ గ్రహీతలకు ఊరట కల్పించినట్లు కాదని చెప్పారు. రుణాల తిరిగి వసూలుకు బ్యాంకులు వివిధ మార్గాలను అనుసరిస్తాయని తెలిపారు. సివిల్ కోర్టుల్లో దావా వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, ఎన్‌సిఎల్‌టి ఆశ్రయించడం వంటి పద్ధతులను అనుసరిస్తా యని తెలిపారు. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం, 2024డిసెంబరు 31నాటికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు 29 కంపెనీలను ఎన్‌పిఎలుగా గుర్తించినట్లు మంత్రి తెలిపారు. వాటిలో ప్రతి ఒక్కటి రూ.1000 కోట్లకు పైగా బకాయిలు కలిగి ఉన్నాయని చెప్పారు. వీటి విలువ రూ.61,027 కోట్ల పైమాటేనని తెలిపారు. మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ 8వ వేతన కమిషన్‌ను ఏర్పాటు చేశామని, సిఫార్సులు ఆధారంగా ఆర్థికంగా ఎంత మేర ప్రభావం పడుతుందనేది తెలుస్తుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగి సాయి. గత వారం నష్టాల్లో ట్రేడయిన సూచీలు, ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. అంతర్జా తీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటో మొబైల్ షేర్లలో కొనుగోళ్లు, సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 341.04 పాయింట్లు లాభపడి 74,169.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111.55 పాయింట్లు పెరిగి 22,508.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం లో రూపాయివిలువ 23పైసలు పెరిగి రూ.86.82 గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డా యి. ఐటిసి, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'ఆర్థికవృద్ధికి ఈ రెండే కీలకం'

**న్యూఢిల్లీ, మార్చి 17:** భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వృద్ధి సాధించా లంటే బలమైన ప్రైవేట్ మూలధన వ్యయం, వినియోగం పెరగాలని భారతీయస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. రూ.52 లక్షల కోట్లకుపైగా డిపాజిట్లున్న ఎస్‌బిఐ బ్యాంకుకు ఈయన ఇటీవల ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఓ ఇంటర్వ్యూలో ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియ చేస్తూ, భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తూ వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న కొన్ని రంగాల్లో ప్రైవేటు మూలధన వ్యయం జరుగుతుండగా, ఉక్కు, సిమెంట్ వంటి కీలక పరిశ్రమలు పెట్టుబడులకు ముందుండాలని శెట్టి సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి ఈ రంగాలు కీలకమని చెప్పారు. ప్రస్తుత త్రైమాసిక ఆర్థిక గణాంకాలు వృద్ధికి కీలకమైన వస్తు వినియోగంలో సానుకూల ధోరణిని సూచిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.
భారతదేశం అర్థవంతమైన పురోగతిని సాధించడానికి 8శాతం జిడిపి వృద్ధి రేటు అవసరమని నొక్కి చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి వినియోగం పెంపు, ప్రైవేట్ రంగ పెట్టుబడుల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.
ఆర్థిక వ్యవస్థ పెరుగుదలపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టారిఫ్ సంబంధిత సమస్యల కారణంగా ఆర్థిక వ్యవస్థలో ప్రతికూలతలు నెలకొంటాయని భావించడం లేదని వివరించారు.

## 5జి ఇన్నోవేషన్ హ్యాకథాన్ 2025 ప్రకటించిన డాట్

**ముంబై, మార్చి 17:** 5జి టెక్నాలజీని ఉపయోగిం చి వినూత్న నమూనాలను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా ఆరు నెలల ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ టెలికమ్యూనికేషన్స్ విభాగం (డాట్) ప్రారంభిం చింది. ఈ ప్రోగ్రామ్ ఆయా సంస్థలకు మార్గ దర్శకత్వం, నిధులు, 5జి యూజ్ కేస్ ల్యాబ్ లకు ప్రాప్యతనుఅందిస్తుంది. ఇందులో పాల్గొనే వారికి మేథో సంపత్తి హక్కులు సహాయంతో సహా వాణిజ్యీకరణకు అదనపు మద్దతు లభి స్తుంది. హ్యాకథాన్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణు లకు తెరిచి ఉంటుంది. 100 కంటే ఎక్కువ 5జి యూజ్ కేస్ ల్యాబ్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది. పాల్గొనేవారు దూరదృష్టి ఆలో చనలను స్కేలబుల్ టెక్నాలజీలుగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. ఈ హ్యాకథాన్ ఎఐ-ఆధారిత నెట్‌వర్క్‌నిర్వహణ, ఐఒటి-ఆధారిత పరిష్కా రాలు, 5జి ప్రసారం, స్మార్ట్ హెల్త్, వ్యవసా యం, పారిశ్రామిక ఆటో మేషన్, నాన్-టెరెస్ట్రి యల్ నెట్‌వర్క్‌లు (ఎన్‌టిఎన్), డి2ఎం, వి2ఎక్స్, క్వాంటం కమ్యూనికేషన్ వంటి కీలకమైన 5జి అప్లికేషన్ లపై దృష్టిసారించిన ప్రతిపాదనలను ఆహ్వాని స్తుంది. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్క రించడానికి నెట్‌వర్క్ స్లైసింగ్, సర్వీస్ నాణ్యత, కాల్-ఫ్లో దృశ్యాలు వంటి 5జి లక్షణాలను ఉపయోగించుకోవాలని పాల్గొనేవారిని ఇందులో ప్రోత్సహిస్తారు. అలాగే 5జి ఇన్నోవేషన్ హ్యాక థాన్ 2025లో పాల్గొనే వారు తమ ఆవిష్క రణలను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడడానికి హ్యాకథాన్ మద్దతు అంది స్తుంది. హ్యాకథాన్ అనేక దశల్లో జరుగుతుంది. ప్రతి ఒక్కటి ప్రతిపాదన సమర్పణ నుంచి తుది మూల్యాంకనం వరకు ఆలోచనలను పెంపొం దించడానికి, అభివృద్ధి చేయడానికి జాగ్రత్తగా రూపొందించబడింది.

## కంపెనీ సెక్రటరీగా కెరీర్



సంపన్నమైన్ కెరీర్ ను అభివృద్ధి చేయడానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన మార్గాలలో ఒకటి కంపెనీ సెక్రటరీ కోర్సును కొన్సాగించడం, ఎందుకంటే ఇది అధిక సాయి గౌరవం మరియు ఉద్యగ సంతృప్తిని తెస్తుంది.
విద్యయర్హత కలిగిన సెక్రటరీలు **ఎంప్లాయిమెంట్‌లో** ఉండటానికి ఎంచుకోవచ్చు లేదా సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ తీసుకోవచ్చు మరియు **స్వతంత్ర ప్రాక్టీస్ కంపెనీ సెక్రటరీ** కావచ్చు.
కంపెనీల చట్టం 2013 ఒక సంస్థలోని కంపెనీ సెక్రటరీలకు **కీ మేనేజిరియల్ పర్సనల్** (కెఎంపి) ప్రత్యేక హూదాను కల్పించింది, వారితో పాటు ఎండి, సిఇఒ, మేనేజర్, హూల్ టైమ్ డైరెక్టర్ (లు) మరియు సిఎఫ్ ఒ లతో గౌరవప్రదమైన గుర్తింపు లభిస్తుంది. కంపెనీల చట్టం 2013, ప్రాక్టీస్ చేసే కంపెనీ కార్యదర్శి ద్వారా **సెక్రటేరియల్ ఆడిట్‌ను** కూడా తప్పనిసరి చేస్తుంది, ఇది వారి పాత్రను మరింత విస్తృతంగా మరియు సమ్మిళితంగా చేస్తుంది.
రిస్క్ మేనేజ్‌మెంట్ అండ్ మిటిగేషన్, ఈఎస్ జీ, వాల్యుయేషన్, దివాలా, సోషల్ ఆడిట్, విలీనాలు, కొనుగోళ్లు, ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్, రిప్రజెంటేషన్ సర్వీసెస్ తదితర రంగాల్లో కంపెనీ సెక్రటరీలకు విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
**ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐ.సి.ఎస్.ఐ),** భారతదేశంలో కంపెనీ కార్యదర్శి సభ్యత్వాన్ని ఇచ్చే ఏకైక ప్రధాన జాతీయ ప్రొఫెషనల్ బాడీ, కంపెనీ సెక్రటరీస్ యాక్ట్, 1980 కింద ఏర్పాటైన ఈఐసీఎస్ఐ భారత దేశంలో కంపెనీ సెక్రటరీల వృత్తిని నియంత్రించడానికి మరియు అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.
ఐసిఎస్ఐ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ మరియు నోయిడాలో ఉంది. ఐసీఎస్ఐకి న్యూఢిల్లీ, కోల్కతా, చెన్నై, ముంబైలలో 4 ప్రాంతీయ కార్యాలయాలు, భారతదేశంలో 73 చాప్టర్ కార్యాలయాలు, నవీ ముంబై, హైదరాబాద్, కోల్కతాల్లో 3 కార్పొరేట్ గవర్నెన్స్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్లు, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, యూఏఈ, యూకే, యూఎస్ఏల్లో 6 ఓవర్సీస్ సెంటర్లు ఉన్నాయి.
**అర్హత మరియు రిజిస్ట్రేషన్ :**
రిమోట్ ప్రొక్టర్డ్ విధానంలో ఏడాదికి 4 సార్లు నిర్వహించే కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఎంట్రన్స్ టెస్ట్ (సీఎస్ఈఈటీ) రాయడం ద్వారా ఏదైనా స్ట్రీమ్ (ఫైన్ ఆర్ట్స్ మినహా) విద్యార్థులు కంపెనీ సెక్రటరీ కోర్సులో చేరవచ్చు. **సీఎస్ఈఈటీ (CSEET)** లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. **గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు మరియు ఐసీఏఐ (ICAI)/ఐసీఎంఏఐ (ICMAI)** లో ఫైనల్ పాస్ అయిన విద్యార్థులకు సీఎస్ఈఈటీ నుంచి మినహాయింపు ఉంది. సీఎస్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఉత్తీర్ణత సాధించిన తర్వాత విద్యార్థులు సీఎస్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ చేరవచ్చు.
**శిక్షణ మరియు ఆర్థిక సహాయం :**
ఐసిఎస్ఐ సిఎస్ కోర్సు మెటీరియల్‌ను అందిస్తుంది మరియు దాని ప్రాంతీయ మరియు చాప్టర్ కార్యాలయాలలో తన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంది. ఉచిత ఆన్‌లైన్ క్లాసులు, ప్రముఖ అధ్యాపకుల లెక్చర్లు, రియల్ టైమ్ డౌట్ క్లియరింగ్‌ను కూడా నిర్వహిస్తోంది.
విద్యార్థులు ఐసిఎస్ఐలో వివిధ శిక్షణా కార్యక్రమాలను పొందుతారు మరియు వారి ప్రధాన సామర్థ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ మరియు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కార్పొరేట్ లు మరియు ప్రాక్టీస్ చేసే కంపెనీ సెక్రటరీలతో ప్రాక్టికల్ ట్రైనింగ్ తీసుకోవలసి ఉంటుంది. ఐసీఎస్ఐలో విద్యార్థులకు స్కాలర్‌షిప్పు/ఫీజు మాఫీ/కన్సెషన్ రూపంలో వివిధ ఆర్థిక సహాయ పథకాలు అందుబాటులో ఉన్నాయి.
సమాచారం కోసం www.icsi.edu లోకి లాగిన్ అవ్వండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.